నేటి దినపత్రిక
సూర్య
ఉత్తరాంధ్ర
www.suryaa.com
గురువారం
28-3-2024
పేజీలు 15
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం
శ్రీకాకుళం

### నరకాన్ని తలపిస్తున్న..

# ఎంవీవీ-ఎంకే 'పార్కు'..!

- పైకి అందంగా కనిపిస్తున్న బహుళ అంతస్తులు
- అలంకార ప్రాయంగా ఆరు జనరేటర్లు
- గంటల తరబడి అంధకారం - రోజంతా తాగేందుకు గుక్కెడు నీళ్లు కరవు - గగ్గోలు పెడుతున్న ఫ్లాట్ ఓనర్లు

*ఆకాశం హద్దుగా బహుళ అంతస్తులు.. అందులో నివసించడమంటే అదో గొప్ప.. గేటెడ్ కమ్యూనిటీలో ఫ్లాట్ ఉందని గర్వంగా చెప్పుకుంటారు వినియోగదారులు. అయితే గేటెడ్ కమ్యూనిటీలో ఫ్లాట్ ఉందని చెప్పుకునే వారు కోట్లకు పడగలెత్తిన బడాబాబులు మాత్రమే. అయితే గేటెడ్ కమ్యూనిటీని మధ్య తరగతి వాసులకు అందుబాటులోకి తెచ్చిన ఘనత మాత్రం విశాఖకు చెందిన ప్రముఖ బిల్డర్ ఎంవివి సత్యనారాయణకే దగ్గుతుందని చెప్పవచ్చు. అయితే ప్లాట్‌లు అమ్మకాల దశలో సదరు బిల్డర్ ఉద్యోగులు కస్టమర్లను మభ్యపెట్టడమే కాదండోయ్ ఆరచేతిలో వైకుంఠాన్ని చూపించేస్తారు. బయటకు మాత్రం భలే కలరింగ్ ఇస్తారు. అందులోకి వెళ్లాలంటేనే గర్వంగా ఫీలయ్యే విధంగా బిల్డప్ ఇస్తారు. భారీ ఎత్తున సెక్యూరిటీని నియమించి లోలోన అతుకుల బొంతలా వేసిన అరకొర సదుపాయాలకు మంచి కలర్ వేసి కస్టమర్లను ఆకట్టుకునేలా మాటల గారడీ చేస్తారు.. చౌక ధర గేటెడ్ కమ్యూనిటీలో ఫ్లాట్ దొరకడమే గగనమన్నట్టు అక్కడికక్కడే కట్టుకథలు అల్లేసి అంటగట్టేస్తారు. అందులో ఫ్లాట్ కొనే వరకూ అర చేతిలో వైకుంఠం చూపిస్తారు. ఫ్లాట్‌కు అడ్వాన్స్ చెల్లించిన నాటి నుంచి మొత్తం సీన్ మారిపోతుంది. హామీలు ఇచ్చిన వారు కనుమరుగు అవుతారు. ఫ్లాట్ రిజిస్ట్రేషన్ నాటి నుంచే కొనుగోలు దారుడి కష్టాలు మొదలవుతాయి. కస్టమర్ అన్న కనీస మర్యాద ఉండదు. ఫ్లాట్ కొనుగోలు దారుడి బాధలు వినేనాధుడు కనిపించడు. ఎంవివి - ఎంకె 'పార్క్' ప్రాజెక్టు కు పునాది రాయి పడిన నాటి నుంచి అనేక వివాదాలు, ఆరోపణల సుడిగుండంలో చిక్కుకున్న ఘనత వహించిన ఎంవివి - ఎంకె 'పార్క్' ప్రాజెక్టు ఎక్కడో కాదు... మహా విశాఖ నగరంలోని కూర్మన్నపాలెం - దువ్వాడ ల అత్యంత ధనిక రియల్టర్‌గా పేరొందిన విశాఖ ఎంపి ఎంవివి సత్యనారాయణ నిర్మించిన ప్రాజెక్టులో ఫ్లాట్ ఓనర్లు అనుభవిస్తున్న ప్రత్యక్ష నరకమే ఈ ప్రత్యేక కథనం..*

(సూర్య ప్రతినిధి–విశాఖపట్నం)

చిన్న చిన్న రియల్టర్ల నుంచి కొనే ఫ్లాట్‌ల కన్నా గేటెడ్ కమ్యూనిటీలో అయితే సకల సదుపాయాలుంటాయని అంతా ఆశిస్తారు. మధ్య తరగతి ప్రజల నాడిని పసిగట్టిన ఎంవీవీ అనుచరులు భూతల స్వర్గం ఇదేనంటూ ఫ్లాట్ అమ్మేవరకూ నమ్మబలికారు. 24 గంటలూ నీరు.. అంతరాయం లేని విద్యుత్...నిరంతరం లిఫ్ట్ సదుపాయం...పిల్లలకు ఆట స్థలం...శుభ కార్యాలకు మిగతా 2లో

# పెండింగ్ దరఖాస్తులపై దృష్టి సారించాలి

**సీజర్స్ పై ప్రత్యేక చర్యలు చేపట్టాలి**
**ఏరాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా**
**జిల్లా కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున**





విశాఖపట్నం, మార్చి27, మేజర్ న్యూస్: జిల్లాల్లో ఇప్పటివరకు పెండింగులో ఉన్న ఫారం - 7, 8 మిగతా 2లో

## రౌడీషీటర్ల ఇళ్లకు వెళ్లి ప్రత్యక్ష హాజరు వేసిన సీపీ

**పోలింగ్ కేంద్రాల్లో సీసీ కెమేరాల ఏర్పాటుకు ఆదేశాలు**




### చెక్ పోస్టుల వద్ద తనిఖీలను

## పరిశీలించిన కలెక్టర్




### ప్రభుత్వ భవనాలపై పార్టీల

# రంగులు తొలగించాలి

**రిటర్నింగ్ అధికారులకు కలెక్టర్ ఆదేశాలు**



**విజయనగరం బ్యూరోమార్చి 27 మేజర్ న్యూస్:** ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా లోని ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థలు, భవనాలపై వున్న పార్టీల రంగులను తొలగించాలని జిల్లా కలెక్టర్ శ్రీమతి ఎస్.నాగలక్ష్మి రిటర్నింగ్ అధికారులను ఆదేశించారు. సి-విజిల్ యాప్‌లో వచ్చే ఫిర్యాదులపై వంద నిముషాల్లోపే చర్యలు తీసుకొని నివేదికలు సమర్పించాలన్నారు. ప్రైవేటు భవనాలపై ఏదైనా ఒక పార్టీ జెండా, చిన్నపాటి బ్యానర్ లేదా స్టికర్ ఏర్పాటు చేసేందుకు అనుమతి స్తామని, అయితే అందుకు ఆయా భవన యజమాని రాతపూర్వత అనుమతి తప్పనిసరిగా సమర్పించాల్సి వుంటుందన్నారు. ప్రైవేటు, వ్యక్తిగత వాహనాలపై మిగతా 2లో

## టీడీపీ మండల మాజీ ఉపాధ్యక్షులు వైసీపీలో చేరిక

**మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్ సమక్షంలో చేరిక**




## ఆర్.ఓలు బాధ్యతగా వ్యవహరించాలి

**త్వరితగతిన అనుమతులు జారీచేయాలి**
**ఎటువంటి ఆరోపణలకు తావివ్వరాదు**
**ఏఆర్.ఓలకు స్పష్టం చేసిన జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున**

**విశాఖపట్నం, మార్చి27, మేజర్ న్యూస్:** సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో రిటర్నింగ్ అధికారులది కీలకపాత్ర అని, అందువలన ప్రతి ఆర్.ఓ కూడా తమ విధులను బాధ్యతగా నిర్వర్తించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున ఆదేశించారు. బుధవారం మిగతా 2లో



### అక్కడ జగనన్న ఇక్కడ దాసన్న

# రాష్ట్రానికి జగనన్న పేటకు దాసన్న..

## జేజేలు పలికిన జనాలు.



**సరన్నపేట, మార్చి 27, మేజర్ న్యూస్** మబగాం నుండి ప్రచారం ప్రారంభించిన దాసన్న రాష్ట్రంలో జగనన్న..పేటలో దాసన్న గెలవాలని దృఢ సంకల్పముతో నియోజకవర్గ ప్రజలు శ్రీకారం చుట్టారు. అభ్యర్థి ధర్మాన కృష్ణ దాస్ కు ఐదవ సారి గెలిపించుకోవాలని మహిళలు ప్రజాభిమానులు జేజేలు కొట్టారు. గ్రామాల్లో వైసిపి అభిమానులు గ్రామ గ్రామాల్లో పూజలు చేశారు. నరసన్నపేట వైసీపీ అభ్యర్థి ధర్మాన కృష్ణ దాస్ ఎన్నికల ప్రసారానికి బుధవారం స్వగ్రామం మిగతా 2లో

# ప్రచారానికి అనుమతులు తప్పనిసరి

**పార్వతీపురం, మార్చి 27, మేజర్‌న్యూస్:** ప్రచారా నికి అనుమతులు తప్పనిసరని రాష్ట్ర ఎన్నికల ప్రధా నాధికారి ముఖేష్ కుమార్ మీనా అన్నారు. బుధవారం రాష్ట్ర సచివాలయం నుండి అన్ని జిల్లాల ఎన్నికల అధికరులతో రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వీడియో కాన్ఫరెన్సు నిర్వహించి ఎన్నికల నిర్వహణకు ముందస్తు చేస్తున్న ఏర్పాట్లును, ఎన్నికల ప్రవర్తనా నియమావళి పటిష్టంగా అమలు తీరును సమీక్షించారు. రాజకీయ పార్టీలు నిర్వహించే కార్యక్రమాలకు ముందస్తు అనుమతి తప్పనిసరని, ఇందుకు 48 గంటల ముందుగా సువిధా పోర్టల్లో ధరఖాస్తు చేసుకోవాల్సి ఉందన్నారు. కొన్ని అత్యవసర పరిస్థితిల్లో రాజకీయ పార్టీలు 48 గంటల ముందు ధరఖాస్తు చేసుకునేందుకు అవకాశం లేని పక్షంలో ఆఫ్ లైన్ ద్వారా కూడా అత్యవసర ధరఖాస్తులను స్వీకరించి, ఆ వివరాలు అన్నింటినీ ఎన్కోర్ పోర్టల్లో నమో దు చేసి సకాలంలో తగిన అనుమతులను జారీచే యాలని సూచించారు. రాజకీయ పార్టీల ప్రకటనలకు సంబందించి మిగతా 2లో



## పెండింగ్ దరఖాస్తులపై దృష్టి సారించాలి

**మొదటిపేజీ తరువాయి**

దరఖాస్తులపై దృష్టి సారించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు. అలాగే ఎన్నికల ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని, అన్ని ప్రచార అనుమతులు నిర్దేశిత సమయంలోగా అందజేయాలని పేర్కొన్నారు.బుధవారం విజయవాడ ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయం నుంచి పెండింగ్ దరఖాస్తులు, సీ-విజిల్, ఈఎస్ఎంఎస్, ఎంసిసి అమలు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ జిల్లాల్లో పెండింగులో ఉన్న ఫారం -7, 8 ల పరిష్కారాన్ని వేగవంతం చేయాలన్నారు. రాజకీయ పార్టీలకు మంజూరుచేసే అనుమతుల జారీ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని సూచించారు. సి-విజిల్ ద్వారా అందే ఫిర్యాదులను నిర్దేశిత సమయంలోగా పరిష్కరించాలని, ఎలక్షన్ సీజర్ మేనేజ్మెంట్ సిస్టంను పటిష్టంగా అమలుపరచాలని జిల్లా కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు. శాంతి భద్రతల నిర్వహణలో ఎంతో అప్రమత్తంగా ఉండాలని, ఎటువంటి దురటనలకు తావులేకుండా తగు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లికార్జున మాట్లాడుతూ జిల్లాలో ఫారం-7,8దరఖాస్తులు 52 పెండింగులో ఉన్నాయని, వాటిలో 38 ఇతర రాష్ట్రాలకు చెందిన ఫారం-8లు ఉన్నట్లు తెలిపారు. వీటిని పరిశీలించి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. సీజర్స్ పై గట్టి నిఘాను ఏర్పాటుచేసి పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఇందుకోసం ఎంసిసి, ఫ్లైయింగ్ స్క్వాడ్స్, పోలీస్ బృందాలతో నిఘాను పటిష్టం చేసినట్లు చెప్పారు. వీటితో పాటు జిల్లాలోని అన్ని చెక్ పోస్టుల వద్ద ప్రత్యేక బృందాలను అప్రమత్తం చేశామని వివరించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఎం.సి.సి జిల్లా నోడల్ అధికారి మరియు జీవిఎంసి కమిషనర్ సీఎం.సాయికాంత్ వర్మ, అదనపు కమిషనర్ కె.ఎస్. విశ్వనాథన్, జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, జిల్లా రెవిన్యూ అధికారి కె.మోహన్ కుమార్, రిటర్నింగ్ అధికారులు హుస్సేన్ సాహెబ్,ఎస్.భాస్కర రెడ్డి, శేష శైలజ, లక్ష్మారెడ్డి, అఖిల, మూర్తి, ఇతర ఎన్నికల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రౌడీషీటర్ల ఇళ్లకు వెళ్లి ప్రత్యక్ష హాజరు వేసిన సీపీ

విశాఖపట్నం, మార్చి 27, మేజర్న్యూస్ :ఎన్నికల నేపధ్యంలో నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ రవి శంకర్ తనిఖీలను ముమ్మరం చేశారు. క్లిష్టమైన పోలింగ్ స్టేషన్ల పరిధిలో బైండ్ ఓవర్ చేసిన రౌడీ షీటర్ల వివరాలను బుధవారం పరిశీలించారు. సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ, సౌత్ ఏ.సి.పి, డి.సి.పి-2 ఎం.సత్తిబాబు తో కలిసి కొందరి రౌడీ షీటర్లను నేరుగా కలిసారు. రౌడీ షీటర్లు నివాసం ఉంటున్న ఇళ్ళ వద్దకు స్వయముగా వెళ్లి వారి హాజరు పరిశీలించారు. రౌడీ షీటర్లపై నిరంతరం ఓ కన్నేసి ఉంచాలని, ఎన్నికల వేళ పూర్తి బాధ్యతతో ఉండాలనీ పోలీస్ అధికారులకు సూచించారు. ఎలాంటి చట్ట వ్యతిరేక చర్యలలో పాల్గొన్నా, ఎన్నికల నియమావళిని ఉల్లంఘించినా , ఎటు వంటి జాప్యం లేకుండా కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులకు సూచించారు. అనంతరం గాజువాక పరిధిలోని పలు పోలీస్ స్టేషన్లను సందర్శించి అక్కడి సిబ్బందితో సమావేశమయ్యారు. ఎన్నికల విధులుతో పాటు శాంతి భద్రతలు, క్రైమ్, ట్రాఫిక్ విధులు నిర్వహిస్తున్న తీరును పరిశీలించారు. పోలీస్ అధికారులతో సీపీ మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఎలాంటి ఏమరుపాటూ లేకుండా ఎలక్షన్ కమిషన్ గైడ్ లైన్స్ ను , మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్నూ అమలయ్యేలా విధులు నిర్వహించాలని తెలిపారు . ఎప్పటికప్పుడు అవసరమైన ముందస్తు చర్యలను సిబ్బందితో చేపట్టాలని ఆదేశించారు.ఎన్నికలను ప్రశాంతంగా పారదర్శకంగా జరిగేటట్లు విధులను నిర్వహించాలని, నగర ప్రజలందరు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా తమ ఓటు హక్కును వినియోగించుకొనేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు తెలిపారు. నగరంలో గాజువాక , మింది ప్రాంతాలలో పోలింగ్ కేంద్రాల ను సందర్శించిన సీపీ ఎన్నికల వేళ ఓటర్లు ప్రశాంత వాతావరణంలో వారి ఓటును వినియోగించుకునేలా తీసుకోవలసిన చర్యలపై సంబంధిత అధికారులతో కలిసి చర్చించారు, గత ఎన్నికల సమయంలో నిర్వర్తించిన విధి విధానాలను పరిగణలోనికి తీసుకొని, మరింత పకడ్బందీగా, పారదర్శకంగా ఓటింగ్ జరిగేలా తగు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు, పోలింగ్ స్టేషన్ల దగ్గర ఏర్పాట్ల పై ప్రత్యేక శ్రద్ద తీసుకోవాలని, త్వరితగతిన అన్ని పోలింగ్ కేంద్రాలలో సీసీ కెమెరాలు ఏర్పాట్లు పూర్తి చేయాలనీ ఆదేశించారు.

## టీడీపీ మండల మాజీ ఉపాధ్యక్షులు వైసీపీలో

నరసన్నపేట మార్చి 27 (మేజర్ న్యూస్ )నరసన్నపేట మండలం తెలుగు దేశం పార్టీ మాజీ మండల ఉపాధ్యక్షులు, లుకలాం నీటి సంఘం మాజీ అధ్యక్షుడు , కామేశ్వరపేట గ్రామం తెలుగు దేశం పార్టీ నాయకులు ఇసా కామేశ్వరరావు బుధవారం సాయంత్రం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ లో చేరారు . మాజీ డిప్యూటీ సీఎం, జిల్లా పార్టీ అధ్యక్షులు, నరసన్నపేట సిట్టింగ్ శాసనసభ్యులు ధర్మాన కృష్ణదాస్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి, సంక్షేమ పాలనకు ఆకర్షితులై వైసీపీలో చేరినట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ జోనల్ ఇంచార్జ్, నరసన్నపేట నియోజకవర్గం యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య , ఎంపీపీ ఆరంగి మురళీధర్ జెడ్పీటీసీ చింతు రామారావు, పిఎసిఎస్ అధ్యక్షులు పోన్నాన దాలినాయుడు, సర్పంచ్ వాకముళ్ళు చక్రధర్ ఉన్నారు. ఈ రోజు సాయంత్రం కామేశ్వరపేట గ్రామంలో జరిగినటువంటి ఎన్నికల ప్రచారంలో కూడా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ధర్మాన కృష్ణదాస్ తోపాటు ఇసా కామేశ్వరరావు పాల్గొన్నారు.

# ప్రచారానికి అనుమతులు తప్పనిసరి

**మొదటిపేజీ తరువాయి**

భారత ఎన్నిక సంఘం మార్గదర్శకాలతో పాటు ఆంధ్రప్రదేశ్ పురపాలక చట్టం, స్థానిక సంస్థల చట్టం, జి.హెచ్.ఎం.సి. చట్టాలను పరిగణలోకి తీసుకుంటూ అనుమతులను మంజూరు చేయాలని ఆయన సూచించారు. ప్రస్తుతం అమల్లో ఉన్న నిబంధనల మేరకు ప్రభుత్వ, ప్రభుత్వ రంగ సంస్థలకు చెందిన వాణిజ్య స్థలాలతో పాటు కార్యాలయాల్లో కూడా ఎటువంటి రాజకీయ ప్రకటనలు, హోర్డింగులు, పోస్టరులు, బ్యానర్లను అనుమతించవద్దన్నారు. నూతన హోర్డింగులకు అనుమతులను ఇవ్వరా దని ఆయన చెప్పారు. ప్రైవేటు భవనాలపై వాల్ పెయింట్స్ కు ఎటు వంటి అనుమతిలేదని అన్నారు. సి-విజిల్ ద్వారా అందే ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించడం, ఎలక్షన్ సీజర్ మేనేజ్మెంట్ విధానాన్ని పటిష్టంగా అమలుపరచాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సీతంపేట ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి మరియు పాలకొండ శాసన సభ నియోజక వర్గం రిటర్నింగ్ అధికారి కల్పనా కుమారి , పార్వతీపురం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి సాలూరు శాసన సభ నియోజక వర్గం రిటర్నింగ్ అధికారి సి. విష్ణు చరణ్ ,జాయింట్ కలెక్టర్ ఎస్.ఎస్.శోబిక, పార్వతీపురం రెవిన్యూ డివిజనల్ అధికారి మరియు పార్వతీపురం శాసన సభ నియోజక వర్గం రిటర్నింగ్ అధికారి కె.హేమలత , పాలకొండ రెవిన్యూ డివిజనల్ అధికారి మరియు కురుపాం శాసన సభ నియోజక వర్గం రిటర్నింగ్ అధికారి వి వెంకట రమణ , ఇన్చార్జి జిల్లా రెవెన్యూ అధికారి జి .కేశవ నాయుడు, ఎస్డిసి ఆర్ వి సూర్యనారాయణ, నోడల్ అధికారులు – జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజినీరింగ్ అధికారి అధికారి వి. తిరుపతయ్య, జిల్లా పరిశ్రమల అధికారి ఎం.వి.కరుణాకర్, జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి యు సాయి కుమార్, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి లోచర్ల రమేష్, జిల్లా భూగర్భ జలాల అధికారి ఏ రాజశేఖర రెడ్డి, జిల్లా రవాణా అధికారి సి మల్లిఖార్జున రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అక్కడ జగనన్న ఇక్కడ దాసన్న రాష్ట్రానికి జగనన్న పేటకు దాసన్న..

**మొదటిపేజీ తరువాయి**

మబగాంలో దాసన్నకు గ్రామస్తులు ఇంటింటా ప్రచారంలో కుంకుమ తిలకాలు దిద్ది నీరాజనం పలికారు. దాసన్న మబగాం నుండి బయలుదేరి కత్రివానిపేట , తలసముద్రం , దీర్ఘాసి , ముప్పిడి , గ్రామాలు మీదుగా రాళ్లపాడు గ్రామము వద్ద శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహానికి పూజలు చేపట్టారు. అలాగే ఈదులవలస జంక్షన్ , కింజరాపువానిపేట , వెదుళ్లవలస , గంగివలస , చల్లాయవలస , ఫిర్యాగ్రహం , సుసరాం , బెలమర , పిన్నింటిపేట గ్రామాల వద్ద అధిక సంఖ్యలో ప్రజానీకం పెద్ద సంఖ్యలో మహిళలు కుంకుమ తిలకం దిద్ది కర్పూర హారతులతో దాసన్నకు జేజేలు పలికారు. అలాగే తొలి ప్రసారం బోద్దాం పంచాయతీ వనవిష్ణుపురం గ్రామంలో వైయస్సార్ పార్టీ అభ్యర్థి ధర్మాన కృష్ణదాస్ కు దారి పొడవునా పూలమాలలతో పూల వర్షం కురిపించారు. అలాగే యువ నాయకులు డాక్టర్. ధర్మాన కృష్ణ చైతన్య ఎంపి అభ్యర్థి పేరాడ తిలక్ ఎం ఎల్ సి నర్తు రామారావు పురవీధుల్లో ప్రసారం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో అన్ని వర్గాల వారికి మేలు జరిగిందని అన్నారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి మరోసారి జగనన్నను ముఖ్యమంత్రిని చేయాలని అలాగే నరసన్నపేట నియోజకవర్గంలో ధర్మాన కృష్ణదాస్ ను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. అందరు మేలు కోరిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 226 బటన్ నొక్కారని.. ఇప్పుడు మనమంతా జగనన్న రుణం తీర్చుకోవలసిన సమయం ఆసన్నమైందని మీరందరూ రెండుసార్లు బటన్ నొక్కాలని కోరారు. ఈ కార్యక్రమానికి జిల్లా డిసిసిబి చైర్మన్ కరిమి రాజేశ్వరరావు ఎంపిపి ప్రతినిధి ముద్దాడ బైరాగినాయుడు ఎఎంసి చైర్మన్ దుంపల భాస్కరరావు కనితి కృష్ణారావు జెసిఎస్ కన్వీనర్ సత్తిబాబు యూజర్ నాయకులు చింతు రాఘవరావు కళ్లేపల్లి లక్ష్మణరావు ఎంపిపి బగ్గు రామకృష్ణ పోగౌటి అప్పారావు మార్పు విజయ్ కుమార్ బెండి రామకృష్ణ స్థానిక బొద్దాం సర్పంచ్ బెండి శ్రీనివాసరావు వైస్ ఎంపిపి కోట అప్పారావు తాతారావు నియోజకవర్గంలో ప్రజా ప్రతినిధులు అభిమానులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భవనాలపై పార్టీల రంగులు తొలగించాలి

**మొదటిపేజీ తరువాయి**

పార్టీ జెండాలు, స్టిక్కర్లు ఏర్పాటు చేసుకోవచ్చని అయితే అవి మోటారు వాహనాల చట్టానికి లోబడి వుండాల న్నారు. వాణిజ్య పరమైన, రవాణా వాహనాలపై జెండాలు, స్టిక్కర్ల ఏర్పాటుకోసం తప్పనిసరిగా అనుమతి పొందాల్సి వుంటుందని స్పష్టంచేశారు. రాజకీయ పార్టీలు తమ పార్టీ పతాకావిష్కరణ కార్యక్రమాలను ప్రైవేటు స్థలాల్లో భవనాల్లో నిర్వహించుకోవడంలో అభ్యంతరం లేదని, అయితే బహిరంగ ప్రదేశాల్లో నిర్వహించాలంటే తప్పనిసరిగా అనుమతి పొందాల్సి వుంటుందన్నారు. ప్రైవేటు భవనాలపై కొత్తగా హోర్డింగులు, ఫ్లెక్సీలు ఏర్పాటుకు అనుమతిచ్చేది లేదని స్పష్టంచేశారు.రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు ముందస్తు ఏర్పాట్లు, ప్రవర్తన నియమావళి అమలు తదితర అంశాలపై రాష్ట్ర ఎన్నికల కమిషన్ సి.ఇ.ఓ. ముఖేష్ కుమార్ మీనా జిల్లా కలెక్టర్లతో బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. పెండింగులో వున్న ఫార్మ్ 7, 8 ల పరిష్కారం, రాజకీయ పార్టీలకు అనుమతుల జారీ, సి-విజిల్ ద్వారా అందే ఫిర్యాదుల పరిష్కారం, ఎలక్షన్ సీజర్ మేనేజ్మెంట్ పటిష్టంగా అమలు తదితర అంశాలపై ఆయా జిల్లాల అధికారులతో మాట్లాడారు. అనంతరం జిల్లా కలెక్టర్ శ్రీమతి నాగలక్ష్మి రిటర్నింగ్ అధికారులతో జిల్లాలో ఎన్నికల కోడ్ అమలుపై సమీక్షించి పలు సూచనలు చేశారు.సమావేశంలో జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్, ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ బి.సహాదిత్ వెంకట్ త్రివినాగ్, డి.ఆర్.ఓ. ఎస్.డి.అనిత, ఆర్.డి.ఓ.లు ఎం.వి.సూర్యకళ, సాయిశ్రీ, బి.శాంతి, రిటర్నింగ్ అధికారులు నూకరాజు, మురళీకృష్ణ, నోడల్ అధికారులు అరుణశ్రీ, అరుణకుమారి, సందీప్ కంట్రోల్ రూం ఇన్ఛార్జి పి.బాలాజీ, ఎన్నికల విభాగం తహశీల్దార్ ప్రభాకరరావు తదితరులు పాల్గొన్నారు.

# నరకాన్ని తలపిస్తున్న..ఎంవీవీ-ఎంకే 'పార్కు'..!

**మొదటిపేజీ తరువాయి**

మండపం...అతిథులకు అదనపు సదుపాయాలు...వాకింగ్ ట్రాక్...జిమ్...స్విమ్మింగ్ పూల్...ఇలా ఒకటేమిటి...అవీ ఇవీ అన్నీ కలిపి నమ్మించి నట్టేట ముంచుతారు. ఎంవివి – ఎంకె 'పార్క్' ప్రాజెక్టు లో ఫ్లాట్ కొన్న వారు ప్రత్యక్ష నరకం అంటే ఎలా ఉంటాదో అక్కడి ఫ్లాట్ ఓనర్లను అడిగితే చెప్పడానికి ఒక్కొక్కరూ కాదు..వందల్లో పోటీ పడుతున్నారంటే పరిస్థితి ఎంత దయనీయంగా ఉందో అర్ధం చేసుకోవచ్చు.

విశాఖ మహానగరంలో ఎంవీవీ నిర్మాణాలంటే ఓ బ్రాండ్గా ఆ సంస్థ ప్రచారం చేసుకుంటుంది. బయటి వారు కూడా ఎంపీ ఎంవీవీ నిర్మించిన నిర్మాణాలు కావడంతో నిజమే కాబోలు అని భ్రమ పడుతుంటారు. కానీ ఆ ఫ్లాట్లలో ఉండే వారిని కదిపితే మాత్రం నరకం కన్నా దారుణమైన సంఘటనలు చెబుతున్నారంటే వాళ్లంతా ఎంత దయనీయ పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నారో ఊహించుకోవచ్చు. రాష్ట్రంలోనే బడా నిర్మాణ దారుల్లో ఒకరైన ఎంవీవీ అంటే అధికారులు సైతం ఇప్పట్లో పెద్దగా స్పందించే అవకాశాలు లేవు. అందుకే ఏం చేయాలో తెలియక ఎవరికి చెప్పుకోలేని దీనస్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు.

ప్రత్యక్ష నరకం....!

ఎంవీవీ-ఎంకే గేటెడ్ కమ్యూనిటీలో బుధవారం తెల్లవారు జామున నుంచి విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. వెంటనే జనరేటర్లు పని చేస్తాయి విద్యుత్ సరఫరా పునరుద్దరణ అవుతుందని భావించారు సుమారు 1000 ఫ్లాట్స్లో నివాసముంటున్న వారు. కానీ ఆరు జనరేటర్లు ఉన్నా ఏ ఒక్కటీ ఆన్ కాలేదు. దాదాపు రెండు గంటల పాటు నరకం అనుభవించారు. ఒకవైపు దోమలు బెడద, వేసవి ఉక్కపోత.. మొత్తానికి తెల్లారిన తర్వాత కరెంట్ వచ్చింది. హమ్మయ్య అని ఊపిరి తీసుకుని కాల కృత్యాలు తీర్చుకునేందుకు సిద్దపడగా 'ఎ' లో నివాసముంటున్న వారికి మరో బాధ మొదలైంది. కుళాయిల నుంచి చుక్క నీరు రావడం లేదు. ఫోన్ చేసినా పలికిన నాధుడు కరువయ్యారు. మేనేజిమెంట్ వారు ఫోన్ తీయరు.. సంబంధిత వర్కర్లు స్పందించరు. ఇదీ మంగళవారం నాటి ఎంవివి-ఎంకె పార్క్లోని నివాసితుల దయనీయ స్థితి. బుధవారం ఉదయం నుంచి రాత్రి పది గంటల వరకూ ఇదే స్థితి. తాగేందుకు చుక్క నీరు లేక నివాసితులు పడిన బాధ వర్ణణాతీతం. విద్యుత్ సరఫరాలో అంతరాయాలు అనేకం. అడగడానికి ఫ్లాట్ ఓనర్లు వెళితే జవాబు ఇచ్చేందుకు మాత్రం ఎవరూ ఉండరు. తమ గోడు ఎవరికి చెప్పుకోవాలో తెలియక 1000 మందికి పైగా ఫ్లాట్ ఓనర్లు ఆందోళన చెందుతున్నారు. పెద్ద రియల్టర్లు కట్టే భారీ భవంతులు కొనుగోలు చేసే ముందు ఓ సారి మధ్య తరగతి ప్రజలు ఆలోచించాలని మాత్రం అక్కడి ఫ్లాట్ ఓనర్లు వ్యాఖానిస్తున్నారంటే పరిస్థితి ఏ విధంగా ఉందో ఊహించుకోవచ్చు...!

# దిబ్బపాలెంలో మరిడిమాంబను దర్శించిన దాడి రత్నాకర్.

అనకాపల్లి, మార్చి 27, మేజర్ న్యూస్: మండలంలోని దిబ్బపాలెం గ్రామంలో శ్రీశ్రీశ్రీ మరిడిమాంబ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాల సందర్భంగా శ్రీ గౌరీ సేవా సంఘం ఆధ్వర్యంలో శ్రీ మరిడిమాంబ అమ్మవారి ఆలయ కమిటీ, గ్రామ సర్పంచి ఆహ్వానం మేరకు తెలుగుదేశం పార్టీ విశాఖ జిల్లా మాజీ అధ్యక్షులు దాడి రత్నాకర్ బుధవారం శ్రీ మరిడిమాంబ తల్లి దివ్య యంత్ర, శిఖర ప్రతిష్ఠ, అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ ఆవిష్కరణ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దాడి రత్నాకర్‌ని కమిటీ సభ్యులు ఆహ్వానించి శాలువతో ఘనంగా సత్కరించారు. శ్రీ మరిడిమాంబ అమ్మవారి చిత్రపటాన్ని బహూకరించారు. వేద పండితులు శాస్త్రోక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో దాడి రత్నాకర్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రత్నాకర్ మాట్లాడుతూ శ్రీ మరిడిమాంబ అమ్మవారి చల్లని దీవెనలు గ్రామస్థులపై ప్రసరించి అందరికి ఆయురారోగ్య అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు.



## నర్సీపట్నంలో ఘనంగా కార్పెంటర్స్ దినోత్సవం



నర్సీపట్నం, మార్చి 27, మేజర్ న్యూస్ : నర్సీపట్నం మున్సిపాలిటీలోని పెద్ద బొడ్డేపల్లిలో శ్రీకామాక్షి వీరబ్రహ్మేంద్ర విశ్వబ్రాహ్మణ సంఘం, మాకవరపాలెం శ్రీ పరమేశ్వరి వీరభద్ర సేవా సంఘం ఆధ్వర్యంలో కార్పెంటర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక పెద్ద బొడ్డేపల్లి కూడలిలో కేక్ కట్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం స్థానిక పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి మందిరం నుండి నర్సీపట్నం శ్రీ కన్య కూడలి వరకు రెండు కిలోమీటర్లు ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వం తమను గుర్తించాలని, ప్రతి ఏడాది మార్చి 27న కార్పెంటర్ల దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం సెలవు ప్రకటించాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కార్పెంటర్ల సంఘం నాయకులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మార్చి 27న కార్పెంటర్స్ డే సందర్భంగా ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమాన్ని ఇంత భారీ ఎత్తున విజయవంతం చేసిన యూనియన్ సభ్యులకు ధన్యవాదాలుతెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద బొడ్డేపల్లి సంఘం అధ్యక్షులు కోసూరి సూరిబాబు, ఉపాధ్యక్షులు చుక్క సత్తిబాబు, కార్యదర్శులు మినకుర్తి వాసు, చుక్క కన్నబాబు, సలహాదారు తంగేటి ఆచారి, గౌరవాధ్యక్షుడు గానుగుల సత్తిబాబు, మాకవరపాలెం సంఘ అధ్యక్షుడు కొమ్మోజు నాగేశ్వరరావు, కార్యదర్శి కొమ్మోజు బ్రహ్మాజీ, రెండు సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## పంచలోహ ఉత్సవ విగ్రహ ప్రతిష్ట మహోత్సవం



అనకాపల్లి, మార్చి 27, మేజర్ న్యూస్: అనకాపల్లిలో ప్రసిద్ధి చెందిన శ్రీ కుంచా వారి గౌరీ పరమేశ్వరుల పంచలోహ ఉత్సవ విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలలో భాగంగా బుధవారం శ్రీ గౌరీ పరమేశ్వరుల పంచలోహ ఉత్సవ విగ్రహాన్ని పట్టణ పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. ఆలయం వద్ద విగ్నేశ్వర పూజ శుద్ధ పుణ్యహ వాచనం, సకల దేవత మండపారాధన రుద్ర హోమం జలాదివాసనం, క్షీరాది వాసనం, దాన్యాది వాసనం, పుష్పాధి వాసనము, 108 కలశ స్థాపన మొదలగు పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ ఎం వీరభద్రరావు (అబ్బులు), ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు పాండ్రంకి సత్యారావు, కోరుకొండ సాంబశివరావు, కొమ్మోజి రామకృష్ణ, పాలూరి శ్రీనివాసరావు, ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రామ్ చరణ్ జన్మదిన వేడుకలు



అచ్చుతాపురం మార్చి 27 మేజర్ న్యూస్...అచ్యుతాపురం మండలం లో ప్రశాంతి పాలిటెక్నిక్ కాలేజీలో మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ జన్మదిన వేడుకులను అఖిలభారత్ రామ్ చరణ్ ప్యాన్స్ అధ్యక్షులు జనసేన పార్టీ నాయకులు లాలం చందు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు యొక్క వేడుకకు ఎలమంచిలి నియోజకవర్గ జనసేన పార్టీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి సుందరపు విజయకుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ముందుగా విజయ్ కుమార్ చేతుల మీదుగా కేక్ కటింగ్ నిర్వహించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం రెడ్ క్రాస్ వారి సహకారంతో నిర్వహించినటువంటి బ్లడ్ క్యాంప్ లో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బయలుపూడి శ్రీరామదాసు, ప్రధాన కార్యదర్శి కొక్కిరగేడ్డ పవన్ విజయ్, డ్రీమ్స్ నాయుడు, జిల్లా సంయుక్త కార్యదర్శి చొప్పా శ్రీను, రుత్తల శ్రీను, రుత్తల కనకారావు, లాలం తాతారావు, ప్రగడ చిన నాగేశ్వరరావు, పైలా భాను ప్రసాద్, బొందల శ్యామ్, ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ప్రశాంతంగా ముగిసిన పదవ తరగతి పరీక్షలు

డుంబ్రిగుడ మేజర్ న్యూస్:-మండల కేంద్రం డుంబ్రిగుడలో పది పరీక్షలు బుధవారంతో ప్రశాంతంగా జరిగింది. మండల వ్యాప్తంగా ఆశ్రమ పాఠశాలలు, మూడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలల నుంచి 400 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. ఏడు రోజులపాటు జరిగిన పది పరీక్షలో మాస్ కాఫీయింగ్ కు తావులేకుండా పగడ్బందిగా పరీక్షలను నిర్వాహకులు నిర్వహించారు. పోలీసు బందోబస్తు నడుమ పరీక్షలు ప్రశాంతంగా జరిగింది. పరీక్షలు ముగిసిన కేంద్రాల్లో విద్యార్థులు బారులు తీరి ఒకరికొరూ స్నేహ భావంగా మెలిగి ఇళ్ళకు పయనమయ్యారు.

## అచ్యుతాపురం కేంద్రంలో వైసీపీకి బిగ్ షాక్

### జనసేన పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే అభ్యర్థి సుందరపు విజయ్ కుమార్

అచ్చుతాపురం మార్చి 27 మేజర్ న్యూస్..అచ్యుతాపురం పంచాయతీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కుంద్రపు రమణ వారి శ్రీమతి త్రివేణి వారి యొక్క అనుచర వర్గంతో కలిసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి ద్వారపు రెడ్డి బాబ్జి ఆధ్వర్యంలో జనసేన పార్టీలో చేరారు అలాగే చిప్పాడ అధికార పార్టీ ఎంపీటీసీ సభ్యులు రాజాన బాష అధికార పార్టీకి రాజీనామా చేసి అనుచరులతో జనసేనలో చేరారు అలాగే నునపర్తి పంచాయతీ నుంచి కూడా అధికార పార్టీకి గట్టి షాక్ తగిలింది నునపర్తి సచివాలయ కన్వీనర్ సిరపరపు రమణ, వైసీపీ సీనియర్ నాయకులు పోలీస్ శ్రీను, మాజీ ఎంపీటీసీ సభ్యులు కొంద్రపు చినబాబు, ప్రస్తుత వార్డు మెంబర్లు వర్రీ పారునాయుడు, చుక్క కృష్ణ అలాగే మరికొందరు నేతలు అచ్చుతాపురంలోని జనసేన పార్టీ కార్యాలయంలో ఎలమంచిలి జనసేన పార్టీ ఉమ్మడి అభ్యర్థి సుందరపు విజయ్ కుమార్ అధ్యక్షతన జనసేన పార్టీలో చేరారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బయలుపూడి శ్రీరామదాసు, జిల్లా కార్యదర్శి మోటూరు శ్రీ వేణి, నియోజకవర్గ నాయకులు లాలం చందు, ప్రధాన కార్యదర్శి కొక్కెరగేడ్డ పవన్ విజయ్, బొందల శ్యామ్, ఉమ్మడి విశాఖ జిల్లా లీగల్ సెల్ మెంబర్ పొట్నూరి శివశంకర్, పైల రామనాయుడు, నగిరెడ్డి నాగేశ్వరరావు ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఆర్.ఓలు బాధ్యతగా వ్యవహరించాలి

మొదటిపేజీ తరువాయి

కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో రిటర్నింగ్ అధికారులు, పోలింగ్ అధికారులు, పోస్టల్ బ్యాలెట్ బృందాలతో ఆయన సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఎన్నికల వేళ జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని పటిష్టంగా అమలు చేయాలన్నారు. ఇందులో ఆర్.ఓలకు ఎటువంటి సందేహం వద్దని, ప్రవర్తన నియమావళిని అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కేంద్ర ఎన్నికల సంఘం, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాలు, మార్గ దర్శకాలను తూ.చ తప్పక పాటించాలన్నారు. ప్రభుత్వ, ప్రభుత్వరంగ సంస్థల ప్రాంగణాల్లోని వాణిజ్య స్థలాల్లో ఎటువంటి రాజకీయ ప్రకటనలు, హోర్డింగులు, గోడపత్రికలు, బ్యానర్లను అనుమతించరాదని స్పష్టం చేశారు. జాతీయ రహదారి, ప్రధాన రహదారుల సమీపంలో ఇప్పటివరకు ఉన్న హోర్డింగు లను సమాన ప్రాతిపదికన అన్ని రాజకీయ పార్టీలకు కేటాయించడం జరుగుతుందని చెప్పారు. ఆర్.ఓల దృష్టికి వచ్చిన గోడలపై ఉన్న రాజకీయ పక్షాల స్టిక్కర్లు, గోడపత్రికలను తొలగించాలని అన్నారు. ఇంటిలోపల ఉన్న వాటిపై జోక్యం అవసరం లేదన్నారు. అలాగే ఇంటి పైకప్పులపై యజమానుల అనుమతితో ఒక చిన్న బ్యానరు, జెండాను ఉంచవచ్చని, అయితే దీనికి ఆర్.ఓ అనుమతి తప్పనిసరి అని తేల్చిచెప్పారు. వివిధ ప్రాంగణాల్లో ఉన్నటువంటి శిలాఫలకాలపై ఉన్న రాజకీయ నాయకుల పేర్లు, ఫొటోలను తొలగించాల్సిన అవసరం లేదన్నారు. రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు నడుచుకోవాలని, ఈ విషయాన్ని విస్మరిస్తే కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇప్పటికే 10 మంది వాలంటీర్లపై కేసులు నమోదు చేసి విధుల నుండి తొలగించిన సంగతిని కలెక్టర్ గుర్తుచేశారు. ప్రతి ప్రభుత్వ ఉద్యోగిపై నిఘా ఉంచామని, ఈ విషయాన్ని ఉద్యోగులు గుర్తెరగాలని తెలిపారు. ఏ వ్యక్తి వద్ద వస్తురూపేణా రూ.10వేల కు మించి ఉండరాదని, రూ.20 వేలకు మించి డొనేషన్స్ స్వీకరించరాదని, రూ.50వేలకు మించి నగదు ఉండరాదని వివరించారు. వీటికి మించి ఉన్నవాటిని సీజ్ చేయడం జరుగుతుందని, తగు రుజువులు చూపితే వాటిని విడుదల చేయడం జరుగుతుందన్నారు.జిల్లాలో పెద్ద సంఖ్యలో ఓటర్లు ఉన్నందున సీజర్స్ కేసులు అధికంగా నమోదయ్యే అవకాశం ఉందన్నారు. కావున సీజర్స్ పై ఆర్.ఓలు,సంబంధిత బృందాలు ప్రత్యేక దృష్టి సారించి ఎక్కువగా కేసులు నమోదుచేయాలన్నారు. డ్రగ్స్, మద్యం, నగదు, ఆభరణాలు, వస్త్రాలు, ఇతర వస్తుసామాగ్రి సీజర్స్ కిందకు వస్తాయని, వాటిని పరిశీలించి సీజ్ చేయాలన్నారు. ఇందులో ఎటువంటి ఆరోపణలకు తావివ్వరాదని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో సి-విజిల్ బాగా పనిచేస్తుందని, అయితే రాజకీయ పక్షాలు నిర్వహించే సభలు, ర్యాలీలు ఇతర కార్యక్రమాల నిర్వహణ కోసం సి-విజిల్ యాప్ నందు దరఖాస్తు చేసుకున్న 48గం.ల్లోగా అనుమతి మంజూరుచేయాల్సి ఉన్నప్పటికీ, దరఖాస్తు వచ్చిన తక్షణమే వాటిని పరిశీలించి అనుమతులు మంజూరు చేసేలా చర్యలు చేపట్టాలని ఆర్.ఓలను ఆదేశించారు. అనుమతుల మంజూరులో ఎటువంటి ఇబ్బందికర పరిస్థితులు, సమస్యలు లేకుండా పరిశీలించుకోవాలని సూచించారు. జిల్లాలో స్వీప్ కార్యక్రమాన్ని మరింత బాగా చేయాలని అధికారులను కోరారు. గత ఎన్నికల్లో స్వీప్ కార్యక్రమంలో 65 శాతంగా రికార్డు నమోదైందని, ఈ ఎన్నికల్లో 75 శాతం నమోదు కావాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఇందుకోసం ఆర్.ఓలు ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు. ఇప్పటికే జీవిఎంసి పరిధిలో సుమారు 500 వరకు చలివేంద్రాలను ఏర్పాటుచేయనున్నామని, ప్రతి చలివేంద్రం వద్ద ఓటర్లను జాగృతిని చేసేలా బోర్డులను ఏర్పాటుచేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. తద్వారా ఓటర్లలో కొంతమేర చైతన్యం కలుగు తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే జిల్లావ్యాప్తంగా ఉన్నటువంటి పలు సంక్షేమ సంఘాలు, గేటెడ్ కమ్యూనిటీల్లో కూడా స్వీప్ కార్యక్రమాన్ని చేపట్టడం ద్వారా ఓటర్లలో చైతన్యం కలుగు తుందని అన్నారు. జిల్లా పరిధిలోని ప్రతి పోలింగ్ స్టేషన్లలో అవసరమైన అన్ని మౌలిక వసతులు ఉండేలా ఆర్.ఓలు పరిశీలించుకోవాలని, ఎక్కడైనా లోపాలున్నట్లు తమ దృష్టికి వస్తే వాటిని తక్షణమే సరిచేసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా మరుగుదొడ్లు, ర్యాంపులు, తాగునీరు తదితర వాటిపై దృష్టి సారించాలన్నారు. అయినప్పటికీ నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఏప్రిల్ 14వ తేదీ వరకు ఫారం -6 దరఖాస్తులను స్వీకరించ వచ్చని, మీ వద్ద ఇప్పటికే పెండింగు ఉన్న దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించాలన్నారు. ఈ సందర్భంగా పోస్టల్ బ్యాలెట్ వినియోగంపై జీవిఎంసి అదనపు కమిషనర్ కె.ఎస్. విశ్వనాథన్ అధికారులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. 8 రకాల పోస్టల్ బ్యాలెట్లు ఉన్నాయని, వాటిలో ఫారం -12, ఫారం -12డి ఉంటాయని చెప్పారు. ఫారాలను ఏ వర్గం వారు వినియోగించుకోవాలనే అంశాలపై అధికారులకు స్పష్టత ఇచ్చారు. వీటిపై దశల వారీగా సమావేశాలను నిర్వహించి అవగాహన కల్పిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఎం.సి.సి జిల్లా నోడల్ అధికారి మరియు జీవిఎంసి కమిషనర్ సీఎం. సాయికాంత్ వర్మ, జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, జిల్లా రెవిన్యూ అధికారి కె.మోహన్ కుమార్, రిటర్నింగ్ అధికారులు హూస్సేన్ సాహెబ్,ఎస్.భాస్కర రెడ్డి, శేష శైలజ, లక్ష్మారెడ్డి, అఖిల, మూర్తి, పోస్టల్ బ్యాలెట్ బృందాలు, ఇతర ఎన్నికల అధికారులు తదితరులు పాల్గొన్నారు

17వ సూర్య
శ్రీకాకుళం

# మానసిక సమస్యల పరిష్కారానికి సైకలాజికల్ కౌన్సిలింగ్ అవసరం

**- విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి**
**- ఉచిత సేవలను ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలి**
**- కౌన్సిలింగ్ సైకాలజిస్ట్ పొన్నాడ.రాజశేఖర్**



**శ్రీకాకుళం, మార్చి 27, మేజర్‌న్యూస్:** మానసిక సమస్యల పరిష్కారానికి ప్రొఫెషనల్ సైకలాజికల్ కౌన్సిలింగ్ ఉన్నతమైన ప్రాధమిక ఎంపికని కౌన్సిలింగ్ సైకాలజిస్ట్ పొన్నాడ. రాజశేఖర్ అన్నారు. స్థానిక డే అండ్ నైట్ కూడాలిలో మై కేర్ హాస్పిటల్, డాక్టర్స్ అండ్ డాక్టర్స్ ప్లాజాలో బుధవారం సైకలాజికల్ కౌన్సిలింగ్ సేవలను కౌన్సిలింగ్ సైకాలజిస్ట్ రాజశేఖర్ పొన్నాడ ప్రారంభించి మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో సైకలాజికల్ కౌన్సిలింగ్ అవసరం సమాజంలో చాలా ఉందని, విద్యార్థులు చదువులో వెనుకంజ, చెడు అలవాట్లు, తల్లిదండ్రులకు పిల్లల పెంపకం, టీనేజ్లై లైఫ్ స్టైల్, భార్యాభర్తల మధ్య సమస్యలు, సెక్స్ పై సక్రమమైన అవగాహన, మానసిక ఒత్తిడి, భయాలు, బాధలు, అనవసర అలవాట్లు, ఏకాగ్రత లోపం, ఆత్మ విశ్వాసంలో అసమతుల్యతలు, ప్రేమ సమస్యలు, అనవసర ఆలోచనలు, జీవితంపై వైరాగ్యం, వ్యక్తిత్వ వికాశం లేకపోవడం వంటి పలు సమస్యలకు ప్రొఫెషనల్ కౌన్సిలింగ్ తప్పనిసరన్నారు. అలాగే మనీ మేనేజ్మెంట్, కెరీర్ గైడెన్స్ అండ్ కౌన్సిలింగ్ ఆవశ్యకత కూడా సమాజంలో చాలా ఉందని, ముఖ్యంగా మూఢనమ్మకాల నిర్మూలనపై అవగాహన కల్పించడానికి కృషి చేస్తామన్నారు. అత్యాధునిక సైకలాజికల్ కౌన్సిలింగ్ విధానాలతో ఈ సేవలు విస్తృతం చేస్తామని, విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని పట్టణాలతో పాటు, గ్రామాలలో కూడా అవగాహన కార్యక్రమాలు, ఉచిత కౌన్సిలింగ్ సేవలతో విస్తృతం చేస్తామని రాజలంతా నేరుగా వచ్చి వైద్యాశాలను సంప్రదించవచ్చాన్నారు. అనంతరం డాక్టర్ బుడుమూరు రమణ యూరాలజిస్ట్, డాక్టర్ గురుగుబెల్లి సంధ్య గైనకాలజిస్ట్, ప్రభుత్వేతర వైద్యాశాలల పీఆర్వోస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జేఎస్ రాజు మాట్లాడుతూ కౌన్సిలింగ్ తో నయమయ్యే మానసిక సమస్యల పరిష్కారానికి కౌన్సిలింగ్ సైకాలజిస్ట్ ల అవసరం సమాజంలో చాలా ఉందన్నారు. కావున ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో పీఆర్వోస్ అసోసియేషన్ సభ్యులు, పలు వైద్యాశాలాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఎలుగు దాడిలో మృతి చెందిన, గాయపడిన కుటుంబాలకు పరామర్శ



**పలాస, మార్చి 27, మేజర్‌న్యూస్:** పలాస నియోజకవర్గ పరిధిలో ఇటివల ఎలుగుబంటి దాడి లో మృతి చెందిన, గాయపడిన కుటుంబాలను పరామర్శించిన పలాస నియోజకవర్గం సమన్వయకర్త వెంకన్న చౌదరి మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపుతు మనోధైర్యం ఇచ్చారు. ఈ సందర్భంగా అయన తో పాటు గొరకల వసంతస్వామి మండల అధ్యక్షులు సూరాడ మోహన రావు లైశెట్టి భీమారావు కుంది దుర్గారావు కోడ రామన్న బొండాటి కేశవరావు క్లస్టర్ మేనేజర్ సింగుపల్లి బాలక్రిష్ణ జోగి పున్నయ్య రాజేశ్ సూరాడ మాధవరావు తదితరులు ఉన్నారు.

## ఇవిఎంల భద్రతను సమీక్షించిన కలెక్టర్



**శ్రీకాకుళం, మార్చి 27, మేజర్‌న్యూస్:** కలెక్టర్ కార్యాలయంలోని ఇవిఎం గోదాములను జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సమూన్, రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలసి బుధవారం తనిఖీ చేశారు. త్రైమాసిక తనిఖీలలో భాగంగా అక్కడి భద్రతా ఏర్పాట్లపై సమీక్షించారు. గోదాములను తెరిపించి, నియోజకవర్గాల వారీగా ఏర్పాటు చేసిన బ్లాకులను, ఇవిఎంలను పరిశీలించారు. గోదాముల్లోని సిసి కెమేరాలను తనిఖీ చేశారు. అనంతరం మళ్లీ గోదాములకు సీళ్లు వేయించారు. అక్కడే ఫుటేజీని పరిశీలించారు. ఇవిఎంల తొలిదశ తనిఖీకి ఏర్పాట్లు చేయాలని ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. భారత ఎన్నికల సంఘానికి ఈ తనిఖీల సమగ్ర నివేదిక సమర్పించాలని సూచించారు. ఈ తనిఖీల్లో సంయుక్త కలెక్టర్ రాఘవేంద్ర మీనా, డిఆర్ఓ ఎం.గణపతి రావు, నోడల్ అధికారి సుధ, పలు రాజకీయ పార్టీల ప్రతినిధులు రౌతు శంకరరావు (వైఎస్ఆర్సిపి), పీఎంజే బాబు (టిడిపి), సురేష్ సింగ్ (బిజెపి) పలువురు రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఫిర్యాదులు తక్షణం పరిష్కరించాలి

**- ప్రచార అనుమతులు నిర్దేశిత సమయంలో అందజేయాలి**
**- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా**



**శ్రీకాకుళం, మార్చి 27, మేజర్‌న్యూస్:** ఎన్నికల ఫిర్యాదులు తక్షణం పరిష్కరించాలని, అన్ని ప్రచార అనుమతులు నిర్దేశిత సమయంలో అందజేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు. విజయవాడ ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయం నుండి బుధవారం సీ-విజిల్ యాప్, ఈఎస్ఎంఎస్ ఫిర్యాదులు, ఎంసిసి, ఫిర్యాదుల పరిష్కారం, ఎన్నికల సన్నద్ధత, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో పెండింగ్లో ఉన్న ఫార్మ్ -7, 8 ల పరిష్కారం, రాజకీయ పార్టీలకు అనుమతుల జారిని వేగవంతం చేయడం, సి-విజిల్ ద్వారా అందే ఫిర్యాదును సకాలంలో పరిష్కరించడం, ఎలక్షన్ సీజర్ మేనేజ్మెంట్ సిస్టమ్ పటిష్టంగా అమలుపరచడం తదితర అంశాలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేరుగా గానీ, ఎన్కోర్ పోర్టల్ ద్వారా గానీ అందే ధరఖాస్తులను వెంటనే పరిశీలించి సకాలంలో అనమతులను మంజూరు చేయాలని ఆదేశించారు. శాంతి భద్రతల నిర్వహణ విషయంలో ఎంతో అప్రమత్తంగా ఉండాలని, ఎటు వంటి దురటనలకు తావులేకుండా తగు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా నుంచి కలెక్టర్ మనజీర్ జిలానీ సమూన్, జాయింట్ కలెక్టర్ ఎం నవీన్, టెక్కలి సబ్ కలెక్టర్ నూరుల్ కమర్, సహాయ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, ఆర్ఓలు భరత్ నాయక్, దొర, సిహెచ్.రంగయ్య, లక్ష్మణ మూర్తి, అప్పారావు, రామ్మోహన్, జిల్లా రెవెన్యూ అధికారి ఎం గణపతి రావు, సిహెచ్.రంగయ్య, డిఆర్డిఏ పీడీ కిరణ్ కుమార్, ఐసిడిఎస్ పీడీ బి.శాంతిశ్రీ, జీఎస్టి జాయింట్ కమిషనర్ నాగార్జున రావు, అసిస్టెంట్ కమిషనర్ రాణీ మోహన్, సిపిఓ ప్రసన్న లక్ష్మి, లీడ్ బ్యాంకు మేనేజర్ సూర్య కిరణ్, డిటిసి చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా ఆడిట్ అధికారి సుల్తానా, సెబ్ అధికారి తిరుపతి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ సుబ్బారావు, ఔషధ నియంత్రణ శాఖ ఏడీ చంద్రరావు, గ్రామ వార్డు సచివాలయాల నోడల్ అధికారి వాసుదేవరావు, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి కె.చెన్న కేశవరావు తదితరులు హాజరయ్యారు.

## బార్ అధ్యక్షులుగా లఖినేని శ్రీనివాసులు



**కోటబొమ్మాళి, మార్చి 27, మేజర్‌న్యూస్:** 2024-25 సంవత్సరానికి స్థానిక జూనియర్ సివిల్ కోర్టు బార్ అధ్యక్షులుగా లఖినేని శ్రీనివాసులు బుధవారం కోర్టు బార్ కార్యాలయంలో న్యాయవాదులతో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే వైస్ ప్రెసిడెంట్గా బమ్మిడి నారాయణరావు, సెక్రటరీ ఉప్పాడ తిరుమలరావు, జాయింట్ సెక్రటరీ వెంకటరావు, ట్రెజరర్ బమ్మిడి ధర్మారావులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమానికి ఎన్నికల అధికారీగా వెలమల అప్పలనాయుడు వ్యవహరించారు.

# ఆపదలో ఆదుకోవడం మానవత్వం



**శ్రీకాకుళం, మార్చి 27, మేజర్‌న్యూస్:** ఆపదలో ఉన్న కుటుంబాన్ని ఆదుకొని మానవత్వాన్ని చాటుకోవటం అభినందనీయమైన విషయమని శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సమూన్ అన్నారు. రోడ్డు ప్రమాదంలో తల్లిదండ్రులు కోల్పోయిన అనాధలైన పిల్లలకు ఎచ్చెర్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది లక్ష రూపాయలు విరాళంగా సేకరించి ఇరువురి అనాధ పిల్లల పేరున పోస్టల్ లో డిపాజిట్ చేశారు. ఆ డిపాజిట్ పుస్తకాలను జిల్లా కలెక్టర్ సమూన్ విద్యార్థి కొండేటి సాయి శరత్ కు బుధవారం అందించారు. ఎచ్చర్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న కొండేటి సాయి శరత్, శ్రీకాకుళం మరో పాఠశాలలో చదువుతున్న ఆయన సోదరుడు దుర్గాప్రసాద్ రోడ్డు ప్రమాదంలో తమ తల్లిదండ్రులు కొండేటి శంకర్రావు, ఝాన్సీ రాణిలను కోల్పోయారు. దీనిపై స్పందించిన ఎచ్చర్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు సమిష్టి భాగస్వామ్యంతో లక్ష రూపాయలు సేకరించారు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, స్పందన ఈదా ఇంటర్నేషనల్ ఫౌండేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పారుపల్లి శ్రీనివాసరావు ఈ కార్యక్రమానికి సమన్వయకర్తగా వ్యవహరించారు. సేకరించిన ఈ మొత్తాన్ని ఆ ఇరువురు అన్నదమ్ములు సాయి శరత్ దుర్గాప్రసాద్ తో పాటు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గట్టు శ్రీరాములు ఉమ్మడి పేరున పోస్టల్ లో డిపాజిట్ చేశారు. ఈ డిపాజిట్ పుస్తకాలను అందిస్తూ కలెక్టర్ విద్యార్థి సాయి శరత్, అతని సోదరుడు మంచి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆశీర్వదించారు. ఆపదలో ఆదుకునే నైజాన్ని ప్రదర్శించి విద్యార్థులు, ఉపాధ్యాయులు సకాలంలో స్పందించి ఈ తరహాలో ఆదుకోవడం ప్రశంసనీయమని అన్నారు. ఎచ్చర్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చేపట్టిన ఈ కార్యక్రమం స్ఫూర్తిదాయకంగా ఉందని కలెక్టర్ అభినందించారు. సమన్వయ పాత్ర పోషించిన పారుపల్లి శ్రీనివాసరావును కూడా కలెక్టర్ అభినందించారు

# గుడ్ మార్నింగ్.. పార్వతిపురం

## ప్రచారంలో దూకుడు పెంచిన ఎమ్మెల్యే జోగారావు

**పార్వతిపురం రూరల్, మార్చి 27, మేజర్‌న్యూస్:** స్థానిక ఎమ్మెల్యే అలజంగి జోగారావు తన ప్రచార దూకుడును పెంచారు. సూర్యుడు ఉదయించక ముందే ఎమ్మెల్యే పట్టణంలో పర్యటించి పట్టణ ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ అందరితో కరచలనం చేస్తూ ముందుకు సాగారు. గుడ్ మార్నింగ్... పార్వతిపురం అంటూ పట్టణ వాసులకు ఆప్యాయంగా ప్రేమతో... పలకరిస్తూ బుధవారం తన ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు .ఇందులో భాగంగా ప్రతి ఒక్కరితో మాట్లాడుతూ ఇప్పటివరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో మున్సిపాలిటీలో జరిగిన అభివృద్ధిని వివరిస్తూ మరోసారి ఎమ్మెల్యేగా తనకు అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని ప్రజలకు భరోసా ఇస్తూ ప్రచారాన్ని కొనసాగించారు. 2024 ఎన్నికల కురుక్షేత్రంలో వైసీపీ విజయబావుటా ఎగరవేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతూ వార్డుల్లో కింద స్థాయి కార్యకర్తల మోదలు నియోజకవర్గ స్థాయి నాయకులు వరకు ప్రతి ఒక్కరిని సమన్వయం చేసుకుంటూ వారితో కలిసి ప్రజలను కలుసుకుని ఎన్నికల సమరంలో అత్యధిక మెజారిటీ సాధించాలన్న కృతనిచ్చయంతో జోరుగా ప్రచారం నిర్వహించి పార్టీని మరింత ప్రజల్లోకి తీసుకు వెళ్తూ వైసీపీ భారీ విజయం సాధించేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బెలగాం ప్రాంతం లో గల 14, 15, 17వ వార్డులో ప్రచారం చేపట్టి న ఎమ్మెల్యే జోగారావు ఓటరు మహాశియులను క్షేత్రస్థాయిలో కలుసుకుని మీకు ఈ ప్రభుత్వంలో మేలు జరిగితేనే మళ్లీ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఆశీర్వదిం చాలని, ఏ ఒక్క కుటుంబానికి కూడా కనీసం ఏ ఒక్క మేలు జరగ కుండా లేనేలేదని కావున ప్రజలం దరూ కూడా విజ్ఞతతో ఆలోచించి మన వైసిపి ప్రభుత్వాన్ని మళ్ళీ తెచ్చుకోవాలని ఎమ్మెల్యేగా తనకు రెండవ సారి మరో అవకాశం కల్పించి మన ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేసుకు నేందుకు మీరం తా తోడ్పాటును అందించి తద్వారా గౌ వైయస్ జగన్ గారిని సీఎం గా గెలిపించుకోవాలని ఓటర్లను కోరారు. ఈ ప్రచారంలో ఆయన వెంట మున్సిపాలిటీ ప్రజాప్రతినిధులు, పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, బూత్ కమిటీ సభ్యులు, గృహసారదలు, సచివాలయం కన్వీనర్లు, స్థానిక ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# సూర్య పార్వతీపురం

## ముగిసిన అగ్ని గంగమ్మ జాతర

### వనం గుడికి ప్రవేశించిన దేవతలు



**పార్వతిపురం రూరల్, మార్చి 27, మేజర్‌న్యూస్:** ఆంధ్ర ఒరిస్సా సరిహ ద్దులో వెలిసినటువంటి నీలవిడి అగ్ని గంగమ్మ జాతర అత్యంత భక్తిశ్రద్ధల మధ్య ముగిసింది. ప్రతి ఏడాది అగ్ని గంగమ్మ జాతర నిర్వహిస్తా రు. ఒరిస్సా రాష్ట్రంలో ఉన్నప్పటికీ అధిక సంఖ్యలో రాష్ట్ర ప్రజలు తరలివచ్చి అమ్మవారికి మొక్కులు చెల్లించుకుని దర్శనం చేసుకోవడం ఆచారంగా వస్తుంది. ఈ ఏడాది కూడా లక్షలాదిమంది భక్తులు అమ్మవారి దర్శనం కోసం వచ్చారని ఆలయ కమిటీ తెలిపింది. దేవత మూర్తులకు వారి వారి ముక్కులను చెల్లిస్తూ అత్యంత భక్తిశ్రద్ధలతో ఘటాలను పూజించారు. ఉత్సవాలు ముగియడంతో దేవతామూర్తులను ప్రత్యేక పూజలు నిర్వహించి బుధవారం వనం గుడికి తిరిగి తీసుకువెళ్లి ప్రతిష్టించారు. ఈ సందర్భంగా గ్రామంలో అమ్మవారి ఘటాలను ఊరేగిస్తూ, ఎక్కడికక్కడ మల్లెలపై (అగ్నిగుండం) నడిచి ముందుకు సాగారు.

# అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి చేద్దాం-ఆయన బాటలో నడుద్దాం

## ఎక్సైజ్ రిటైర్డ్ సూపరింటెండెంట్, దళిత నేత చింతగడ దాస్



**సాలూరు, మార్చి 28, మేజర్‌న్యూస్:** ప్రతి ఒక్కరూ అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలని, ఆయన ఆశయాల సాధనకు కృషి చేయాలని ఎక్సైజ్ రిటైర్డ్ సూపరింటెండెంట్ చింతగడ దాస్ అన్నారు. మున్సిపల్ 25వ వార్డులోని బొడ్డవలసలో బుధవారం జరిగిన అంబేద్కర్ విగ్రహ శంఖుస్థాపన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని భూమి పూజ చేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సామాజిక మార్పునకు, సమ సమాజ స్థాపనకు నిరంతరం కృషి చేసిన మహానీయుడు బాబా సాహెబ్ భీం రావ్ అంబేడ్కర్ అన్నారు. బహుజనుల బాగు కోసం ఆయన చేసిన కృషి, త్యాగాలతో పాటు అతని బోధనలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. ఆయన నుంచి నిరంతరం స్ఫూర్తి పొందడం, నిరంతరం ఆయన్ను స్మరించుకుంటూ, ఆ బాటలో నడవడం కోసమే అంబేడ్కర్ విగ్రహాల ఏర్పాటుకు గల కారణమన్నారు. నిమ్న కులంలో జన్మించి చిన్నతనంలోనే అంటరానితనమనే భూతానికి బాధితుడిగా మారిన అంబేడ్కర్ నాటి నుండి కులజాడ్యం, అంటరాని తనంపై పోరాటమే ఆశయంగా ముందుకు సాగారన్నారు. అలాగే సమ సమాజ స్థాపనకు విద్యే మార్గమని భావించి ఉన్నత విద్యను అభ్యసించారని, దేశ, విదేశాల్లో చదువుకొని ఎంతోమందికి ఆదర్శంగా నిలిచారన్నారు. అంతేకాకుండా న్యాయవాదిగా, అధ్యాపకుడిగా, ఆర్థికవేత్తగా బడుగు, బలహీనవర్గాల ఉన్నతికి జీవితాంతం కృషి చేసి అణగారిన వర్గాల ఆశాజ్యోతిగా వెలుగులు పంచారు. అదే సమయంలో సంఘ సంస్కర్తగా, ప్రముఖ న్యాయ కోవిదుడిగా పేరు ప్రఖ్యాతులు సాధించారని, దేశానికి అవసరమైన రాజ్యాంగాన్ని రచించి అందించిన మహా మేధావి అన్నారు. ఆయన చొరవతోనే బహుజనులైన ఎస్సీ, ఎస్టీలకు విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు రాజ్యాంగ హక్కుగా లభించాయన్నారు. ఉత్తరాంధ్ర జిల్లాల్లో అంబేడ్కర్ కు సంబంధించిన కార్యక్రమాలు జరిగినా ముందుండి ప్రోత్సహిస్తారన్నారు. విద్యార్థి దశ నుంచే అంబేడ్కర్ భావజాలాన్ని వంటబట్టించుకున్న దాస్ ఆ మహానుభావుడి అడుగుజాడల్లోనే నడుస్తున్నారన్నారు. ఉన్నత విద్య అభ్యసించి, ప్రభుత్వంలో ఉన్నతాధికారిగా పని చేస్తూనే బడుగువర్గాలకు చెందిన చిన్నారులను, అనాథ పిల్లలను చేరదీసి చదువు చెప్పిస్తూ సమాజ సేవ చేస్తున్నారన్నారు. విరాళాన్ని అందుకున్న గ్రామ పెద్ద తేగల బలరామ్, గ్రామ యువజన సంఘం సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ గ్రామం తరపున కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గిరిజన యువ నాయకుడు జే మణికుమర్, ఎస్. పెద్దవలస పాస్టర్ సింగ్, గ్రామస్తులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సీతంపేట మండలంలో ఎమ్మెల్యే కలావతి సుడిగాలి పర్యటన



**సీతంపేట, మార్చి 27, మేజర్‌న్యూస్:** సీతంపేట మం డలంలో బుధవారం కుసిమి, తాలడ, శంభం, కిండంగి పంచా యతీల్లో పాలకొం డ శాసనస భ్యులు శ్రీమతి విశ్వాసరాయి కళావతి వివిధ గ్రామాల్లో పర్య టించి స్థానిక గ్రామప్రజల వారి యొక్క యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. కిండంగి గ్రామ పంచా యతీలో అనారోగ్యంతో బాధపడుతున్న వారిని పరామర్శించి వారికి భరోసా ఇ చ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే గారితో పాటుగా ఎంపీపీ బి ఆదినారాయణ జెడ్పీటీసీ ప్రతినిధి, రాము ఏఎంసీ చైర్మన్ మోహనరావు, సర్పంచులు, ఎంపీటీసీలు , పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



**గరుగుబిల్లి, మార్చి 27, మేజర్‌న్యూస్:** త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు నాయకులు, కార్యకర్తలను ,కోరారు. మండల పరిధిలోని పెదగుడబ, కె ఆర్ ఎన్ వలస గ్రామాల్లో బుధవారం జరిగిన వివాహ వేడుకల్లో మండల పరిషత్ అధ్యక్షులు ఉరి టి రామారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివాహ వేడుకల్లో మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావుతో పాటు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బానాల సురేష్, చింతల మల్లినాయుడు, అక్కేన రామకృష్ణ , తదితరులు నూతన వధూవరులను ఆశీర్వ దించారు. అనంతరం ఎంపీపీ రామారావు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని ఈమేరకు మరోసారి మంత్రిగా ఆశీర్వదించాలని ప్రజలను కోరారు.

# పాలకొండ జనసేన వైపు నిమ్మక చూపు



**పార్వతిపురం, మార్చి 27, మేజర్‌న్యూస్:** గత నెల రోజులుగా రోజుకో పేరు పూటకో పార్టీ అంటూ రాజకీయ వర్గాల్లో ఊగిసలాడిన పాలకొండ కూటమి అభ్యర్థి, పార్టీ పరిస్థితి ఎట్టకేలకు కొలిక్కి వచ్చినట్లు తెలుస్తోంది. నువ్వా నేనా అంటూ పూట పోటుకి పేర్లు మార్చుతూ నియోజకవర్గ పార్టీని ప్రజలను ఆందోళనలో తేలి ఆడిన అగ్రనాయకత్వం ఎట్టకేలకు సస్పెన్షన్ నాకు తెరదించినట్లు కనబడుతుంది.ఎలాగూ కూటమిలో భాగమైన పార్టీలు అయినందున దిక్కర స్వరం పరిస్థితి లేకుండా టిక్కెట్ పొంది నిలబడి గెలుపొందాలన్నా లక్ష్యంతో ప్రయత్నాలను ముమ్మరం చేయడం జనసేన నాయకత్వం కూడా ఆయన అభ్యర్థిత్వం పట్ల సానుకూలంగా తండ్రి దివంగత నేత నిమ్మక గోపాలరావు నాలుగు మార్లు అప్పటి కొత్తూరు ప్రస్తుత పాలకొండ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా ఎన్నిక అయిన విషయం తెలిసిందే.

**పాత రెండు కుటుంబాల మధ్య పోటీ...**

ప్రస్తుత పాలకొండ ఒకప్పటి కొత్తూరు నియోజకవర్గ ఏర్పాటు నుండి నేటి వరకు నియోజకవర్గం నుండి ఎక్కువసార్లు వండవ, నిమ్మక కుటుంబాల మధ్య రాజకీయ పోటీ నెలకొంటూ వస్తుంది. కొన్ని మార్లు 100 కుటుంబాలు మరికొన్నిసార్లు నమ్మక కుటుంబం గెలుస్తూ ఆదిపత్యాన్ని చలాయిస్తూ వస్తున్నారు. ఈసారి కూడా నియోజకవర్గంలో నుండి ఆ రెండు కుటుంబాల వారసులైన నిమ్మక జయకృష్ణ వి కళావృతులు ప్రధాన పార్టీల నుండి పోటీ చేస్తుండడంతో ఆ రెండు వర్గాల మధ్య ఎక్కువ పోటీ ఉంటుందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

## రాష్ట్రంలో రంగస్థల కళాకారులకు అన్యాయం

### - లోక్ సత్తాపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి



అనకాపల్లి మార్చి 27, మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రంగస్థల కళాకారులకు తీవ్రమైన అన్యాయం జరిగిందని లోక్ సత్తాపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి అన్నారు. బుధవారం ప్రపంచ రంగస్థల దినోత్సవం సందర్భంగా సీనియర్ పౌరాణిక నటులు మిర్తిపాటి ఈశ్వర్రావు, దేవాదుల శివ జోగరావులను అనకాపల్లి వేల్పుల వీధిలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా భీశెట్టి బాబ్జీ మాట్లాడుతూ రాష్ట్రంలోని కళాకారులకి పింఛన్లు ప్రభుత్వం మంజూరు చేయలేదని, కళాకారులకు గుర్తింపు కార్డులు లేదని, గత ప్రభుత్వం పాలనలో ప్రదర్శన చేసిన వాటికి రావలసిన కిరాయి నేటికీ ఇవ్వలేదని అన్నారు. రాష్ట్రంలో చాలామంది గొప్ప కళాకారులు ఉపాధి లేక ఆకలితో చనిపోయిన సంఘటనలు ఉన్నా ప్రభుత్వం లో కనీసం చలనం లేని పరిస్థితి నెలకొందని ప్రభుత్వం తీరుని దుయ్యబట్టారు. రంగస్థల కళాకారుల ప్రత్యేక కాలనీలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. జిల్లా రంగస్థల కళాకారుల సంక్షేమం సంఘం ప్రతినిధి కనుబుద్ది నరసింగరావు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చింతామణి నాటకాన్ని రద్దు చేశారని, ఇటువంటి సందేశాత్మక నాటకాన్ని రద్దు చేసిన పరిస్థితి చూసి రాష్ట్రంలో కళాకారులు కళా అభిమానులు తీవ్ర ఆవేదన చెందుతున్నారని అన్నారు. నాటకంలో ఇబ్బందులు ఉంటే చిన్నపాటి మార్పులు చేసి ప్రదర్శనకి అనుమతి ఇవ్వాలనే ఆలోచన లేని పరిపాలన రాష్ట్రంలో ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కొలసాని రమణ, శంకర్రావు, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలుకు పటిష్ట చర్యలు

### తూర్పు నియోజకవర్గ రాజకీయ పార్టీల ప్రతినిధులతో జేసీ సమావేశం

విశాఖపట్నం, మార్చి 27, మేజర్‌న్యూస్: విశాఖపట్టణం తూర్పు నియోజవర్గ పరిధిలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలుకు పటిష్ట చర్యలు చేపడుతున్నామని, ఫిర్యాదులు వచ్చిన వెంటనే తక్షణ చర్యలు తీసుకుంటున్నామని ఆ నియోజకవర్గ ఆర్.వో., జిల్లా జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్ పేర్కొన్నారు. తూర్పు నియోజకవర్గానికి చెందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో బుధవారం సాయంత్రం తన ఛాంబర్లో ఆయన ప్రత్యేకంగా సమావేశమయ్యారు. వివిధ అంశాలపై చర్చించారు. నియమావళి అమలుకు పటిష్ట చర్యలు చేపడుతున్నామని, రాజకీయ పార్టీల నుంచి లేదా ప్రయివేటు వ్యక్తుల నుంచి వచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందిస్తూ చర్యలు చేపడుతున్నామని వివరించారు. కొత్తగా ఓటు నమోదు చేసుకుంటున్న వారి దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే ఆమోదిస్తామని రాజకీయ పార్టీల ప్రతినిధులు అడిగిన ప్రశ్నకు



సమాధానంగా జేసీ చెప్పారు. తప్పులకు తావులేకుండా చర్యలు చేపడతామని పేర్కొన్నారు. నియోజకవర్గ పరిధిలో ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అన్ని రకాల చర్యలను చేపట్టాలని, అప్రమత్తంగా ఉండాలని ఏఆర్వోలను ఉద్దేశించి అన్నారు.

## టీడీపీ జనసేన బీజేపీ కూటమిని ఆశీర్వదించండి

### చెర్లోపాలెంలో మాజీ మంత్రి అయ్యన్న శంఖారావం



నాతవరం, మార్చి 27, మేజర్ న్యూస్ : తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీలు రాష్ట్రంలో బలమైన కూటమిగా అవతరించాయని, కూటమి అభ్యర్థులను ప్రజలు ఆశీర్వదించాలని మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు కోరారు.మండలంలోని చెర్లోపాలెం గ్రామంలో మంగళవారం సాయంత్రం ఆయన శంఖారావం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నర్సీపట్నం నియోజకవర్గంలో పదవ సారి నేను పోటీ చేస్తున్నానని ప్రతి ఒక్కరూ నన్ను ఆశీర్వదించాలని కోరారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే మద్యపానం నిషేధ%శీ% చేస్తానని, రాష్ట్రంలో కల్తీ మద్యం ప్రభుత్వం వ్యాపారంగా మార్చారని ఆయన ఆరోపించారు. పట్టాదారు పాసు పుస్తకాలపై, భూమి సరిహద్దు రాళ్లపై ప్రభుత్వ చిహ్నం కాకుండా జగన్ రెడ్డి ఫోటో పెట్టుకోవడం ఎంత దారుణమని ఆయన విమర్శించారు. ఆ పాస్ పుస్తకాలతో బ్యాంకు లోన్ కు వెళితే తిప్పి పంపిస్తున్నారని ఎద్దేవా చేశారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమీలను అధికారంలోకి వచ్చేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి కరక సత్యనారాయణమూర్తి, మండల పార్టీ అధ్యక్షులు వెంకటరమణ, జనసేన నాయకులు సూర్యచంద్ర, వెలగల వెంకట రమణ, మాజీ ఎంపీపీ సింగంపల్లి సన్యాసి దేముడు, నేతల విజయ్ కుమార్, మాజీ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ లాలం అచ్చిరాజు, మాజీ సర్పంచ్ బాబులు తదితరులు పాల్గొన్నారు.

## అవంతి గెలుపుకై 4వ వార్డులో ఇంటింట ప్రచారం



భీమునిపట్నం, మార్చి 27, మేజర్ న్యూస్ : భీమిలి నియోజకవర్గం వైసిపి పార్టీ అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివా సరావు గెలుపుకోసం విశాఖ జిల్లా యువజన విభాగం ప్రధాన కార్యదర్శి ఇల్లాపు వెంకట్ జగన్ జీవీఎంపీ 4వ వార్డు మంగవారి పేట లో ఎన్నికల ప్రచారం లో బాగంగా 10 వ రోజు కూడా ఇంటింటా తిరిగి వృద్దులను ఆయా ఆయా వృత్తులు వారిని ప్రత్యేకంగా కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఈ 5ఏళ్ళు లో కులం మతం ప్రాంతం పార్టీ చూడకుండా ఎలాంటి వివక్ష చూపకుండా పైసా లంచం లేకుండా సచివాలయ వాలంటీర్ వ్యవస్థ ద్వారా నేరుగా ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు అమలు పాలన కోసం వివరించి ఆయన మళ్ళీ వస్తేనే మరిన్ని మంచి సేవలు సంక్షేమ పథకాలు అమలు అవుతాయని ఆయన వలనే పేదలకు బుడుగు బలహీనుల వర్గాల వారి మరింత న్యాయం జరుగుతుందని ఆయన ముఖ్యమంత్రి అవ్వాలి అంటే భీమిలి లో ఫ్యాన్ గుర్తు పై ఓటేసి మూడోసారి ముచ్చటగా యంయల్ఏ గా అవంతి ని గెలిపించాలని ఓటు ను అభ్యర్థించారు.

## ఘనంగా ముగిసిన తునివలస

## బంగారమ్మతల్లి ఉత్సవాలు

పద్మనాభం,మార్చి27,మేజర్ న్యూస్:మండలంలో తునివలస గ్రామంలో విజయనగరం రొడ్డు సమీపంలో కొలువు దీరిన బంగారమ్మతల్లి గ్రామ దేవత ఉత్సవాలు బుధవారంతో ఘనంగా ముగిసాయి. సోమవారం తొలేళ్ల ఉత్సవం, మంగళవారం రాత్రి అనుపోత్సవం,ఘనంగా జరిపారు. అలాగే బుదవారం అమ్మవారికి కుంకమ పుజ చెసారు. అయితే మంగళవారం ఉదయం నుండి రాత్రి వరకు వేలాది మంది భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు పడకుండా గ్రామ పెద్దలు అన్ని ఏర్పాటు చేశారు. అల్లువారి కుటుంబీకులు భక్తులకు ప్రసాద వితరణ చేసారు. అమ్మవారి దర్శినానికి భక్తులు బారులు తీరారు. రెండు జిల్లాల నుండి భక్తులు తరలి వచ్చారు.

## పోస్టల్ బ్యాలట్ ప్రక్రియలో మార్పులు

### జిల్లా రెవెన్యూ అధికారి బి.దయానిధి



అనకాపల్లి, మార్చి27, మేజర్ న్యూస్:ఈ పర్యాయం ఎన్నికలలో పోస్టల్ బ్యాలట్ వినియోగంలో ఎన్నికల కమిషన్ నిబంధనలను మార్పు చేసినట్లు జిల్లా రెవెన్యూ అధికారి బి.దయానిధి తెలిపారు. బుధవారం కలెక్టరు కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో వెలువడిన అభ్యంతరాలను పరిశీలనలోనికి తీసుకుని కొన్ని మార్పులు చేశారన్నారు. పోస్టల్ బ్యాలట్ ఓటరు వెంట తీసుకు వెళ్లకుండా వెంటనే వినియోగించే విధంగా ఎన్నికల కమిషన్ నిబంధనలను రూపొందించినట్లు తెలిపారు. ఈ విషయాన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు కూడా ఓటర్లకు తెలియజేసి దానిపై అవగాహన కల్పించాలన్నారు. మునుపటిలో పోస్టుద్వారా ఓటరుకు పంపించడం జరుగదని చెప్పారు. అనంతరం పోస్టల్ బ్యాలట్ నోడల్ అధికారి కె.ఎన్.కుమార్ మాట్లాడుతూ వివిధ రకాల పోస్టల్, హొమ్ ఓటింగ్ ల గూర్చి వివరించారు. సర్వీసు ఓటర్లు, ప్రత్యేక ఓటర్లు, ఎలక్షన్ విధులలో వున్న వారు మొదలైన వారందరికీ వివిధ రకాలుగా పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు వివరించారు. అదే విధంగా 85 సం.ల వయసు పైబడి అనారోగ్యంతో వున్నవారికి, 40 శాతం కన్నా ఎక్కువ అంగవైకల్యం కలిగిన వారికి ముందుగా వారి అభ్యర్థన మేరకు పోలింగ్ అధికారి వారి ఇంటి వద్దకు వెళ్లి ఓటు వేయించుకుంటారని చెప్పారు. అయితే ఒకసారి హొమ్ ఓటింగ్ కు ధరఖాస్తు చేసుకున్నట్లయితే ఆవిధానం ద్వారానే ఓటు హక్కు వినియోగించుకొవలసి వుంటుందన్నారు. ఈ అవకాశాన్ని గూర్చి అందరికీ తెలియజేయా లన్నారు. ఈ సమావేశంలో రాజకీయ పార్టీల నాయకులు బొలిశెట్టి శ్రీనివాసరావు (తెలుగుదేశం), కె.హరనాధబాబు (ఆమ్ ఆద్మీ), పి.నాగేశ్వరరావు (బి.జె.పి), ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ డి.రామ్మూర్తి, డి.టి. రవికుమార్, ఎస్.ఏ. తులసీరామ్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మద్యంపై బెల్ట్ తీస్తున్న చోడవరం పోలీసులు

### భారీగా మద్యం సీసాలు పట్టివేత



చోడవరం ,మార్చి 27 ,మేజర్ న్యూస్ - చోడవరం పట్టణంతోపాటు మండలంలోని పలు గ్రామాలలో బెల్ట్ షాపులలో అక్రమంగా మద్యం విక్రయాలు సాగిస్తున్న వారిపై చోడవరం పోలీసులు వరుస దాడులు నిర్వహించి, ఉక్కు పాదం మోపుతున్నారు. సార్వత్రిక ఎన్నికలు నోటిఫికేషన్ వచ్చిన నాటి నుండి గ్రామాల్లో బెల్ట్ షాపులు నిర్వాహకులపై ప్రత్యేక నిఘాను పెట్టి వరుస దాడులు నిర్వహిస్తూ, భారీగా మద్యం సీసాలను పట్టుకుంటున్నారు. గత వారం రోజుల నుండి ప్రతిరోజు ఏదో ఒకచోట మద్యం సీసాలను పట్టుకొని, కేసులు నమోదు చేస్తున్నారు. తాజాగా సోమవారం 54, మంగళవారం 20 మద్యం సీసాలు పట్టుకోగా, బుధవారం చోడ వరం శివారు బంగారమ్మ పాలెం గ్రామంలో బొంత శ్రీను టిఫిన్ సెంటర్ వద్ద 30 మద్యం సీసాలను చోడవరం ఎస్ ఐ ఏ .సూర్యనారాయణ సిబ్బంది తో కలిసి దా డులు నిర్వహించి పట్టుకొని కేసు నమోదు చేశారు. దీంతో బెల్ట్ షాపులు నిర్వహి స్తున్న వారు హడలెత్తుతుండగా, మహిళలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికలవేళ గ్రామాల్లో మద్యం ఏరులై పారకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.

## భీమిలి డిగ్రీ కళాశాల

## ప్రిన్సిపాల్ గా విష్ణుమూర్తి బాధ్యత స్వీకరణ

భీమునిపట్నం, మార్చి 27, మేజర్ న్యూస్ : స్థానిక ఎస్.వి.ఎల్. ఎన్. ఎస్. ప్రభుత్వ డిగ్రీ కళాశాలకి నూతనంగా ప్రిన్సిపాల్ ఎఫ్.ఎ.సి.గా డాక్టర్ సి.హెచ్ విష్ణుమూర్తి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఇక్కడ పని చేస్తున్న డాక్టర్ ఆర్. మంజుల విశాఖ మహిళా డిగ్రీ కళాశాలకు బదిలీపై వెళ్లారు. నేడు కొత్తగా బాధ్యతలు స్వీకరించిన విష్ణుమూర్తి మాట్లాడుతూ తమ తోటి లెక్చరర్స్, సిబ్బంది సహకారంతో కళాశాల అభివృద్ధి చేస్తానని తెలిపారు.



# ఉత్తరాంధ్ర ప్రజలను అవహేళన చేస్తే సహించేది లేదు

అక్కయ్యపాలెం, మార్చి 27మేజర్ న్యూస్:రారున్న ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిని చిత్తుచిత్తుగా ఓడిస్తాం.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 50 వార్డు ఎన్నికల కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో – కె.కె రాజు లఎన్నికలవేళ ఉత్తరాంధ్ర ప్రజలను అవహేళన చేస్తే సహించేది లేదని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె రాజు అన్నారు.ఈ మేరకు జీవీఎంసీ 50వార్డు పరిధి మాధవధార వద్ద 50వార్డు కార్పొరేటర్ వావిలపల్లి ప్రసాద్ గారు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వార్డు పార్టీ ఎన్నికల కార్యాలయాన్ని బుధవారం కె.కె రాజు ప్రారంభించారు.ఈ సందర్భంగా కె.కె రాజు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో స్థానిక ప్రజలను సమన్వయపరుస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విజయానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు.విశాఖ ఉత్తర నియోజకవర్గం బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయనున్న విష్ణుకుమార్ రాజు మతి భ్రమించి తమ పార్టీ నాయకులపై,మహిళలపై ఆరోపణ చేస్తున్నారని దుయ్యబట్టారు. ముఖ్యమంత్రిగా వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి నేటి వరకు ఉత్తరాంధ్ర అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ వహించారని గుర్తు చేశారు. అభివృద్ధిని చూసి ఓర్వలేకనే టిడిపి బిజెపి జనసేన పార్టీలు కనీస అవగాహన లేకుండా విమర్శించడం సిగ్గుచేటని అన్నారు.రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఉత్తర నియోజకవర్గం బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి విష్ణుకుమార్ రాజుని చిత్తుచిత్తుగా ఓడిస్తామని సవాల్ చేశారు.అదేవిధంగా రానున్న ఎన్నికల్లో విశాఖ ఉత్తర నియోజకవర్గంలో వైస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగరవేసి విశాఖలో ముఖ్యమంత్రి



వర్యులు వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి కి పుష్పగుచ్చలతో సాదర స్వాగతం పలుకుతామని అన్నారు.ఈ కార్యక్రమంలోఈ కార్యక్రమంలో పీకే పీసీపీఐఆర్ చైర్మన్, విశాఖ ఉత్తర నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు చొక్కాకుల వెంకటరావు , జీవీఎంసీ డిప్యూటీ మేయర్ కట్టుమూరి సతీష్, జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ విశాఖ ఉత్తర నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు బాణాల శ్రీనివాసరావు,డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకర్ రావు,స్టాండింగ్ కమిటీ సభ్యులు చల్ల రజిని ఈశ్వరరావు,కార్పొరేటర్లు కె. అనిల్ కుమార్ రాజు,సారిపిల్లి గోవింద్,రెయ్యి వెంకటరమణ, భర్కట్ ఆలీ, కె వి యన్ శశికళ, జే సి ఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ భగవతి విజయ్ కుమార్, జేసిఎస్ మండల కన్వీనర్లు, పార్టీ శ్రేణులు, సీనియర్ నాయకులు, మహిళలు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## మహేంద్ర ప్రైడ్ క్లాస్ రూమ్ అండ్ నాంది ఫౌండేషన్ సంయుక్తా ఆధ్వర్యంలో,ప్రత్యక్ష శిక్షణ తరగతులు



ఆనందపురం మార్చి 27 మేజర్ న్యూస్: ఆనందపురం గాయత్రీ డిగ్రీ కళాశాలలో ఎంప్లాయిమెంట్ ఎడ్యుకేషన్ స్కిల్స్ ప్రోగ్రాం ప్రత్యేక శిక్షణ తరగతులు జరిగాయి. మూడు రోజులు పాటు జరిగిన ఈ కార్యక్రమంలో నాంది ఫౌండేషన్ ప్రతినిధి డి సౌమ్య విద్యార్థులకు ఉద్యోగ కల్పనకు సంబంధించిన శిక్షణను అందించారు. ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న కళాశాల డైరెక్టర్ బెల్లాన రామకృష్ణ మాట్లాడుతూ పోటీ ప్రపంచంలో విద్యా నైపుణ్యాలతో పాటు ఉద్యోగ నైపుణ్య శిక్షణ ఎంతో అవసరం అన్నారు విద్యార్థి దశలో ఉద్యోగాల సాధనకు ఇటువంటి శిక్షణా తరగతులు ఎంతగానో ఉపయోగపడతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ అప్పలరాజు అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## పాయకరావుపేటలో టిడిపి ఎన్నికల ప్రచారం



పాయకరావుపేట మార్చి 27 మేజర్ న్యూస్:టిడిపి మండల అధ్యక్షుడు పెదిరెడ్డి చిట్టిబాబు,పట్టణ అధ్యక్షుడు పెదిరెడ్డి శ్రీను ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని కంటోన్మెంట్,రెల్లి వీధిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఇంటింటికి తిరుగుతూ టిడిపి అధికారంలోకి వస్తే జరిగే అభివృద్ధి,సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు.రాష్ట్ర భవిష్యత్తు కోసం టిడిపికి ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో చింతకాయల రాంబాబు,గుల్లా నాగరాజు,లెక్కల గోవిందు,జనసేన పట్టణ అధ్యక్షుడు ఆచంట నూకరాజు,వేములపూడి అప్పారావు,దువ్వ శ్రీనివాస్,చిరుకూరి పేర్రాజు,శివలంక నాగమల్లి,బి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

## ప్రశాంతంగా ముగిసిన పది పరీక్షలు



దేవరాపల్లి, మార్చి 27 మేజర్ న్యూస్ : మండలంలో పదవ తరగతి పరీక్షలు బుధవారంతో ప్రశాంతంగా ముగిసాయి. మండలంలోని దేవరాపల్లి, తెనుగుపూడి పరీక్షాకేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు. పరీక్షల్లోఎటువంటి మాస్ కాపీయింగ్ కు అవకాశం లేకుండాపోలీస్ అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. ఈ రెండు పరీక్ష కేంద్రాలలో 433 మంది విద్యార్థులు పరీక్షలు రాశారు.అలాగే పరీక్ష కేంద్రాల వద్ద ముందు జాగ్రత్త చర్యలోభాగంగా 144 సెక్షన్ విధించారు. చివరి పరీక్ష రాసినవిద్యార్థులు ఆనందంతో ఇళ్లకు చేరుకున్నారు. మండల విద్యాశాఖ అధికారులు బి. పడాల్ దాస్, ఉషారాణి పర్యవేక్షణలో ఈ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి.

## ఎమ్మెల్యే గణేష్ సమక్షంలో పలువురు వైసీపీలో చేరిక



నర్సీపట్నం, మార్చి 27, మేజర్ న్యూస్ : ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ సమక్షంలో బుధవారం పలువురు టిడిపి నుండి వైసీపీ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. మండలంలోని అమలాపురం, నాతవరం మండలం డి ఎర్రవరం గ్రామాల నుండి పలువురు వైసీపీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీని ఎవరూ నమ్మే స్థితిలో లేరని, అందుకే పలువురు వైసీపీలో చేరుతున్నారన్నారు. ఎన్నికల ముందు పలువురు ఇతర పార్టీల నుండి వైసిపి పార్టీలో చేరుతుండడంతో నియోజకవర్గంలో పార్టీ గతం కంటే మరింత బలోపేతం అవుతుందన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని మరొక్కసారి ముఖ్యమంత్రిగా చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుర్ల రాజేశ్వరి, ఎంఎల్ఓ సుర్ల చంద్రశేఖర్, అమలాపురం సర్పంచ్ శ్రీను, నాతవరం మండల నాయకులు పాల్గొన్నారు.

## సీఎం రమేష్ రాకను విజయవంతం చేయండి

### మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు



అనకాపల్లి, మార్చి 25, మేజర్ న్యూస్: ఈనెల 29న అనకాపల్లి విచ్చేస్తున్న బిజెపి నేత, అనకాపల్లి టీడీపీ జనసేన బిజెపి పార్లమెంట్ అభ్యర్థి సీఎం రమేష్ కు స్వాగత కార్యక్రమానికి అన్ని పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు పిలుపునిచ్చారు. పట్టణంలోని ఒక ప్రైవేట్ హొటల్లో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో అనకాపల్లి పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో ఉన్న ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల శాసనసభ అభ్యర్థులతో పాటు, మూడు పార్టీల నాయకులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 29వ తేది ఉదయం సీఎం రమేష్ హైదరాబాదు నుండి అనకాపల్లి విచ్చేస్తున్నారన్నారు. విశాఖపట్నం ఎయిర్పోర్టులో ఆయనకు స్వాగతం పలకడం జరుగుతుందన్నారు. అలాగే పార్టీ శ్రేణులు లంకెలపాలెం నుండి ఆయనకు స్వాగతం పలికి అనకాపల్లి వరకు ర్యాలీ నిర్వహించడం జరుగుతుందన్నారు. అనకాపల్లిలో భారీ స్థాయిలో సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని చెప్పారు. జనసేన టిడిపి బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఒక్కొక్క నియోజకవర్గాల నుండి 100 కారులలో ఆయనకు స్వాగతం పలికేందుకు తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ, పీలా గోవింద్ సత్యనారాయణ, జిల్లా తెలుగుదేశం అధ్యక్షుడు బుద్ద నాగ జగదీష్, జిల్లా బిజెపి అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు, జిల్లా జనసేన అధ్యక్షులు పంచకర్ల రమేష్ బాబు, పైలా ప్రసాదరావు, కె ఎస్ ఎన్ రాజు, పప్పల చలపతిరావు, సుందరపు విజయ్ కుమార్, చింతకాయల విజయకుమార్, మళ్ళ సురేంద్ర, గవిరెడ్డి రామానాయుడు, పివీఎస్ఎన్ రాజు, బత్తుల తాతబాబు, పొన్నగంటి అప్పారావు, పెద్ద ఎత్తున టిడిపి జనసేన బిజెపి నాయకులు పాల్గొన్నారు

## రావికమతం మండలానికి ఉత్తరాంధ్ర సుజల స్రవంతి నీరు కలయేనా

రావికమతం మార్చి 27 మేజర్ న్యూస్: పూర్తి వర్షాధార భూములు ఉన్న మండలంలో ఎర్రవాయి ప్రాంతానికి ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పథకం ద్వారా సాగునీరు కలగానే మిగిలింది. గోదావరి నది నుంచి 90 రోజులు పాటు నీరు తీసుకుని ఉత్తరాంధ్రలో ఎనిమిది లక్షల ఎకరాలకు పారిశ్రామిక అవసరాలకు, త్రాగునీటికి సుజల స్రవంతి పథకం ద్వారా నిరాటకంగా నీరు అందించేందుకు 2009లో స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి పునాదిరాయి వేసిన విషయం తెలిసిందే.. దీనిలో భాగంగా రావికమతం మండలంలో ఎర్రబాయి ప్రాంతంగా పిలవబడే తట్టబంద,తోటకూర పాలెం పంచాయతీలలో 21వేల 992 ఎకరాలకు సాగునీరు అందించేందుకు స్టేజ్ టులో బుచ్చయ్యపేట మండలం పెదపూడి వద్ద 3.15 టీఎంసీల సామర్థ్యం గల రిజర్వాయర్ నిర్మించాలని ప్రతిపాదనలు సిద్ధం చేశారు. దీనికి పరిపాలన ఆమోదం కూడా లభించడంతో అప్పటి ముఖ్యమంత్రి రాజశేఖర్రెడ్డి అట్టహాసంగా భూమి పూజ చేశారు. తూర్పుగోదావరి జిల్లా పురుషోత్తమ పట్నం వద్ద పనులు ప్రారంభమయ్యాయి. రెండున్నర సంవత్సరాలలో పూర్తి కావలసిన ఈ పథకం అప్పటి ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా నత్త నడకగా సాగింది. 2014లో అధికారంలోకి వచ్చిన టిడిపి ప్రభుత్వం ఈ పథకానికి మళ్లీ మరొక పునాది వేసింది అయినప్పటికీ పనులులో పురోగతిలేదు. పెదపూడి రిజర్వాయర్ , పిల్ల కాలువ నిర్మాణానికి పలువురు రైతాంగం ఆటంకాలు కల్పిస్తున్నారని వారికి నచ్చచెప్పి రిజర్వాయర్ నిర్మాణం కొనసాగిస్తామని అప్పటి ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ రాజు ప్రకటనలు చేశారు. తోటకూరపాలెంలో రైతులతో అవగాహన సదస్సు కూడా నిర్వహించి అన్యాయం జరగకుండా నిర్మాణ పనులు చేస్తామని హామీ ఇచ్చారు. పుణ్యకాలం పూర్తి అయినప్పటికీ పెదపూడి రిజర్వాయర్ పనులు కనుచూపుమేరలో కనబడలేదు. ఈ నేపథ్యంలో 2019లో అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి ప్రభుత్వం మూడోసారి ఈ పథకానికి భూమి పూజ చేశారు . ఈ ప్రభుత్వం కూడా ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పథకం పై నిర్లక్ష్యం చేశారు. ఫలితంగా రావికమతం మండలం ఎర్రవాయి ప్రాంత రైతులకు సుజల స్రవంతి పథకం సాగునీరు కలగానే మిగిలిపోయింది.

సూర్య
విజయనగరం

# విద్యార్థి దశ నుండే సేవాగుణం అలవర్చుకోవాలి

బాడంగి, మార్చి 27, మేజర్‌న్యూస్: బాడంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులచే నిర్వహించబడుతున్న సహిత క్లబ్ ద్వారా దివ్యాంగ విద్యార్థుల అవసరాలను తీర్చడంలో ప్రధానంగా మధ్యాహ్న భోజనం, ఆటలు,సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనేటట్లు ప్రోత్సహించడం ఇంటి నుండి పాఠశాలకు, పాఠశాల నుండి ఇంటికి తీసుకురావటంలో, చదువులో సందేహాలను నివృత్తిలో, ఎఫ్ఏ,ఎస్ఏ పరీక్షలు రాయటంలో సహా యకులుగా మరియు ఇటీవల ముగిసిన ఇంటర్, టెన్త్ పరీక్షలలో దివ్యాంగ విద్యార్థులకు స్క్రైబ్‌గా వ్యవహరించదంలో చురుగ్గా పనిచేసిన సాధారణ విద్యార్థులు హరిప్రియ,గీతిక, కుసుమ ప్రియ, దామని, తులసి,సురేష్,ప్రేమ్ కుమార్, హేమంత్,జస్వంత్, కీర్తన, సందీప్ లను బుధవారం పాఠశాల ఉపాధ్యాయు లు, దివ్యాంగ విద్యార్థుల తల్లిదండ్రులు ఘనంగా సత్కరించారు ఈ సంద ర్భంగా ఇంచార్జ్ హెచ్ఎం టి.లక్ష్మి, ప్రత్యేక ఉపాధ్యాయుడు కొల్లి ఈశ్వరరావు



మాట్లాడుతూ ప్రతీ ఒక్క విద్యార్థి వీరిలానే సేవాగుణం విద్యార్థి దశ నుండే అలవర్చుకోవాలని కోరారు ఈ కార్యక్రమం లో వారి తో పాటు ఉపాధ్యాయులు, త్రినాథ,కేతిరెడ్డి ఈశ్వరరావు, వై.సత్యన్నారాయణ, నారెమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మెగా రక్తదాన శిబిరం విజయవంతం



బొబ్బిలి, మార్చి 27, మేజర్‌న్యూస్: బొబ్బిలి లో గ్లోబుల్ స్టార్ రామ్ చరణ్ జన్మదిన వేడుకులు బుధవారం స్థానిక విజేత స్కూల్ లో మెగా రక్త దాన శిబిరం ఏర్పాటు చేయడము జరిగింది. బొబ్బిలి బ్లడ్ సెంటర్ వారు, విజయ నగరం మహారాజు ఆస్పత్రి వారు బ్లడ్ క్యాంప్ ద్వారా జరిగిం ది. అలాగే 72 మంది యువత రక్త దానం చేయడం జరిగింది. మరియు రామ్ చరణ్ జన్మదినము సందర్భముగా కేకు కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమ ము జిల్లా చిరంజీవి యువత ప్రధాన కార్యదర్శి, బొబ్బిలి రామ్ చరణ్ యువ శక్తి లంక రమేష్ అధ్వర్యంలో జరిగింది. ఈ బ్లడ్ డొనేషన్ కి ముఖ్య కారకులు అవేర్ ఫౌండేన్షన్ పెద్దింటి మనోజ్ కి ప్రత్యేక ధన్య వాదాలు తెలిపారు.ఈ కార్య క్రమములో మెగా ఫ్యామిలీ అభిమానులు, శ్రీనివాస్, సన్ని, గణేష్, గోవర్ధన్, మౌళి, సాయి సురేష్, రాజేష్, సాయి శంకర్, నాగు, జనార్ధన, సంతుష్, హరి, సందీప్, శంకరరావు, వీరమహిళ దివ్య, పాలోగొన్నారు.

# సంక్షేమ పాలన కా(రా)వాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయండి

## వైసీపీ అభ్యర్థి తలే రాజేష్

వంగర, మార్చి 27, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో సంక్షేమ పాలన రావాలంటే ఫ్యాన్ గుర్తుకే ఓటు వేయాలని రాజాం నియోజక వర్గ వైసీపీ ఎం ఎల్ ఏ అభ్యర్థి తలే రాజేష్ ఓటర్ల ను కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం నాడు వంగర మండలం గీతనాపల్లి గ్రామంలో ఎన్నికల పర్యటనలో పాల్గొని ఈ విషయాన్ని ఓటర్ల కువివరించారు.రాష్ట్రంలో మళ్ళీ సంక్షేమ పాలన రావాలంటే ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డినీ, తననూ, ఎంపీ అభ్యర్థి బెల్లా న చంద్ర శేఖర్ ను గెలిపిం చాలని ఓటర్ల ను కోరారు. గ్రామంలో ఆయన ఇంటిటికి,వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ ప్రజా ఆశీర్వాదం కోరామన్నారు. వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లలో ప్రజలకు చేసిన మంచిని ఎన్నికల ప్రచారంలో ప్రజలకు వివరించా మన్నారు. వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లలో ప్రజలకు చేసిన పనులను వివరిస్థూ మళ్ళీ సంక్షేమ పాలన రావాలంటే వైసీపీ పార్టీని గుర్తు పై గెలిపించవ లసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో మీ అమూల్యమైన ఓటును ఫ్యాన్ గుర్తుకు వేసి విజయనగరం జిల్లా ఎంపీ అభ్యర్థి బెల్లాన చంద్రశేఖర్ ను,ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తలే రాజేష్ నైన తనకు ఫ్యాన్



గుర్తుకి ఓట్లు వేసి మమ్ములను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఎంపీపీ ఉత్తరావల్లి. సురేష్ ముఖర్జీ,మండల పార్టీ అధ్యక్షులు కరణం .సుదర్శన్ రావు, గ్రామ సర్పంచ్ నెయిగా పుల .శివరామకృష్ణ ఎంపిటిసి బెవర నూకం నాయుడు జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ యలకల .వాసునాయుడు గ్రామ నాయకులు,యువకులు,మహిళలు, మండల పరిధిలో గల సర్పంచులు, ఎంపీటీసీలు, ముఖ్య నాయకులు, వివిధ హోదాల్లో ఉన్న ప్రజా ప్రతినిధులు, బూత్ స్థాయి కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కమిషనర్‌ను కలిసిన కార్పెంటర్‌లు



బొబ్బిలి, మార్చి 27, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ కార్పెంటర్ డే సంద ర్భంగా బుధవారం బొబ్బిలిలో గల శ్రీ గోపాలకృష్ణ కార్పెంటర్ యూనియన్ లో కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకోవడం జరిగినది. కార్పెండెన్స్ డే సంద ర్భంగా సేవా కార్యక్రమంలో చేయడం జరిగినది. ప్రతి సంవత్సరం లాగే మున్సిపల్ కమిషనర్‌ని, సబ్ ట్రెజరీ ఆఫీసర్ ని కలుసుకో వడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్పెంటర్ అసోసి యేషన్ వర్కింగ్ సెక్రెటరీ అరటికట్ల హరిబాబు శ్రీ గోపాలకృష్ణ కార్పెంటర్ యూనియన్ కన్వీనర్ సర్వసిద్ధి సత్యం ప్రెసిడెంట్ గనుబోలు నారాయ ణరావు, సెక్రెటరీ పెరుమాలి సత్యనారాయణ, వైస్ ప్రెసిడెంట్ గిరిజాల చక్రధర్, ట్రెజరర్ పారాది రమణ మరియు కమిటీ సభ్యులు పాల్గొనడం జరిగినది.

# కోళ్ల రాంప్రసాద్ ఆధ్వర్యంలో 100 కుటుంబాలు తెదేపాలో చేరికలు



లక్కవరపుకోట, మార్చి 27, మేజర్‌న్యూస్: వేపాడ మండలం, పి.కె.ఆర్.పురం గ్రామం మాజీ సర్పంచ్ ముమ్ములూరి రామచంద్రుడు, మంగయ్యమ్మ సారథ్యంలో లక్కవరపుకోటలో శృంగవరపుకోట నియోజవర్గం ఉమ్మడి అభ్యర్థి కోళ్ల లలిత కుమారి నివాసం వద్ద బుధవారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పల రాంప్రసాద్ సమక్షంలో వేపాడ మండలం, పెద్ద కృష్ణరాజపురం గ్రామానికి చెందిన వైస్సార్సీపీ మాజీ సర్పంచులు ముమ్ములూరి రామచంద్రుడు, మమ్ములూరి మంగయ్యమ్మ వారి అనుచరవర్గం నుండి 100 కుటుంబాలు టీడీపీ లో చేరారు వీరికి రాంప్రసాద్ టీడీపీ కండువాలు కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు పార్టీలో అవగడ్డ మల్లునాయుడు, నెక్కల అప్పలనాయుడు, ముమ్ములూరి ఈశ్వరరావు, సింగంపల్లి ఈశ్వరరావు, ముమ్ములూరి వెంకట్రావు, కిలపర్తి రామారావు, గదబవలస కోటి, గదబవలస శ్రీదేవి, ముమ్ములూరి కిరణ్, ఎడ్ల కృష్ణ, అవగడ్డ రవి, ముమ్ములూరి వెంకట్రావు (రామ్మూర్తి), అవగడ్డ జగ్గీ, అవగడ్డ త్రినాధ్, సన్యాసినాయుడు, రంధి జగన్నాథం, ముమ్ములూరి అర్జున్ దాస్, ముమ్ములూరి నాయుడు (సత్యా), నెక్కల చిన్న అప్పలనాయుడు, భూమిరెడ్డి శ్రీరామ్, చలుమూరి వెంకటరావు (ధోని) వారి యొక్క కుటుంబాలు మొత్తం తెలుగుదేశం పార్టీలోకి చేరారు.ఎన్నికల వేడి కొన సాగుతున్న వేల ఈ చేరికలు టీడీపీ కి కొత్త ఉత్సాహాన్ని తెచ్చింది అని ప్రజల్లో టీడీపీ పార్టీ పట్ల విశ్వాసంన్ని పెరుగుతుంది అనేదానికి ఇదొక ఉదాహరణగా కోళ్ల రాంప్రసాద్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వేపాడ మండలం పార్టీ ప్రధాన కార్యదర్శి కొట్యాడ రమణమూర్తి, ఉపాధ్యక్షులు పోతల వెంకటరమణ, మాజీ ఎంపీపీ, టీడీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ ఉపాధ్యక్షురాలు దాసరి లక్ష్మి, వీరనారాయణం మాజీ ఎంపీటీసీ బొజంకి గోవింద, నీలకంఠరాజపురం మాజీ ఎంపీటీసీ వేచలపు జగ్గుబాబు, అరిగిపాలెం మాజీ సర్పంచ్ దుల్ల వెంకటరమణ, వావిలపాడు మాజీ సర్పంచ్ గుంటపల్లి దేముడునాయుడు, నల్లబిల్లి మాజీ సర్పంచ్ బోజంకి మహేశ్వరరావు, వీలుపర్తి గోకేడ నాగ భూషణం, కొండగంగుపూడి మాజీ సర్పంచ్ చల్లా వెంకటరావు, రామస్వామిపేట కృష్ణస్వామి, సింగరాయి మాజీ సర్పంచ్ నిరుజోగి అమ్మతల్లినాయుడు, జగ్గయ్యపేట నిరుజోగి ముత్యాలనాయుడు, గుడివాడ కృష్ణ కుమార్, సోంపురం గొర్రుపోటు రాము, గొర్రుపోటు ప్రసాద్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత తదితరులు పాల్గొన్నారు.

## నియమావలి ప్రకారమే అందరు

# అభివృద్ధి పనులు చేపట్టాలి

### సర్వసభ్య సమావేశంలో సూచన

లక్కవరపుకోట, మార్చి 27, మేజర్‌న్యూస్: మండలం లో ఎన్నికల కోడ్ అమలు ఉన్నందున అనుమతి వున్నా అభివృద్ధి పనులు మాత్రమే చేపట్టాలి అని ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు అన్నారు. బుధవారం ఎల్ కోట మండల కేంద్రం లో ఎల్ కోట మండల సర్వసభ్య సమేవేశం ఎంపీపీ అద్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ రూపేష్ మండల ప్రగతిని వివ రించగా సమావేశం లో పాల్గొన్న సభ్యులు అడిగిన ప్రశ్నలకు అధికారులు సమాధానం చెప్పారు అలాగే ఈ సమావేశానికి సర్పంచ్ లు ఎంపీటీసీలు అధిక శాతం డుమ్మాకొట్టారు ఎన్నికల కోడ్ ముందు మంజూరు మాత్రమే చెయ్యాలి అని సబ్యులకు అధికారులకు ఎంపీడీఓ ఎంపీపీలు సూచించారు.

# విద్యార్థుల విద్య పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోండి

### ఎంఈఓ ప్రసాదరావు

వంగర, మార్చి 27, మేజర్‌న్యూస్: విద్యార్థుల విద్యాభ్యాసాన్ని మరింత చక్కగా బోధించి, విద్యార్థులను ఉన్నత శిఖరాలకు తీర్చిదిద్దాలని రేగిడి మండలం ఎంఈఓ ప్రసాద్ రావు ఉపాధ్యాయులకు సూచించారు. విశాఖప ట్నం ఆర్ జె డి ఆదేశాల మేరకు వంగర మండలం మెట్ట మగ్గూరు ఏ ఈ ఎస్ పాఠశాలను సందర్శించారు. పాఠశాల విద్యార్థుల విద్యాభ్యాసం పై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు మరింత మెరుగైన విద్యను అందించాలని తెలిపారు. అనంతరం విద్యార్థులకు వండి పెడుతున్న వంటలను పరిశీలించారు. పాఠశాల హెచ్ఎం నల్ల జగన్మోహన్రావు, టీచర్



సుదర్శన్ రావుకు పిల్లల విద్యా భాష్యం కొన్ని సూచనలు సలహాలు ఇచ్చారు.

# ప్రత్యేక అవసరాల విద్యార్థులకు ఉచిత ఉపకారణముల నిర్ధారణ శిబిరం



**నరసన్నపేట, మార్చి 27, మేజర్‌న్యూస్:** ప్రత్యేక అవసరముల గల పిల్లలకు ఉచిత ఉపకరణాల నిర్ధారణశిభిరాన్ని నరసన్నపేట మండల భవిత కేంద్రం వద్ద బుధవారం నిర్వహించారు. నరసన్నపేట, పోలాకి, జలుమూరు, సారవకోట, కోటబొమ్మాలి మండలాలకు చెందిన ప్రత్యేక అవసరము గల విద్యార్థులను నిపుణులైన వైద్యులు డాక్టర్ బి రాజేంద్రప్రసాద్ (ఫిజియోథెరపిస్ట్), రెడ్డి భార్గవ్ (జనరల్ ఫిజీషియన్), డాక్టర్ నీల మేరీ ఇందిర, వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ వైద్య పరీక్షలు ద్వారా విద్యార్థులకు అవసరమైన ఉపకరణాలను గుర్తించి, వాటి ద్వారా ప్రత్యేక తర్ఫీదునందించి ప్రత్యేక అవసరాలు గల పిల్లలు వారి పనులు వారు నిర్వహించేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు , ఆ ఉపకరణాలను సమగ్ర సర్వ శిక్ష అభియాన్ ద్వారా ఉచితంగా అందించే ఏర్పాట్లను చేస్తున్నట్లు ఎస్ ఎస్ ఏ, ఏ ఎం ఓ,జి. లక్ష్మీనారాయణ తెలియజేశారు . ఈ కార్యక్రమంలో పాల్గొన్న నరసన్నపేట రెండవ మండల విద్యాశాఖ అధికారి పేడాడ దాలినాయుడు మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులు ఈ సదావకాశాన్ని వినియోగించుకోవాలని, ప్రత్యేక అవసరము గల పిల్లలకు భవిత కేంద్రం ద్వారా అందుతున్న సదుపాయాలను వినియోగించుకోవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

# డిసిసి ప్రధాన కార్యదర్శి మధు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు



**నరసన్నపేట, మార్చి 27, మేజర్‌న్యూస్:** నరసన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్, డిసిసిబి ప్రధాన కార్యదర్శి దుప్పట్ల మధుసూదనరావు ఆధ్వర్యంలో జలుమూరు మండలానికి చెందిన ఇరు కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నాయి. స్వాతంత్ర ఉద్యమంలో అనేక త్యాగాల ఫలితముగా భారతదేశ పునర్నిర్మాణానికి కృషిచేసిన కాంగ్రెస్ పార్టీ అనేక పరిణామాల క్రమంలో దేశాన్ని రాష్ట్రాన్ని అభివృద్ధి మార్గంలో నడుపుతూ ముందుకు సాగిందని ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన అందిస్తూ దేశ సర్వతో ముఖ అభివృద్ధికి ఎంతో కృషి చేసిందని, జవహర్లాల్ నెహ్రూ ఇందిరా గాంధీ రాజీవ్ గాంధీ లాంటి దేశ నాయకులను అందించి దేశ ఔన్నత్యాన్ని చాటిందని, రాష్ట్రంలో పేద వర్గాలకు అనుకూల పాలన అందిస్తూ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కాంక్షిస్తూ వ్యవసాయ వాణిజ్య పారిశ్రామిక రంగాలకు ప్రాధాన్యతనిస్తూ తనదైన శైలిలో పాలన అందించిన కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపి సురక్షిత సుస్థిర పాలనందించేందుకు అవకాశం కల్పించవలసిందిగా నియోజకవర్గ ప్రజలకు విజ్ఞప్తి చేసిన డిసిసి ప్రధాన కార్యదర్శి దుప్పట్ల మధుసూదనరావు. ఈ కార్యక్రమంలో నరసన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# వైకాపా అధికారంలోకి వస్తేనే పేదలకు న్యాయం

## ఇంటింటి ప్రచార కార్యక్రమంలో వైకాపా అభ్యర్థి బడ్డుకొండ వెల్లడి



**పూసపాటిరేగ, మార్చి 27, మేజర్‌న్యూస్:** పెత్తందారీ వ్యవస్థ పోయి పేదల సంక్షేమ రాజ్యం రావాలంటే వైకాపా ప్రభుత్వాన్నే గెలిపించాలని నెల్లిమర్ల వైకాపా అభ్యర్థి, ఎమ్మెల్యే బొడ్డు కొండ అప్పలనాయుడు అన్నారు. ఇంటింటి ప్రచార కార్యక్రమంలో భాగంగా మండలంలోని కని మెట్ట, గుండపరెడ్డి పాలెం, కందివలస గ్రామాల్లో ఎమ్మెల్యే బడ్డుకొండ ఎమ్మెల్సీ సురేష్ బాబు, వైకాపా సీనియర్ నేత కందుల రఘుబాబు, నియోజకవర్గ పరిశీలకులు నెక్కల నాయుడు బాబులతో కలిసి ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ప్రచారానికి విచ్చేసిన బొడ్డు కొండకు మహిళలు భారీ ఎత్తున హారతులు పట్టి విజయ తిలకాన్ని దిద్దారు. ఈ సందర్భంగా బడ్డుకొండ జగన్ ప్రభుత్వంలో అందించిన సంక్షేమ పథకాలు, తాను గ్రామాల అభివృద్ధికి చేసిన అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని ఓటును ఫ్యాను గుర్తుపై వేసి గెలిపించాలని ఈ సందర్భంగా ఓటర్లను అభ్యర్థించారు. బడ్డుకొండ నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో ఎంపీపీ మహంతి కళ్యాణి, వైకాపా మండల అధ్యక్షులు పతివాడ అప్పలనాయుడు, జేసీఎస్ మండల కన్వీనర్ మహంతి శ్రీనివాసరావు, జడ్పిటిసి ప్రతినిధి మహంతి జనార్ధన రావు, వైస్ ఎంపీపీలు రమేష్, చంటి రాజు, నాయకులు పుప్పాల లక్ష్మీనారాయణ, త్రినాధరావు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారు హుండీలు లెక్కింపు

## 25 రోజులకుగాను ఆదాయం రూ 8,67,951/-లు



**మక్కువ, మార్చి 27, మేజర్‌న్యూస్:** పార్వతీపురం మన్యం జిల్లా మక్కువ మండలంలోగల శంబర గ్రామంలో ఎన్నో ఏళ్ళ చరిత్ర కలిగి పూజలందుకుంటున్న ప్రముఖ ఇలవేల్పు శ్రీ శంబర పోలమాంబ అమ్మవారి ఆలయ హుండీలను బుధవారం అనగా 27/3/2024 న చదురుగుడి, వనం గుడి హుండీలను లెక్కించగా చదురు గుడి ఆలయం నందు రూ 6,43,945/-లు ,వనంగుడి నందు రూ 2,24,004/- లు కలిపి మొత్తం రూ 8,67,951/-లు ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈఓ వివియస్ నారాయణ తెలిపేరు. ఇందులో భాగంగా వెండి 158 గ్రాములు, బంగారం 3 గ్రాములు వచ్చిందన్నారు. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంనకు పార్వతీపురం మన్యం జిల్లా దేవాదాయ శాఖ అధికారి, జాతర ప్రత్యేక అధికారి అయిన డివివి ప్రసాదరావు, యంపిటిసి తీళ్ల పోలినాయుడు, పూడి దాలినాయుడు, పోలీస్ సిబ్బంది, శంబర విఆర్ఓ అన్నయ్యలు, పెద్దలు, రివ్నాయులు, అఖ్యాన నర్సింగరావు, సేవకులు ఆలయ ఆశాదీలు పాల్గొన్నారు.

# శ్రీకాకుళం ఆర్ట్స్ కాలేజీలో నేడు జాబ్ మేళా




**శ్రీకాకుళం, మార్చి 27, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం ప్రభుత్వ పురుషుల కళాశాలలో ఈనెల 28వ తారీఖున గురువారం జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ పి. సురేఖ తెలిపారు.జవహర్ నాలెడ్జ్ సెంటర్, కెమిస్ట్రీ, నోడల్ రిసోర్ సెంటర్ సంయుక్తంగా ఈ జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు, కెమిస్ట్రీలో పీజీ చేసిన 27 ఏళ్ల లోపు వయస్సు ఉన్న నిరుద్యోగులు అర్హులని కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు.

# ఓటు వినియోగం పై అవగాహన



**బాడంగి, మార్చి 27, మేజర్‌న్యూస్:** మండలంలోని వాడాడ, పాల్తేరు గ్రామాల్లో బుధవారం 18 ఏల్లునిండినవారందరికి ఓటు హక్కు వినియోగంపై అవగాహన సదస్సు ను తహశీల్దార్ రాజారావు ఎంపీడీవో ఆంజనేయులు ఆధ్వర్యంలో ఆయా గ్రామ ప్రజల కు కల్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటు హక్కు రాజ్యాంగం కల్పించిన హక్కు అని దాన్ని అర్హులైన వారంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఓటు ను ఏవిధంగా వేయాలో నమూనా ద్వారా అవగాహన కలిగించడం జరిగింది అని తెలిపారు.

## చేయూత సంస్థకి వేసవి తరగతుల నిర్వహానకు

# మెటీరియల్ అందజేసిన ఎస్ ఐ రమేష్

**లక్కవరపుకోట, మార్చి 27, మేజర్‌న్యూస్:** మండలం లోని ఎల్ కోట తలారీ గ్రామ కేంద్రంగా పని చేస్తున్న చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ ఆద్వర్యం లో నిర్వహించ బోయే ఉచిత వేసవి తరగతుల నిర్వహణకు విద్యార్థులకు అవసరమైన పుస్తకాలూ టీచింగ్ బోర్డు పాలి టెక్నిక్ ఎంట్రన్సు బుక్స్ అలాగే చేయూత చిల్డ్రన్ పార్క్ కి అవసరమైన ఆటవస్తువులను ఇదే గ్రామానికి చెంది ప్రస్తుతం పెందుర్తి లో సబ్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న గుమ్మడి రమేష్ బుధవారం అందజేశారు అని సంస్థ కార్యదర్శి గుమ్మడి శ్రీనివాసరావు తెలిపారు ఈ కార్యక్రమం లో చేయూత సంస్థ సభ్యులు విద్యాదులు పాల్గొన్నారు.

# కలమట వద్దకు చంద్రబాబు దూత

**కొత్తూరు, మార్చి 27, మేజర్‌న్యూస్:** పాతపట్నం నియోజకవర్గం తెలుగుదేశం టిక్కెట్ ఆశించి భంగ పడిన మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణ మూర్తి వద్దకు పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు పంపిన దూత శ్రీనివాసరెడ్డి మాతల వచ్చి చర్చలు జరిపినట్లు విశ్వాసనీ యంగా తెలిసింది. ఇటీవల టిక్కెట్ ఎంపికలో చోటు చేసుకొన్నరాజకీయ పరిణామాల పై వీరిద్దరు మధ్య సుమారు రెండు గంటల కాలం సంప్రదిం పులు జరిగినట్లుసమాచారం గత నాలుగున్నర సంవత్సరాలు అధిష్టానం సిఫార్స్ ల మేరకు పలు కార్యక్రమాలు చేపట్టి పార్టీ అభివృద్ధి కృషి చేస్తే పార్టీ ఇచ్చిన గౌరవం ఇదేనా అంటూ పరిశీలకుని వద్ద ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమా చారం. తనకు టిక్కెట్ ఇస్తామని చివరకు పార్టీ మోసం చేసిందని, తనతో ఏమాత్రం చెప్పకుండా వేరే వ్యక్తికీ టిక్కెట్ ఇచ్చి పార్టీ తనకు అవమానం పరిచిందని కలమట ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది.ఇద్దరు మధ్య జరిగిన చర్చల్లో ఎటువంటి హామీని పార్టీ పరిశీలకులు ఇవ్వలేదని సమాచారం. ఇద్దరు మధ్య జరిగిన చర్చలు విషయం చంద్రబాబు దృష్టికి తీసుకొని వెళ్తానన్న సమాచారం. మీతో పార్టీ అధిష్టానం పెద్దలు చర్చించాలని భావిస్తున్నారని, మీరు పార్టీ కేంద్ర కార్యాలయం కు రావాలని చంద్రబాబు పంపిన దూత అన్నట్లు తెలిసింది.పార్టీ టిక్కెట్ రాలేదన్న తీవ్ర ఆగ్రహం తో ఉన్న మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణ పార్టీ పెద్దలు నిర్ధిష్ట హామీ ఇస్తే తప్ప చర్చలకు వెళ్ళేది లేదని విశ్వాసనీయ వర్గాల సమాచారం.

## డిప్యూటీ సీఎం సమక్షంలో వైసీపీలో చేరిన టిడిపి మాజీ ఉపసర్పంచ్



దేవరాపల్లి,మార్చి 27 మేజర్‌న్యూస్:ముండలంలోని ముషిడిపల్లి గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు మాజీ ఉపసర్పంచ్ మతాల సూరిబాబు వైసీపీలో చేరారు. సూరిబాబుకి తారువ గ్రామంలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి (జిల్లా వైసీపీ ఎంపీ అభ్యర్థి) బూడి ముత్యాలనాయుడు సమక్షంలో సర్పంచ్ మతాల మధు సూర్య రావు ఎంపీటీసీ బొడ్డ అప్పారావు అధ్వర్యంలో వైసిపి కండువా వేసి పార్టీలో ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బూరె బాబురావు ఉన్నారు.

## 27వ వార్డు వైసీపీ నాయకులు జనసేనలో చేరిక



విశాఖపట్నం మార్చి 27 మేజర్‌న్యూస్: దక్షిణ నియోజకవర్గం 27వ వార్డు వైయస్సార్సీపి సీనియర్ నాయకులు పాలికల పెద్దరాజు గుడ్ల ఈశ్వర్ రెడ్డి బుధవారం దక్షిణ నియోజకవర్గం జనసేన ఉమ్మడి అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్ ఆధ్వర్యంలో తమ కార్యకర్తలతో జనసేన పార్టీలో చేరి కండువా కప్పుకున్నారు ఈ సందర్భంగా వంశీకృష్ణ మాట్లాడుతూ దక్షిణ నియోజకవర్గ జనసేన ఉమ్మడి అభ్యర్థిగా గెలిపించమని కోరారు. భవిష్యత్తులో అందరికీ అండగా ఉంటానని తెలియజేశారు. 27వ వార్డు వైఎస్ఆర్సిపి నాయకులు పాలికల పెదరాజు, గుడ్ల ఈశ్వర్ రెడ్డి మాట్లాడుతూ వార్డులో జనసేన పార్టీని బలోపేతం చేసి వంశీకృష్ణ గెలుపు కోసం కృషి చేస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో 27వ జనసేన అధ్యక్షుడు గుండు సురేష్ బాబు (చంటి )మంగరాజు,రమేష్, సూర్య ప్రకాష్, గంగిరెడ్ల రాజకుమార్ ( రాజేష్), సతీష్, నేబర్తి రాజు, బర్నాల సుధీర్, రమేష్, మధు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## 32వ వార్డులో వంశీకృష్ణ ఎన్నికల ప్రచారం



(సూర్యప్రతినిధి - విశాఖపట్నం)

విశాఖ దక్షిణ నియోజకవర్గం పరిధిలోని 32 వార్డు, గోకుల్ థియేటర్ పరిసర ప్రాంతాల్లో టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థి వంశీకృష్ణ బుధవారం ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు. అట్టహాసంగా జరిగిన ఎన్నికల ప్రచారంలో వాటర్ లో నేరుగా కలిసి, తనకి ఓటు వేయాలంటూ వంశీకృష్ణ అభ్యర్థించారు. ఈ ప్రచార కార్యక్రమంలో టిడిపి పార్లమెంటరీ జిల్లా అధ్యక్షులు గండి బాబ్జి పెసలు పాల్గొన్నారు.

## డి ఆర్ హెచ్ పి దాఖలు చేసిన పీ ఎన్ గాడ్గిల్ జ్యువెలర్స్ లిమిటెడ్

విశాఖపట్నం మార్చి 27 మేజర్‌న్యూస్: భారతదేశంలో బీ ఐ ఎస్ నమోదిత అవుట్‌లెట్‌లకు అతిపెద్ద మార్కెట్ అయిన జనవరి, 2024 నాటికి దుకాణాల సంఖ్య పరంగా మహారాష్ట్రలోని ప్రముఖ వ్యవస్థీకృత జ్యువెలరీ ప్లేయర్‌లలో రెండవ అతిపెద్ద పీఎన్ గాడ్గిల్ జ్యువెలర్స్ లిమిటెడ్, దాని డ్రాఫ్ట్ రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్‌ను దాఖలు చేసింది. ("డి ఆర్ హెచ్ పి")మార్కెట్ రెగ్యులేటర్ సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా ("సెబీ) వద్ద దాఖలు చేసింది. కంపెనీ యొక్క ప్రారంభ పబ్లిక్ సమర్పణలో రూ. 10 ముఖ విలువ కలిగిన ఈక్విటీ షేర్ల యొక్క తాజా ఇష్యూ రూ. 8,500 మిలియన్ల వరకు మరియు రూ. 10 ముఖ విలువ కలిగిన ఈక్విటీ షేర్ల విక్రయానికి ఆఫర్‌ను కలిపి రూ. 2,500 మిలియన్ల వరకు ఉంటుంది. మొత్తం ఆఫర్ పరిమాణం రూ. 10 ముఖ విలువ కలిగిన ఈక్విటీ షేర్లను కలిపి రూ. 11,000 మిలియన్ల వరకు ఉంటుంది. ఐ పీ ఓ ద్వారా సేకరించిన నిధులను మహారాష్ట్రలో 12 కొత్త స్టోర్‌ల ఏర్పాటుకు, కంపెనీ పొందే కొన్ని రుణాలను పూర్తిగా లేదా పాక్షికంగా తిరిగి చెల్లించడం లేదా ముందస్తు చెల్లింపు కోసం ఖర్చు చేయడం కోసం ఉపయోగించాలని ప్రతిపాదించబడిందిబీ పీ ఎన్ గాడ్గిల్ జ్యువెలర్స్ లిమిటెడ్, జనవరి, 2024 నాటికి దుకాణాల సంఖ్య పరంగా మహారాష్ట్రలోని ప్రముఖ వ్యవస్థీకృత జ్యువెలరీ ప్లేయర్‌లలో రెండవ అతిపెద్దది,

# వైవి సుబ్బారెడ్డితో మోగిన దక్షిణంలో ఎన్నికల ప్రచారం

### విజయోత్సవ ర్యాలీగా సాగిన వాసుపల్లి ప్రచార యాత్ర

విశాఖపట్నం, మార్చి 27 మేజర్‌న్యూస్:దక్షిణంలో వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా వాసుపల్లి గణేష్ కుమార్ ప్రచార శంఖం ను పెద్దలు వై వి సుబ్బారెడ్డి పూరించారు. ఆనవాయితీగా 35వ వార్డు పూర్ణ మార్కెట్ కనకదుర్గమ్మ ఆలయంలో విశాఖ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ, ఉత్తరాంధ్ర సమన్వయకర్త, రాజ్యసభ సభ్యుడు వై వి సుబ్బారెడ్డి చేతుల మీదుగా పూజలు చేసి ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ తన ప్రచారాన్ని ఆరంభించారు. 35 వ వార్డులో రథసారదులుగా వార్డు అధ్యక్షుడు ఆలుపున కనక రెడ్డి, సీనియర్ నాయకులు ఆది విష్ణు రెడ్డి, వాసర్ల సుబ్రహ్మణ్యం సమక్షంలో కొబ్బరికాయ కొట్టి ప్రచార రథాన్ని కదిలించారు. ముందుగా వైవి సుబ్బారెడ్డి ప్రసంగిస్తూ చంద్రబాబు పవన్ కళ్యాణ్ బిజెపి పార్టీతో కలిసి కూటమి పేరుతో వైసిపి పై దాడి చేయడానికి వస్తున్నారన్నారు. రాష్ట్రాన్ని నాశనం చేసే పార్టీతో జత కట్టిన కూటమికి ప్రజల ఓటుతో బుద్ది చెప్పాలన్నారు.దక్షిణంలో ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ ను అఖండ మెజార్టీతో గెలిపించుకోవాలని, అలానే విశాఖ ఎంపీ అభ్యర్థిగా బొత్స ఝాన్సీని గెలిపించుకునేందుకు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి జగనన్న ప్రభుత్వాన్ని బలపరచాలని కోరారు. ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ దక్షిణంలో మునుపెన్నడూ లేని అభివృద్ధి జరిగిందన్నారు. 175 నియోజకవర్గాల్లో దక్షిణ నియోజకవర్గాన్ని మొదటి స్థానంలో ఉంచాలన్నారు. ఇక్కడ దుర్గమ్మ వారి ఆశీస్సులతో రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచానని మళ్లీ అమ్మవారి ఆశీస్సులు ప్రజలు దీవెనలతో జగనన్న రెండోసారి ముఖ్యమంత్రిగా తాను ఎమ్మెల్యేగా మళ్లీ కచ్చితంగా గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు.ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ మాట్లాడుతూ డైనమిక్ లీడర్ వాసుపల్లి గణేష్ కుమార్ చేస్తున్న సేవలు, జగనన్న అందించిన



సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల్ని వివరించారు. విజయోత్సవ ర్యాలీగా సాగిన ప్రచార యాత్రలో ప్రజలు ఎక్కడికక్కడ హారతులు పడుతూ పూల వర్షం కురిపించారు. ఇక దక్షిణ వైసీపీ శ్రేణులు ఆనంద హేళతో నృత్యాలు చేసి వాసుపల్లి ప్రచార యాత్రకు వన్నె తెచ్చారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, వైసిపి జిల్లా అధ్యక్షుడు కోలా గురువులు, రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ సెల్ చైర్మన్ జాన్ వెస్లీ,గ్రంథాలయ చైర్మన్ కొండ రాజీవ్ గాంధీ, నియోజకవర్గ పరిశీలకులు ద్రోణం రాజు శ్రీ వాత్సవ్, వైసీపీ సీనియర్ నాయకులు డాక్టర్ జహీర్ అహ్మద్, గరికిన గౌరీ, కొల్లి సింహాచలం, కార్పొరేటర్లు తోట పద్మావతి, కోడిగుడ్ల శ్రీధర్ పూర్ణిమ, చెన్నా జానకిరామ్, మాసిపోగు మేరీ జోన్స్, కోడూరు అప్పల రత్నం, భారీ సంఖ్యలో దక్షిణ నియోజకవర్గ వైసిపి శ్రేణులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జయహో ఆడారి ఆనంద్ కుమార్

విశాఖపట్నం మార్చి 27 మేజర్‌న్యూస్: ఎన్నికల ప్రచారంలో భాగంగా 60 వ వార్డులో వార్డ్ కార్పొరేటర్ పివి సురేష్ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం విశాఖ వైఎస్ఆర్సిపి పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్ , ఎలమంచిలి మున్సిపల్ చైర్మన్ శ్రీమతి పిల్ల రమకుమారి లు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ మేరకు స్థానికంగా ఉన్న ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీహరిపురం రెండు గుల్ల ప్రాంతం నుంచి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ముందుగా ఆనంద్ కుమార్కు, రమా కుమారికి వైఎస్ఆర్సిపి కార్యకర్తలు, అభిమానులు భారీ గజమాలను వేసి సత్కరించి స్వాగతం పలికారు. జై ఆడారి ఆనంద్ కుమార్ అనే నినాదాలతో వార్డు పరిధిలో పర్యటించిన ప్రాంతాలన్నీ మార్మోగిపోయాయి. ఏ గడపకు వెళ్లిన అదే ఆదరణ చూపించి వచ్చే ఎన్నికల్లో విజయం మీదే అని దీవించారు. అనంతరం వీరు ప్రచారంలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకుని ఆ సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చారు. నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని చూసే మీరు ఓటు వేయాల లేదన్నది మీరే నిర్ణయించుకోవాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా వీరు ప్రతి ఒక్కరికి కరపత్రాలు పంచి వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను... వైయస్ జగన్మోహన్ రెడ్డి మరల ముఖ్యమంత్రిగా ఎందుకు రావాలా అన్న విషయాన్ని



ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి పశ్చిమ నియోజకవర్గం కో అబ్జర్వర్ పీలా ఉమా రాణి , క్లస్టర్ ప్రెసిడెంట్ అంగ రాంప్రసాద్, అధ్యక్షులు హరీష్, ఇన్చార్జి జీవీఎల్ నరేష్, కనకమహాలక్ష్మి దేవస్థానం ధర్మకర్త మండలి మాజీ సభ్యురాలు మల్ల ధనలత, కొల్లి నూక రెడ్డి, గులిగిందల కృష్ణ, నియోజకవర్గ పరిధిలోని కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు, ఇన్చార్జులు ,మండల పార్టీ అధ్యక్షులు, జెసిఎస్ కన్వీనర్లు, సచివాలయ కన్వీనర్లు పార్టీ సీనియర్ నాయకులు ,ఆర్పీలు, వైఎస్ఆర్సిపి కార్యకర్తలు, వైఎస్ఆర్సిపి కుటుంబ సభ్యులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆంధ్ర ప్రదేశ్‌కు మరో ఇందిరమ్మ నేటి షర్మిళమ్మ

### రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి ఐ.ఆర్.గంగాధర్

అనకాపల్లి, మార్చి 27, మేజర్ న్యూస్: ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రజలు ఇందిరమ్మలో చూసిన ఉక్కు సంకల్పాన్ని నేడు షర్మిళమ్మలోచూస్తున్నారని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి ఐ.ఆర్.గంగాధర్ అన్నారు. పట్టణంలోని బుధవారం స్థానిక విలేఖరులతో మాట్లాడారు. షర్మిళమ్మ పోరాట పటిమ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా తేవడం తథ్యంమని అన్నారు. వచ్చే ఎన్నికల్లో ఆంధ్ర ప్రదేశ్ ప్రజలు విజ్ఞతతో ఓటు వేయాలని కోరారు. స్పష్టమైన హామీలను ఈ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిందని అన్నారు. అందరికీ న్యాయం చేయడమే రాహుల్ గాంధీ లక్ష్యమని, ప్రతి పేద కుటుంబానికి మహాలక్ష్మి పథకం ద్వారా 5సంవత్సరాల్లో 5 లక్షల రూపాయలు ఆర్థిక లబ్ది చేకూరే అవకాశం ఈ పథకంలో ఉందని అన్నారు. ప్రత్యేక హోదా రాష్ట్రానికి వస్తే పరిశ్రమలు వాటంతట అవే వస్తాయని, రాష్ట్రంలో నిరుద్యోగాన్ని యుద్ధ ప్రాతిపదికన పారద్రోలడానికి ప్రత్యేక హోదా రావలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని గంగాధర్ అన్నారు. గత పదేళ్ళుగా సంజీవిని లాంటి ప్రత్యేక హోదా అంశాన్ని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి అందకుండా బీజేపి తో కలసి టిడిపి, వైసిపిలు అన్యాయం చేశాయని ఆరోపించారు. బిజెపికి దేవుడి పేరుతో రాజకీయాలు చేయటం తప్పా, దేశానికి, దేశ ప్రజలకు ఒరిగింది ఏమి లేదని గంగాధర్ ఎద్దేవ చేసారు. తన కార్పొరేట్ స్నేహితులకు దేశ సంపదను దోచిపెట్టేశారని



విమర్శించారు. ఎలెక్టోరల్ బాండ్ల స్కాం ద్వారా బిజెపి యెక్క దోపిడి దేశ ప్రజలకు మరొమారు తెలిసిపోయిందని అన్నారు. నేడు రాష్ట్రంలో బీజేపీ అంటే బాబు(బి) జగన్(జే) పవన్(పి) అనేది ఆంధ్ర ప్రదేశ్ ప్రజలకు అర్థం అయ్యిందని అన్నారు. ఈ ముగ్గురిలో ఓటు ఎవరికి వేసినా ఆ ఓటు బీజేపి ఖాతాలోనే పడుతుందని అన్నారు. ఈ ముగ్గురు మోడీతో కలిసి దుష్ట చతుష్టయంగా మారారని విమర్శించారు. ఈ ముగ్గురు మతతత్వ బీజేపితో కలసి నీతిమాలిన రాజకీయాలకు తెగబడ్డారని ఘాటుగా విమర్శించారు. బీజేపితో పొత్తుకు దిగి చంద్రబాబు సెల్ఫ్ గోల్ చేసుకొన్నాడని, రానున్న ఎన్నికల్లో జగన్ రన్నౌట్ కాబోతున్నాడని, అవేశం స్టార్ పవన్ ఎన్నికల తర్వాత బీజేపీలో కలిసిపోతారని ఈ సందర్భంగా జోస్యం చెప్పారు. గతంలో టిడిపి, వైసిపిలకు అవకాశము ఇవ్వడం ద్వారానే రాష్ట్ర భవిష్యత్తు నాశనం అయ్యిందని, మరోమారు వీళ్ళను నమ్ముకొని ఓటేస్తే రాష్ట్రాన్ని శ్రీలంకలా దివాళా తీయిస్తారని అన్నారు.రాష్ట్ర, దేశ భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాలని రాష్ట్ర ప్రజలకు గంగాధర్ విజ్ఞప్తి చేసారు

# ఘనంగా సుబ్రమణ్యస్వామి కల్యాణం



**వంగర, మార్చి 27, మేజర్‌న్యూస్:** వంగర మండలంలోని అరసాడ ఆలయం లో సుబ్రహ్మణ్య స్వామి కల్యాణం ఎంతో ఘనంగా నిర్వహించారు. బుధవారం నాడు ఉదయం 10గంటలకు మొదలు పెట్టి ఈ కళ్యాణమహోత్సవం మధ్యాహ్నం ఒంటి గంటవరకూ ఎంతో భక్తి శ్రద్ధలతో వేద పండితులు రాజు, శ్రీవల్లీ, దేవసేనా సమేత సుబ్రహ్మ ణ్యేశ్వర స్వామివారి దివ్య కల్యాణం కన్నుల పండువగా జరిపించారు. అంగరంగ వైభవంగా సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కల్యాణ మహోత్సవం జరిగిందని ఆలయ అర్చకులు పేర్కొన్నారు. స్వామి వారి కల్యాణాన్ని వీక్షించడానికి వేలాది మంది భక్తులు తరలి వచ్చారు. వేద పండితులు, మంత్రోచ్చారణలతో వైభవంగా స్వామి వారి కల్యాణాన్ని నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు రాజు అధ్వర్యంలో ఆలయ అర్చకులు కల్యాణ వేడుక నిర్వహించారు. అర్చకులు వేదమంత్రోచ్చరణలు, భక్తుల జయజయధ్వానాల మధ్య స్వామివారి కల్యాణం కన్నుల పండువగా జరిగింది. ఈ కార్యక్రమం లో జీ.కే నాయుడు, పద్మ, గాయత్రి నాయుడు, గౌరీ, మనోహర్ చక్రి తదితరులు ద్వారా జరిపించారు.

# క్షణికావేశంలో మహిళా మృతి

**సంతబొమ్మాళి, మార్చి 27, మేజర్‌న్యూస్:** మండలంలో మలగాం పంచాయతీ మలగాం గ్రామంలో నివసిస్తున్న బుచ్చ గాయత్రి 22సం వత్సరాల వివాహిత బుధవారం ఆత్మహత్య చేసుకుని మృతి చెందింది. భర్త (రామన్న) రామారావు, ఒక పాప ఉన్నారు.భార్యాభర్తలు మధ్య వాదోప వాదాలుజరిగి క్షణికావేశంలో ఉరివేసుకుని చనిపోయింది అని స్థానికులు, పోలీసులు తెలిపారు. దీంతో సంతబొమ్మాళి ఎస్ఐ సిద్ధార్థ కుమార్ సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## ఉమ్మడి పార్టీల సమావేశంలో పైలా ప్రసాదరావు



**మాడుగుల, మార్చి 27, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీల ఉమ్మడి ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్ సోదరుడు సీఎం రాజేష్ అధ్యక్షతన పార్లమెంట్ పరిధిలో అసెంబ్లీ నియోజకవర్గాల నాయకులతో జరిగిన సమావేశంలో మాడుగుల నియోజకవర్గం నాయకులతో కలిసి మాడుగుల నియోజకవర్గం తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థి పైలా ప్రసాదరావు హాజరై పలు అంశాలపై మాట్లాడారు.

# ఆలయ నిర్మాణానికి 10వేల విరాళం



**మాడుగుల, మార్చి 27, మేజర్‌న్యూస్:** మాడుగుల మండలం తాటిపర్తి పంచాయతీ శ్రీరామాంజనేయస్వామి ఆలయ నిర్మానికి తాటిపర్తి గ్రామం నుండి ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు మాడుగుల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు పైలా ప్రసాదరావును సహాయం చేయమని కోరారు. దీనిపై ఆయన స్పందిస్తూ 10వేల రూపాయలు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ప్రసాద్‌ను వారిలో కాశీపురం బూత్ ఇంచార్జి అల్లంగి శంకరరావు, చలుగు ప్రసాద్, చలుగు లక్ష్మి గడుతూరి వరలక్ష్మి, పాగి మణి తదితరులు ఉన్నారు.

# సంతబొమ్మాళిలో జోరుగా దువ్వాడ ఎన్నికల ప్రచారం



**సంతబొమ్మాళి, మార్చి 27, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలో బుధవారం టెక్కలి నియోజకవర్గం వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ఎన్నికల ప్రచారంలో ఇంటింటికి వెళ్లి మీకిచ్చిన రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేసి ఎమ్మెల్యే గా పోటీ చేస్తున్న దువ్వాడ శ్రీనివాస్ అనే నన్ను, ఎంపీ గా పోటీ చేస్తున్న పేరాడ. తిలక్" ను గెలిపించాలి అని అందులో భాగంగా ప్రతి గడపకు వెళ్ళి సంక్షేమ ప్రభుత్వానికి మళ్ళీ ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. పార్టీ అధినేత, వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ప్రజల్లో ఉన్న అపూర్వ ఆదరణ ను చూసి పులకించిపోయారు. వైసిపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను దువ్వాడ వివరించారు. పార్టీలకు, అతీతంగా సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత వైసిపి ప్రభుత్వానికే దక్కిందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# వైసిపి ప్రభుత్వాన్ని సాగనంపాలి



**మెలియాపుట్టి, మార్చి 27, మేజర్‌న్యూస్:** రానున్న సార్వత్రిక ఎన్నికలలో వైసీపీ ప్రభుత్వానికి చిత్తుగా ఓడించి సాగనంపాలని పాతపట్నం నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి మామిడి గోవిందరావు (ఎంజీఆర్) కోరారు. బుధవారం మెలియాపుట్టి మండలం గోపిలి గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన ఇంటి ఇంటికి వెళ్లి వైసిపి పాలన లో జరిగిన అవినీతి అక్రమా లు గురించి వివరించారు. ప్రజల శ్రేయస్సు కొరకు చంద్రబాబు నాయుడు, జనసేన, బిజెపి కూటమి ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు పై అవగాహన కల్పించారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్ర అభివృద్ధి చెందుతుంది అన్నారు. ప్రజలు ఒక్క ఛాన్స్ జగన్మోహన్ రెడ్డికి ఇచ్చినందుకు రాష్ట్రం అభివృద్ధిలో వెణుక పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. టిడిపి విజయానికి కలిసికట్టుగా పనిచేయాలని కోరారు. ఆయనతోపాటు టిడిపి నాయకులు సలాన మోహనరావు, నంబాల వెంకటరావు, మాలతి విజయ్ కుమార్ మాలతి డిలేశ్వరరావు, ఎన్. ధర్మారావు, పి .సాంబమూర్తి, కోట తిరుపతిరావు, ఎల్.వాసు, షణ్ముఖరావు, టి.వెంకటరావు, తదితరులు ఉన్నారు.

# వైసిపిను వీడి టిడిపిలోకి వలసలు పరంపర కొనసాగుతోంది



**పలాస, మార్చి 27, మేజర్‌న్యూస్:** మందస మండలం లోహరిబంద పంచాయితీ లో కొత్తూరు, గొల్లలపాలెం నుంచి వైసిపి ను వీడి టిడిపి లోకి 72 కుటుంబాలు చేరారు. వారిని సాదరంగా టిడిపి పార్టీ కండువ ఆహ్వానించిన పార్లమెంటు సభ్యుడు కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష. టిడిపి లో చేరిన పలువురు మాట్లాడుతూ మేము ఓట్లు వేసిన పాపానికి ఐదు సంవత్సరాలుగా మా ప్రాంతంలో ఎటువంటి అభివృద్ధి చేయలేదు సరికదా..కనీస మౌలిక వసతులైన రోడ్డు గుంతలు గుంతలు గా తయారైంది . పలు దఫాలుగా విన్నవించుకున్నా పట్టించుకొనే పాపానలేదని వాపోయారు. మేమంత మా ప్రాంత అభివృద్ధి కొసం టిడిపి లో చేరామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మందస మండల అధ్యక్షుడు భావన దుర్యోధన, దాసరి తాతారావు, జి.కె.నాయుడు, లింగరాజు, రుద్రయ్య, నవీన్ ముందుండి నడిపించారు.

## పోలీస్ స్టేషన్‌కు చేరుతున్న

# నాటు తుపాకులు

### పది సంఖ్యకు చేరిన నాటుతుపకులు

**పెదబయలు, మార్చ్ 27, మేజర్‌న్యూస్:** *అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ప్రకటనఉత్తర్వుల మేరకు పెదబయలు మండలం పెద్దకోడపల్లి పంచాయితీ కొడ పుట్ గ్రామానికి చెందిన ఐదుగురుగిరిజనులు ఐదు నాటు తుపాకులు తీసుకువచ్చి పోలీస్ స్టేషన్ ఎస్ఐ మనోజ్ కుమార్ కు బుధవారం అప్పగించారు. ఇటీవల కాలంలో జిల్లా ఎస్పీ నాటు తుపాకులు కలిగి ఉన్న గిరిజనులు స్వచ్ఛందంగా తమనాటు తుపాకులను ఆయా పోలీస్ స్టేషన్లకు అప్పగిస్తే వారిపై ఎటువంటి కేసులు ఉండాలని ప్రకటన చేయడంతో స్పందించిన గిరిజనులు వారి వద్ద ఉన్న నాటు తుపాకులు పెదబయలు పోలీస్ స్టేషన్ తీసుకువచ్చి కొర్ర రామారావు, వంజే సంజీవరావు, గల్లేలి రాజు బాబు, కో ర చిట్టిబాబు, గల్లేలి బాబురావు, ఐదుగురు మంది నాటు తుపాకులు తీసుకువచ్చి ఎస్సై కు అందజేశారు నేటి వరకు పోలీస్ స్టేషన్లో 10 నాటు తుపాకులు ఆయా పంచాయతీల గిరిజనులు స్వచ్ఛందంగా ఎస్ఐకి అందించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మండలంలో ఇతర పంచాయితీ పరిధిలోగల గ్రామాల గిరిజనులు ఎవరైనా నాటు తుపాకులు కలిగి ఉంటే వెంటనే పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చి అందజేయాలని కోరారు.*

# సుంకి గ్రామంలో ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం

### వైద్యాధికారి డాక్టర్ కార్తీక్ ఆధ్వర్యంలో తనిఖీలు



**గరుగుబిల్లి, మార్చి 27, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని సుంకి గ్రామంలో రావివలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో బుధవారం ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాంను నిర్వహించారు. ఈసందర్భం గా ఫ్యామిలీ డాక్టర్ కార్యక్ర మంలో భాగంగా మండల పరిషత్తు ప్రాథమిక ఉన్నత పాఠశాల విద్యార్థులకు రావివలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కె కార్తీక్ తనిఖీలు నిర్వహిం చారు. అనంతరం వైద్యాధికారి డాక్టర్ కార్తీక్ మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్త లు తీసుకోవాలని పేర్కొన్నారు. అదేవిధంగా ప్రస్తుతం ఎండలు తీవ్రత పెరిగినందు వల్ల ప్రజలు వడదెబ్బకు గురి కాకుండా ఉండేలా వైద్యాధి కారుల సూచ నలు సలహాలు మేరకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా గర్భిణీ లు, మరియు పిల్లల్లో ఆరోగ్య సమస్యలు గుర్తించి వాటిని నివారించే దిశగా స్థానిక వైద్య సిబ్బంది కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది గుంట్రెడ్డి సురేష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మృతి చెందిన మహిళ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఆడారి ఆనంద్



విశాఖపట్నం, మార్చి 27 మేజర్‌న్యూస్: మంగళవారం రాత్రి అనారోగ్యంతో అకస్మాత్తుగా మృతి చెందిన 90వ వార్డు వినోద్ నగర్ ప్రాంతానికి చెందిన మహిళ ప్రియంతి బిశ్వాస్ కుటుంబ సభ్యులను పశ్చిమ నియోజకవర్గం వైయస్సార్సీపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్ బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మృతికి ఆయన తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. తన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడు తన కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ఇవ్వాలని ఆయన అన్నారు. భవిష్యత్తులో ఏ అవసరం వచ్చిన తమకు అండగా ఉంటామని ఈ సందర్భంగా ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు నమ్మి శ్రీను, ఇంచార్జ్ చక్కా ప్రసాద్ రెడ్డి , ఎల్లపు వెంకటేశ్వరరావు ,రామకృష్ణ , ఆళ్ల పైడ్రాజు, గొర్లె అప్పలస్వామి నాయుడు, స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాల్లో వందశాతం సౌకర్యాలు కల్పించాలి

### -జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్.

విశాఖపట్నం, మార్చి 27 మేజర్‌న్యూస్: ప్రతి సెక్టార్ అధికారి తమ పరిధిలో ఉన్న అన్ని పోలింగ్ కేంద్రాల్లో వందశాతం కనీస సౌకర్యాలు కల్పించాలని జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో తూర్పు నియోజకవర్గం సంబంధించి ఈఆర్‌వో, సెక్టోరియల్ , రూటు అధికారులు, సూపర్వైసర్లతో పోలింగ్ కేంద్రాల్లో కనీస సౌకర్యాల ఏర్పాటు, ఎన్నికల నిర్వహణపై నియోజకవర్గ అధికారులతో జాయింట్ కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ తూర్పునియోజకవర్గం సంబంధించి ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు పోలింగ్ కేంద్రాల్లో కనీస సౌకర్యాలైన తాగునీరు, ర్యాంపులు, నీటి వసతి, మరుగుదొడ్డి, ఫర్నీచర్, విద్యుత్ సౌకర్యం, లైటింగ్ పరికరాలు తప్పనిసరిగా ఉండాలన్నారు. ఇందులో ఈఆర్‌వోలు ఇచ్చిన నివేదిక మేరకు ఆయా నియోజకవర్గాల్లోని పోలింగ్ కేంద్రాల్లో ఆయా శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేసి ఈ నెల చివర లోగా వందశాతం పోలింగ్ కేంద్రాల్లో కనీస సౌకర్యాలు ఏర్పాటు పూర్తి చేయాలన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాలను మరొకసారి క్షుణ్ణంగా తనిఖీ చేసి ఇంకనూ కనీస సౌకర్యాలను కల్పించాల్సిన పోలింగ్ కేంద్రాలను గుర్తించాలన్నారు. ప్రతి సెక్టార్ అధికారి తమ పరిధిలో ఉన్న రూట్ను ఫైనలైజ్ చేయాలని



ఆదేశించారు. బస్సులు వెళ్ళుటకు అనుకూలంగా లేని చోట చిన్న వాహనాలు కు ప్రతిపాదన చేయాలని అన్నారు. ఈవీఎం వినియోగంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రం యొక్క లే అవుట్ సర్వే చేయాలని అన్నారు. పోలింగ్ కేంద్రం యొక్క పేరు అందరికీ కనిపించేలా ఉండాలని పేర్కొన్నారు. గత ఎన్నికల్లో పోలింగ్ శాతం తక్కువ ఉన్నచోట ప్రజలకు ఓటు పట్ల చైతన్యం కలిగించేలా స్వీప్ కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో తూర్పు ఈఆర్‌వో సునీత, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ అనూష , జీవిఎంసి ఈ.ఈ, రూరల్ ఎం.అర్.వో తదితరులు పాల్గొన్నారు

## ఎన్నికల ప్రచారం అదిరిపోవాలి



విశాఖపట్నం, మార్చి 27 మేజర్‌న్యూస్: ఎన్నికల ప్రచారం అదిరిపోవాలని ఉత్తరాంధ్ర జిల్లాల వైసీపీ కో-ఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి సూచించారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఆయన గాజువాకలోని బెస్ట్ వెస్టన్ రామచంద్ర హోటల్‌లో బుధవారం ముఖ్య నేతలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ అధినేత జగన్ కూడా అప్పుడే ఇడుపులపాయలో ఎన్నికల శంఖారావం పూరించేశారని, ఈ నేపథ్యంలో ఇక్కడి నేతలు కూడా ఇంటింటికీ తిరిగి వైసీపీ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమాన్ని వివరించాలన్నారు. ఈ సందర్భంగా మేయర్ గొలగాని హరి వెంకట కుమారి మాట్లాడితే సమష్టిగా పోరాడితే ఎంతటి సమస్యనైనా పరిష్కరించుకోవచ్చన్నారు. సీఎం జగన్ చొరవతోనే విశాఖ అంతలా అభివృద్ధి చెందిందన్నారు. జీవీఎంసీ పరిధిలోనే ఇప్పటికే అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో మరికొన్ని ప్రాజెక్టులు నిలిచిపోయాయన్నారు. కార్యక్రమంలో సుబ్బారెడ్డితో పాటు విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అనకాపల్లి వైసీపీ ఎంపీ, మాడుగుల ఎమ్మెల్యే అభ్యర్థులకు అభినందనల వెల్లువ



దేవరాపల్లి,మార్చి,27, మేజర్‌న్యూస్:అనకాపల్లి జిల్లా వైసీపీ ఎంపీ అభ్యర్థి ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు, మాడుగుల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి జెడ్పిటిసి అనురాధకు పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలిపారు. తండ్రి కుమార్తెలకు అధిష్ఠానం సీట్లు కేటాయించడంపై జిల్లా వ్యాప్తంగా అధిక సంఖ్యలో వైసిపి నాయకులు ముత్యాలనాయుడు స్వగ్రామం తారువ విచ్చేసి, పలువురు ఫోన్ల ద్వారా అభినందనలు తెలిపారు. దేవుని ఆశీస్సులు, ప్రజల తోడు, కార్యకర్తల సహకారంతో సీఎం జగన్ ఆశయ సాధన కోసం మరింత ఎక్కువ కృషి చేస్తామని ఎంపీ ఎమ్మెల్యే అభ్యర్థులు తెలిపారు.

## కొణతాలలకు మద్దతుగా సినీ నటుడు పృథ్వి రాజ్ ప్రచారం



అనకాపల్లి, మార్చి 27, మేజర్ న్యూస్: సినీ నటుడు పృధ్వి రాజ్ బుధవారం అనకాపల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జనసేన బిజెపి టిడిపి ఉమ్మడి అభ్యర్థి, మాజీ మంత్రి కొణతాల రామకృష్ణకు మద్దతుగా అయన పట్టణంలోని ఉడ్డుపేట. బాలాజీ రావు పేట తదితర ప్రాంతాల్లో పర్యటించి రామకృష్ణను గెలిపించాలని కోరారు. గ్లాస్ గుర్తుపై ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయనను కలిసిన విలేకరులతో మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వాడుకునీ వదిలేయటం అలవాటుగా మారిందన్నారు. సిద్ధం సిద్ధం అనటం ఓడిపోవడానికా అంటూ ప్రశ్నించారు. రానున్న ఎన్నికల్లో వైసీపీకి ఓటమి తప్పదు అన్నారు. జనసేన టిడిపి బిజెపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తుందన్నారు. అనకాపల్లి అభివృద్ధి చెందింది అంటే అది రామకృష్ణ వల్లేనన్నారు. ఎంపీగా, ఎమ్మెల్యేగా, మంత్రిగా అనేక పదవులు నిర్వహించిన అనుభవం అవగాహన కలిగిన నేత రామకృష్ణ అని కొనియాడారు. ఆయనను పెద్ద ఎత్తున మహిళలు, యువకులు కలిసి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు దూలం గోపి, మల్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## దుర్గా భవాని కుటుంబానికి ఆర్థిక సహాయం



అనకాపల్లి, మార్చి 27, మేజర్ న్యూస్: నక్కపల్లి పోలీస్ స్టేషన్ లో పనిచేస్తూ ఉమెన్ పి.సి డి.దుర్గాభవాని ఇటీవల మరణించారు. వీరి తల్లి చందక రాధకు జిల్లా ఎస్పీ కార్యాలయంలో కె.వి.మురళీ కృష్ణ సమక్షంలో విడో ఫండ్ నుండి రూ.50,000/- నగదు చెక్ ను బుదవారం అందజేశారు. దుర్గా భవానికు 9వ తరగతి చదువుతున్న నాగ శాంతి, 6వ తరగతి చదువుతున్న హేమంత్ అను ఇద్దరు పిల్లలు ఉన్నారన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు శాఖలో పని చేస్తూ మృతి చెందిన దుర్గా భవాని కుటుంబానికి సంతాపాన్ని తెలియజేశారు. పిల్లలు యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. పిల్లల్ని బాగా చదివించాలని, ధైర్యంగా ఉండాలని, పోలీసు శాఖ తరపున సహాయ సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బి.విజయభాస్కర్, ఏ.ఆర్ డీఎస్పీ పి.నాగేశ్వరరావు, ఏ.ఓ బి.శారద, రిజర్వ్ ఇన్స్పెక్టర్ సతీష్, కార్యాలయ సిబ్బంది నిర్మల కుమారి, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## గాజువాక జోనల్ పరిధిలో కోటి ఏడు లక్షలు అత్యధిక ఆస్తిపన్ను వసూలు



గాజువాక, మార్చి 27 మేజర్ న్యూస్ జీవీఎంసీ గాజువాక జోనల్ కార్యాలయం పరిధిలో రికార్డు స్థాయిలో కోటి ఏడు లక్షల రూపాయల ఆస్తి పన్ను వసూలు చేశారు. గాజువాక జోనల్ అసిస్టెంట్ కమిషనర్ సిహెచ్ రామనారాయణ, రెవిన్యూ అధికారి శ్రీకాంత్ ఆధ్వర్యంలో రెవెన్యూ సిబ్బంది మార్చి 2024 సంబంధించిన ఆస్తి పన్నును ఒక్కరోజులోనే కోటి 7 లక్షల రూపాయలను వసూలు చేసి రికార్డును సృష్టించారు. జీవీఎంసీ జోన్ 6 పరిధిలోనున్న హిందూజా, కేఎల్ఎం షాపింగ్ మాల్ తదితరులు నుంచి పెద్ద ఎత్తున ఆస్తి పన్నును కట్టించుకున్నారు. వసూలు చేసిన కోటి ఏడు లక్షల రూపాయలు చెక్కును గాజువాక జోనల్ కమిషనర్ బి. సన్యాసినాయుడుకు గాజువాక జోనల్ అసిస్టెంట్ కమిషనర్ సిహెచ్ రామనారాయణ, రెవిన్యూ అధికారి శ్రీకాంత్ అందజేశారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ మాట్లాడుతూ రెవిన్యూ ఇన్స్పెక్టర్ల సహకారంతో రికార్డ్ స్థాయిలో ఆస్తి పన్నును వసూలు చేసిన రెవెన్యూ సిబ్బందిని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంల గాజువాక జోన్ రెవెన్యూ ఇన్స్పెక్టర్లు రెడ్డి మోహన్, సయ్యద్ శుభాన్ , శివ, రమణ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## చెక్ పోస్టుల వద్ద తనిఖీలను పరిశీలించిన కలెక్టర్



విశాఖపట్నం, మార్చి 27 మేజర్‌న్యూస్:సార్వత్రిక ఎన్నికల సందర్భంగా చెక్ పోస్టుల వద్ద పోలీసులు, స్టాటిక్ సర్వేలన్స్ టీం (%బూబూ%) జరుపుతున్న తనిఖీలను జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డా. ఎ.మల్లిఖార్జున స్వయంగా పరిశీలించారు. జిల్లాలోని ఆనందపురం, అడవివరం ప్రాంతాల వద్ద గల చెక్ పోస్టులను జిల్లా కలెక్టర్ బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. జిల్లావ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమలవుతున్న క్రమంలో రాష్ట్ర, జిల్లా సరిహద్దులతో పాటు పలు ముఖ్య ప్రాంతాల్లో విస్తృత తనిఖీలను ఎంసిసి బృందాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా భీమిలి నియోజకవర్గంలోని ఆనందపురం, అడవివరం ప్రాంతాల్లో చేపట్టిన తనిఖీలను కలెక్టర్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. తనిఖీలను మరింత విస్తృతం చేయాలని ఆదేశించారు. ఈ తనిఖీలో పోలీస్, స్టాటిక్ సర్వేలన్స్ టీం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ పక్షపాతి చంద్రబాబునాయుడు

- బీసీ అభ్యున్నతికి అహర్నిశలు శ్రమించింది టీడీపీయే
- బీసీలకు 50 సంవత్సరాలకే పెన్షన్ అమలు చేస్తాం
- ఓ సామాన్య కార్యకర్త ఎమ్మెల్యే కాకూడదా?

శ్రీకాకుళం, మార్చి 27, మేజర్‌న్యూస్: బీసీ అభ్యున్నతికి అహర్నిశలు శ్రమించిన పార్టీ తెలుగుదేశం మాత్రమేనని, చంద్రబాబునాయుడు బీసీల పక్షపాతి అని టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అసెంబ్లీ అభ్యర్థి గొండు శంకర్ అన్నారు. నగరంలోని ఓ హోటల్‌లో బుధవారం నిర్వహించిన బీసీ ఆత్మీయ కలయిక సమావేశంలో పాల్గొని టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అసెంబ్లీ అభ్యర్థి గొండు శంకర్ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను ఓ సామాన్య కార్యకర్తనని పార్టీ పట్ల తనకున్న చిత్తశుద్ధిని, ప్రజాసమస్యల పోరాటం చూపుతున్న పోరాట పటిమను గుర్తించి తనకు టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తనకు శ్రీకాకుళం కూటమి అసెంబ్లీ అభ్యర్థిగా సీటు ఇచ్చారని వివరించారు. నీలిమీడియా తప్పుడు ప్రచారాలు చేసి టీడీపీ కుటుంబంలో చిచ్చు పెట్టాలని చూస్తున్నారని పేర్కొన్నారు. దయ చేసి ఈ నీలి మీడియా రోత రాతలను నమ్మొద్దని టీడీపీ నాయకులను, కార్యకర్తలను, అభిమానులను గొండు శంకర్ కోరారు. స్వయం ఉపాధికి ఐదేళ్లలో రూ.10 వేల కోట్లు ఖర్చు చేస్తామని, జగన్‌రెడ్డి ఆదరణ' లాంటి 30



పథకాలు రద్దు చేశారు. రూ.5000 కోట్లతో 'ఆదరణ' పరికరాలిస్తామని వివరించారు. మండల/నియోజకవర్గ కేంద్రాల్లో కామన్ వర్క్ షెడ్స్, ఫెసిలిటేషన్ సెంటర్స్ ఏర్పాటు చేస్తామని, జగన్ రెడ్డి రద్దు చేసిన పారిశ్రామిక ప్రోత్సాహకాలు పునరుద్దరిస్తామన్నారు. చట్టబద్దంగా కుల గణన నిర్వహిస్తామని, చంద్రన్న బీమా రూ.10 లక్షలతో పునరుద్దరిస్తాం. పెళ్లి కానుకలు రూ. లక్షకు పెంపు, శాశ్వత కుల ధ్రువీకరణ పత్రాలు అందజేస్తామని, విద్యా పథకాలు అన్నీ పునరుద్దరిస్తామని, నియోజకవర్గాల్లోని రెసిడెన్షియల్ స్కూళ్లను జూనియర్ కాలేజీలుగా అప్ గ్రేడ్ చేస్తామన్నారు. షరతులు లేకుండా విదేశీ విద్య అమలు చేస్తామని, పీజీ విద్యార్థులకు కూడా ఫీజు రీయింబర్స్ మెంట్ పునరుద్దరిస్తామని, స్టడీ సర్కిల్, విద్యోన్నతి పథకాలు పునఃప్రారంభిస్తామని బీసీ భవనాలు, కమ్యూనిటీహాళ్ల నిర్మాణాలను ఏడాదిలో పూర్తి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బీజేపీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# పోలింగ్ నిర్వహణలో పిఓ పాత్ర కీలకం

- ఒక్క తప్పు కూడా చేయకూడదు
- జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి



విజయనగరం బ్యూరో, మార్చి 27, మేజర్‌న్యూస్: ఎన్నికల్లో పిఓ ల పాత్ర అత్యంత కీలకమని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి అన్నారు. ఒక్క తప్పు కూడా చోటుచేసుకోకుండా ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. దీనికోసం ఎన్నికల ప్రక్రియ, విధులు, ఈవిఎంలు, వివి ప్యాట్ల పనితీరుపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. వివిధ నియోజకవర్గాల నుంచి మాస్టర్ ట్రైనీలుగా ఎంపికైన ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్నికల ప్రక్రియ, ఈవీఎంల పనితీరు, పివోలు, ఏపివోల విధులు, బాధ్యతలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఎన్నికల కమిషన్ రూపొందించిన వీడియోను ప్రదర్శించి అవగాహన కల్పించారు. ముందు రోజు రాత్రే తప్పని సరిగా పోలింగ్ కేంద్రానికి చేరుకోవాలని, ఉదయం 5.30 కే మాక్ పోల్ జరుగుతుంది కాబట్టి, ముందురోజు రాత్రే బూత్ లో ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని సూచించారు. మొత్తం మూడు దశల్లో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని, అన్ని అంశాలపైనా సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్, అసిస్టెంట్ కలెక్టర్ సహాదిత్ వెంకట త్రివినాగ్, డిఆర్వో ఎస్.డి.అనిత, ట్రైనింగ్స్ నోడల్ ఆఫీసర్ సుధాకర రావు, ఆర్వోలు ఎంవి సూర్యకళ, బి.శాంతి, బి. సాయిశ్రీ, నూకరాజు, మురళి కృష్ణ, మున్సిపల్ కమిషనర్ ఎం.మల్లయ్య నాయుడు, ఎన్నికల సూపరింటెండెంట్ ప్రభాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

# ఓట్ల లెక్కింపు కేంద్రం వద్ద పక్కా ఏర్పాట్లు ఉండాలి

## జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్

గరుగుబిల్లి, మార్చి 27, మేజర్‌న్యూస్: సార్వత్రిక ఎన్నికలలో భాగంగా పోలింగ్ ముగిసిన అనంతరం ఓట్ల లెక్కింపు కేంద్రం వద్ద కల్పించవలసిన వసతులు పక్కాగా ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారు లను ఆదేశించారు. మండల పరిధిలోని ఉల్లిభద్ర గ్రామ సమీ పములోని ఉద్యాన కళా శాలలో నిర్వహించనున్న ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని జాయింట్ కలెక్టర్ ఎస్ ఎస్ శోభిక , ఐటిడిఏ పివో విష్ణు చరణ్ లతో కలసి గురువారం పరి శీలించారు. ముందుగా ఉద్యాన కళాశాల మొదటి, రెండో అంతస్తు భవనాలను పరిశీలించి అధికా రుల కు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్వతీపురం, సాలూరు, కురుపాం, పాలకొండ అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికలు తోపాటు అరకు పార్లమెంట్ నియోజకవర్గ ఓట్ల లెక్కింపు చేపట్ట నున్నం దున అవస రమైన చర్యలు పక్కాగా చేప ట్టాలని సూచించారు. ఎక్కడా ఎటువంటి అవాంఛ నీయ సంఘటనలు జరగకుండా, లోపాలు తలెత్తకుండా ప్రశాంతంగా, పార దర్శకంగా ఎన్నికల ప్రక్రియ నిర్వహించేలా పక్కా ప్రణాళికతో ఏర్పాట్లు కల్పించా లని స్పష్టం చేశారు.



ఈకార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ ఎస్ శోభిక, సీతంపేట ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి పాలకొండ శాసనసభ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి కల్పనా కుమారి , పార్వతీపురం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి మరియు సాలూరు శాసన సభ నియోజక వర్గం రిటర్నింగ్ అధికారి సి విష్ణు చరణ్, పార్వతీపురం రెవిన్యూ డివిజ నల్ అధికారి మరియు పార్వతీ పురం శాసన సభ నియో జక వర్గం రిటర్నింగ్ అధికారి కె.హేమలత, పాలకొండ రెవిన్యూ డివిజనల్ అధికారి కురుపాం శాసనసభ నియోజక వర్గం రిటర్నింగ్ అధికారి వి వెంకటరమణ, ఇన్చార్జి జిల్లా రెవెన్యూ అధికారి జి .కేశవ నాయుడు, జిల్లా పంచాయతీ రాజ్ అధికారిడా, యంవిజి కృష్ణాజీ, మండల ఉప తహ సిల్దార్ పెల్లూరి సత్యలక్ష్మికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు పనులకు అధికారుల పర్యవేక్షణ కొరవడింది



విజయనగరం టౌన్, మార్చి 27, మేజర్‌న్యూస్: రోడ్డు పనులకు అధికారుల పర్యవేక్షణ కొరవ డిందనీ ఉత్తరాంధ్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, వైయస్సార్సీపి పార్లమెంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముద్దాడ మధు యాదవ్ అన్నారు. ఈ విషయంపై విజయనగరం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ గారిని కలిసి అంబటి సత్రం నుండి కొత్తపేట వరకు జరుగుతున్న రోడ్డు పనులపై ఫిర్యాదు చేయడమైనద న్నారు. ఈ సంద ర్భంగా మధు యాదవ్ మాట్లాడుతూ కోట్లాది రూపాయలు ప్రజాధనంతో జరుగుతున్న రోడ్డు పనులు అధికారుల పర్యవేక్షణ సరిగ్గా లేకపోవడం వలన పనులలో నాణ్యత పూర్తిగా కొరవడిందని ఇప్పటివరకు కనీసం వాటర్ క్యూరింగ్ కూడా చేయలేదని ఎన్నికల కోడ్ ఉన్నందువలన అధికారులందరూ వీటిపై దృష్టి పెట్టనందున సదరు పనులు నిర్లక్ష్యంగా, నాణ్యత లేకుండా వారికి లాభం వచ్చే విధంగా పనులు చేస్తున్నారని తెలిపారు, తక్షణమే ఈ పనులను పరిశీలించి తగు చర్య తీసుకోవాలని తెలియజేస్తూ, పనులు జరుగుతున్నది ప్రజల సౌకర్యం కోసం అని తెలియజేస్తూ అధికారులు పూర్తిస్థాయి పరివేక్షణలో పనులు జలగాలని అన్నారు.

# ఘనంగా రామ్‌చరణ్ జన్మదిన వేడుకలు

విజయనగరం టౌన్, మార్చి 27, మేజర్‌న్యూస్: సినీ హీరో రామ్‌చరణ్ జన్మదిన వేడుకలను బుధవారం విజయనగరంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా సర్వమత ప్రార్థనలు నిర్వహించారు అనంతరం విజయనగరం పట్టణ నిరాశ్రయుల వసతి గృహంలో అల్పాహారాన్ని వితరణ చేశారు. అనంతరం జీఎస్ఆర్ హొటల్ దగ్గర బర్త్ డే వేడుకలు నిర్వహించారు.కేక్ కట్ చేసి, స్వీట్స్ పంపిణీ చేశారు. అనంతరం రెడ్ క్రాస్ సొసైటీ కార్యాలయంలో కేక్ కటింగ్, మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. జిల్లా మెగా సోల్జర్స్, జిల్లా చిరంజీవి యువత , అంజనీ పుత్ర చిరంజీవి ప్రజా సేవా సంఘం బ్లడ్ డోనర్స్ క్లబ్ ల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాల్లో ముఖ్య అతిథిగా జనసేన నేత గురాన అయ్యలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'చిరుత'గా టాలీవుడ్‌లో ఎంట్రీ ఇచ్చిన రామ్ చరణ్ ఇప్పుడు 'గేమ్ ఛేంజర్'గా తయారు అయ్యారని అన్నారు. తన నటనతో ఇండియన్ బాక్సాఫీస్ వద్ద 'తుఫాన్లు' క్రియేట్ చేస్తున్నారని కొనియాడారు. చిరంజీవి చారిటబుల్ ట్రస్ట్ సేవా కార్యక్రమాలను నిర్వహించే బాధ్యతను రామ్‌చరణ్ తీసుకున్నారన్నారు. చిరంజీవి నటించిన సినిమాలకు సంబంధించిన విశేషాలు, వివరాలను తెలియజేయడమే కాకుండా ఆయన చేసిన సేవా కార్యక్రమాలను గురించి తెలియజేసేలా వెబ్ సైట్స్ ని ప్రారంభించారన్నారు. ట్రస్ట్ సేవా కార్యక్రమాలను వివిధ ప్రాంతాల్లో ప్రజలకు



అందించాలనే ఆలోచనతో www.chiranjeevicharitabletrust.com వెబ్ సైట్‌తో ఆన్ లైన్ సేవలను ప్రారంభించారన్నారు. ఈ కార్యక్రమాల్లో టిడిపి నేత పిల్లా విజయ్ కుమార్, జనసేన నేతలు ఆదాడ మోహన్ రావు, డి. రామచంద్రరాజు, టి.రామకృష్ణ, ఎంటి రాజేష్, పితాల లక్ష్మీ, దుప్పాడ జ్యోతి, అడబాల వెంకటేష్, గొల్లపల్లి మహేష్, ఎమ్. పవన్ కుమార్, మజ్జి శివశంకర్, ముదిలి శ్రీనివాస్, పి.అభిలాష్, దుప్పాడ నరేష్ ,చంధూ, శ్రావణ్ కుమార్, రఘు,దిలీప్, వెంకీ,మధు, రెడ్ క్రాస్ కార్యదర్శి కె.సత్యం తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలు సజావుగా

# నిర్వహించేందుకు ప్రజలు సహకరించాలి

## రెండో పట్టణ సి.ఐ.కె.రామారావు



విజయనగరం క్రైమ్, మార్చి 27, మేజర్‌న్యూస్: జిల్లా ఎస్పీ శ్రీమతి ఎం.దీపిక, ఆదేశాలతో బుధవారం విజయనగరం టూ టౌన్ పోలీసు స్టేష ను పరిధిలోని దాసన్నపేట, లంకవీధి, కాటవీధి, రాజీవ్ నగర్ ప్రాంతాల్లో టూ టౌన్ ఇన్స్పెక్టర్ కె.రామారావు, ఎస్ఐ శ్రీ దుర్గా ప్రసాద్ ఆధ్వర్యంలో సివిల్, కేంద్ర బలగాలు సంయుక్తంగా ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. మే 13న రాష్ట్రంలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహిం చుటకు చేపట్టిన ముందస్తు చర్యల్లో భాగంగా పట్టణంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వ హించి, శాంతియుతంగా ఎన్నికల నిర్వహణకు ప్రజలందరూ సహకరిం చాలని, శాంతిభద్రతలకు కలిగించే సమాచారం అందించాలని కోరారు.

# ఏఎల్ పురంలో కార్పెంటర్స్ డే వేడుకలు



**గొలుగొండ, మార్చి 27, మేజర్‌న్యూస్:** గొలుగొండ మండలం మేజర్ పంచాయతీ ఏఎల్ పురం గ్రామంలో బుధవారం కార్పెంటర్స్ డే సందర్భంగా బుధవారం కార్పెంటర్స్ కేక్ కట్ చేసి, సీనియర్ కార్పెంటర్స్ కి సన్మానం చేసారు. కార్పెంటర్స్ ఐక్యత వర్ధిల్లాలి అంటూ భారీ ర్యాలీ నిర్వహించారు అనంతరం. గవర్నమెంట్ హాస్పిటల్ లో చిన్న చిన్న రిపేర్ పనులు చేసి రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పిహెచ్‌సి డాక్టర్లు హరి ప్రవీణ్, గాయత్రి, సావిత్రి మాట్లాడుతూ ముందుగా కార్పెంటర్స్‌కి కార్పెంటర్స్ దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ ప్రతి సంవత్సరం కార్పెంటర్స్ ఎంతో సేవా దృక్పథంతో హాస్పిటల్లో బెంచీలు తలుపులు రిపేర్ పనులు చేస్తూ రోగులకు పండ్లు పంపిణీ చేయడం చాలా సంతోషమని కార్పెంటర్స్ ఎప్పుడు కలిసి ఉండాలని కార్పెంటర్స్‌డే శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో గొలుగొండ మండలంలోని కార్పెంటర్స్ అందరూ పాల్గొన్నారు.

# 1300 లీటర్ల బెల్లం పులుపు ధ్వంసం



**గొలుగొండ, మార్చి 27, మేజర్‌న్యూస్:** గొలుగొండ మండలం పాతకృష్ణదేవిపేట పరిసర ప్రాంతాల్లో నాటు సార తయారీ బట్టీలపై తమ సిబ్బందితో దాడులు నిర్వహించామని కృష్ణదేవిపేట ఎస్సై ఎం.ఉపేంద్ర బుధవారం తెలిపారు. ఈ దాడుల్లో సారా తయారు చేసేందుకు ఉపయోగించే బెల్లపు పులుపు 1300 లీటర్లను ధ్వంసం చేసి వాటికి ఉపయోగించే డ్రమ్ములను స్వాధీనం చేసుకున్నామన్నారు. ఎవరైనా ఇలాంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడినట్లైతే అలాంటి వారిపై కేసును నమోదు చేసి అరెస్టు చేయడం జరుగుతుందని ఎస్సై అన్నారు.

# టీడీపీ హయాంలోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం



**మాకవరపాలెం, మార్చి 27, మేజర్‌న్యూస్:** టీడీపీ హయాంలోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని మాజీ మంత్రి చింతకాయల అయ్యన్న పాత్రుడు సతీమణి చింతకాయల పద్మావతి అన్నారు. మంగళవారం రాత్రి బుచ్చన్నపాలెంలో ఏర్పాటైన ఎన్నికల శంఖారావం సభలో ఆమె మాట్లాడారు. నియోజకవర్గ అభివృద్ధికి అంతా అయ్యన్నపాత్రుడును వచ్చే ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమలో మాజీ జెడ్పీటీసీ రుత్తల శేషుకుమార్, శెట్టిపాలెం సర్పంచ్ అల్లు రామునాయుడు, బీజేపీ మండల అధ్యక్షులు మర్రినాయుడు, టీడీపీ నాకులు రమణమ్మ, లగుడు శ్రీను, రుత్తల జోగిపాత్రుడు, గోవింద తదితరులు పాల్గొన్నారు.

# భూకబ్జాలకు పాల్పడుతున్న ప్రభుత్వ ఉపాధ్యాయుడు

**- దళిత సంఘ నాయకుడునని చెప్పుకుంటూ దౌర్జన్యాలు**

**- సొంత గ్రామంలో దళిత పేదలకు అన్యాయం**





**రణస్థలం, మార్చి 27, మేజర్‌న్యూస్:** రణస్థలం మండలం వేల్పురాయి గ్రామానికి చెందిన దేబారికి రాము ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు. ఇతను పాఠశాల విద్యార్థులకు పాఠాలు బోధించే ఉపాధ్యాయులుగా ఉన్నారా...లేదా భూ కబ్జాలు, దోపిడీలు, దౌర్జన్యాలు చేసే వారిలా ఉన్నారా...మీరే గమనించండి. ఇతని భార్య రాధ ప్రభుత్వం ద్వారా ఏర్పాటుచేసిన ఆశా కార్యకర్త. వీరికి ఇద్దరు పిల్లలు కుమారుడు తరుణ్ కొండములగాం సచివాలయంలో అసిస్టెంట్ ఇంజనీర్, కుమార్తె రమ్య నరసన్నపేట ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యురాలుగా పనిచేస్తున్నారు. కుటుంబం అంతా ప్రభుత్వ ఉద్యోగాలలో ఉంటూ అమాయకులను ఇబ్బందులు పెడుతూ దౌర్జన్యాలకు పాల్పడుతున్నారు. గతంలో వేల్పురాయి గ్రామ ఎస్సీలకు ప్రభుత్వం 3 సెంట్లు చొప్పున ఇల్లు స్థలాలు మంజూరు చేసారు. దేబారికి రాము(టీచర్) స్థలం ఆయనకి ఉన్నప్పటికీ, అదే గ్రామానికి చెందిన గాలి అప్పారావు ఇల్లు స్థలంపై రాము మాష్టార్ కన్ను వేసి ఆక్రమానికి పాల్పడుతుండడంతో సుమారు 2 సంవత్సరాలు నుంచి గాలి అప్పారావు కుటుంబాన్ని నానా ఇబ్బందులకు గురిచేస్తున్నాడని బాదితుడు గాలి అప్పారావు తెలిపారు. ఇది అన్యాయమని ప్రశ్నించిన దేబారికి నర్సింహాలు, ఉగాది కుటుంబాలను భయభ్రాంతులకు గురిచేస్తూ వారిపై అనేక సార్లు దాడులు జరిపించి తప్పుడు కేసులు పెట్టి తనకు ఉన్న డబ్బు, రాజకీయ బలంతో అప్పారావు స్థలంపై పూరిపాక, గడ్డి కుప్పలు వేయించి అడ్డు వచ్చిన వారిపై ఇతను, ఇతని మనుష్యులతో దాడులు జరిపించి 25.3.2024తేదీన మధ్యాహ్నం సుమారు 12 గంటలు సమయంలో దేబారికి నర్సింహాలు, ఉగాది కుటుంబ సభ్యులపై దాడులు చేసి తీవ్రంగా గాయపరిచారని తెలిపారు. ఈ దాడుల్లో గాయపడిన దేబారికి నర్సింహాలు, ఉగాదిలు శ్రీకాకుళం రిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వీరిలో దేబారికి నర్సింహూలు పరిస్థితి విషమంగా ఉండడంతో విశాఖపట్నం కేజీహెచ్‌కి తరలించారని ప్రస్తుతం చికిత్స పొందుతున్నారని అప్పారావు తెలిపారు. దేబారికి రాము మాస్టార్ కుటుంబం వలన మాకు ప్రాణాభయం ఉంది. ఆయన దౌర్జన్యాలు నుండి మమ్మల్ని కాపాడి మాకు న్యాయం చేయాలని గాలి అప్పారావు, దేబారికి నర్సింహాలు, ఉగాది కుటుంబ సభ్యులు కోరుకుంటున్నారు.

# పొత్తులో ఎచ్చెర్ల సీటు బిజెపికే



**ఎచ్చెర్ల, మార్చి 27, మేజర్‌న్యూస్:** ఎచ్చెర్ల నియోజకవర్గ శాసనసభ స్థానాన్ని పొత్తులో భాగంగా బిజెపికి దక్కింది. ఈ స్థానం నుండి ప్రముఖ విద్యాసంస్థల అధినేత ఎన్ ఈ ఆర్ బిజెపి పక్షాన పోటీలోకి దిగనున్నారు. అధికార పార్టీ ఎమ్మెల్యే గొర్ల కిరణ్ కుమార్ ను ఢీకొట్టేందుకు ఎన్‌ఈఆర్ సిద్ధమయ్యారు. ఎచ్చెర్ల శాసనసభ స్థానాన్ని ఆశించి భంగపడ్డ తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత కిమిడి కళా వెంకట్రావు. బిజెపి జనసేన తెలుగు దేశం పొత్తులో భాగంగా ఈ స్థానాన్ని బిజెపికి కేటాయించినట్లు తెలుగుదేశం పార్టీ అధిష్టానం నుండి పక్కా సమాచారం రావడంతో తెలుగుదేశం శ్రేణులు డీలాపడ్డాయి. అయితే జిల్లా బిజెపి నాయకుల్లో నూతన ఉత్తేజ మొదలైంది. ఎచ్చెర్ల స్థానాన్ని బిజెపి ఖాతాలోకి మళ్లించేందుకు పావులు కదుపుతు న్నారు. తెలుగుదేశం జనసేన సహకారంతో బీజేపీ జెండా ఎగరడం ఖాయం అని ఎన్ ఈ ఆర్ ధీమా వ్యక్తం చేశారు. పార్టీ అధిష్టానం తనపై నమ్మకంతో తనకు అవకాశం కల్పించడంపై బిజెపి నేతలకు పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# పార్లమెంట్ అధ్యక్షులు కూన రవిని కలసిన కొత్తూరు దేశం నేతలు

**- అభ్యర్థుల ఎంపికలో తన జోక్యం లేదని కూన వెల్లడి**

**- పార్టీ అధిష్టానం టిక్కట్లు ప్రకటన తర్వాత చాలా సార్లు ఫోన్ చేసినా స్పందించ లేదని వెల్లడి**



**కొత్తూరు, మార్చి 27, మేజర్‌న్యూస్:** దేశం నేత శ్రీకాకుళం పార్లమెంట్ నియోజకవర్గం అధ్యక్షులు కూన రవి కుమార్ ను కొత్తూరు మండలం దేశం నేతలు బుధవారం ఆయన పార్టీ కార్యాలయం లో మర్యాదపూర్వకం గా కలిశారు. పాతపట్నం టిక్కెట్ ప్రకటించిన తర్వాత మద్దత్తు పై కొనసాగుతున్న ఉత్కంఠ పై కొత్తూరు దేశం నేతలు మధ్య నెలకొన్న సంధిగ్దత వారు కూన రవితో కలిశారు. పార్టీ నిర్ణయాలకు కట్టుబడి దేశం అభ్యర్థి మామిడి గోవిందరావుకు మద్దత్తు ఇవ్వాలని నిర్ణయించామని కొత్తూరు నేతలు రవికి తెలియజేశారు. చిన్న పెద్ద అనే తేడా లేకుండా పార్టీ నిర్ణయాలకు కట్టుబడి పనిచేయాలని, పార్టీ నిర్ణయమే శిరోధార్యామని కూన రవి వారితో అన్నాట్లు కొత్తూరునేతలు తెలిపారు. టిక్కెట్ మార్పు తన ప్రమేయం లేదని పార్టీ అధినేత చంద్రబాబు నిర్ణయం తప్ప ఎవరి జోక్యం లేదని కూనరవికుమార్ కొత్తూరు నేతలు వద్ద తెలియజేసినట్లు సమాచారం. ప్రతీ వ్యక్తి పార్టీ నిర్ణయానికి కట్టుబడి పనిచేయాలని, వారికి తెలిపారు. కూనరవి ని కలసిన వారిలో న్యాయవాది ఒలు రౌతు సుధాకరరావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గెడ్డవలస కమలాకర రావు, మాజీ సర్పంచ్ ఆగతముడి మాధవరావు, వాన సర్వేశ్వరరావు, మాజీ యంపిటిసి బూరాడ నీలం నాయుడు, పెద్దిన అమర్నాద్, మాతల గాంధీ, దారపు శ్రీనివాసరావు, ఆనందరావు, గండికోట కరెన్న, ముగితి కృష్ణారావు, తదితరులు ఉన్నారు.

# వైసీపీ నుండి టిడిపిలోకి వలసలు



**నరసన్నపేట, మార్చి 27, మేజర్‌న్యూస్:** నరసన్నపేట నియోజకవర్గ జలుమూరు మండలం, నాగరికటకం వైసీపీ నాయకులు రావాడ జగన్మోహన్ పంచిరెడ్డి మురళి మోహన్ కుంచాలకోటేశ్వరరావు, బలగ పాపారావు, కుంచాల తిరుపతి. గోవింద రావు, సతివాడ ధర్మారావు, చంద్రరావు, రాంబాబు, 50 కుటుంబాలు వైసీపీ పార్టీని వీడి టీడీపీ పార్టీలో చేరడం జరిగిందని నరసన్నపేట నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి బగ్గు రమణమూర్తి తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ పట్ల ఆకర్షితులై పార్టీలో చేరిన వారిని పార్టీ కండువా వేశి ఆహ్వాణించిన ఉమ్మడి కూటమి అభ్యర్థి బగ్గు రమణమూర్తి. ఈ కార్యక్రమంలో జలుమూరు మండల నాయకులు పాల్గొన్నారు.

# జాతీయ బీజెపినేత ప్రేమసాగర్ పటేల్‌తో సిరిపురం



**కొత్తూరు, మార్చి 27, మేజర్‌న్యూస్:** బీజెపి జాతీయ నాయకుడు ప్రేమసాగర్ పటేల్ తో పారిశ్రామిక వేత్త ఇటీవల బీజేపీ లో చేరిన సిరిపురం తేజేశ్వరరావు ఢిల్లీ లో భేటీ అయ్యారు. ఆయన ఉత్తరప్రదేశ్ లోని సిస్వా నియోజకవర్గం నుండి ప్రేమసాగర్ పటేల్ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. సిరిపురం బిజెపిలో చేరిన తర్వాత రెండు రోజుల క్రితం ఢిల్లీ లో మాకాం వేసి ఢిల్లీ పెద్దలను కలుస్తున్నారు. ఇందులో భాగంగా ప్రేమ్ సాగర్ పటేల్ ఇంటికి వెళ్లి ఆయన్ను మర్యాద పూర్వకంగా కలసి ఆయన ఇంటివద్ద సిరిపురం ఆతిద్యం తీసుకొన్నారు. పాతపట్నం నియోజకవర్గం బీజేపీ బలోపేతానికి కృషిచేస్తానని, అందుకు జాతీయల నాయకత్వం నుండి తగిన సహాయ సహకారాలు అందించాలని సిరిపురం ఆయన్ని కోరారు. తేజేశ్వరరావు లాంటి విద్యావంతులు, వ్యక్తిత్వం ఉన్న నాయకులు బీజేపీ పట్ల ఆకర్షితులు కావడం శుభపరిణామని ప్రేమసాగర్ పటేల్ అన్నారు. ఈ విషయం సిరిపురం మీడియా కు ఢిల్లీ నుంచి తెలియ జేశారు.

# తెలుగుదేశం పార్టీ ఉమ్మడి అభ్యర్థి బేబినాయనకు పూల మాలతో స్వాగతం

**బొబ్బిలి, మార్చి 27, మేజర్‌న్యూస్:** బొబ్బిలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఉమ్మడి అభ్యర్థి ఆర్ వి ఎస్ కె కె రంగారావు (బేబినాయన)కు వార్డు ప్రజలు పూల మాలతో ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఈ మేరకు బుధవారం బేబీ నాయనా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. అనంతరం పట్టణ ప్రజలు, వృద్ధులు, యువత నుంచి బేబీ నాయనా కు అపూర్వ స్వాగతం లభించింది. అడుగు అడుగునా బేబీ నాయనా కు మహిళలు నుదుట కుంకుమ తిలకం దిద్ది, హారతులిచ్చి పూల మాలతో స్వాగతం పలికారు. అనంతరం బేబినాయన మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ, బిజెపి, జనసేన కూటమి ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజలు పడుతున్న ఇబ్బందులు ను పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు.అనంతరం పలువురు బేబీ నాయనా కు తమ మద్దతును ప్రకటించారు.ఈ కార్యక్రమంలో పార్టీ



అధ్యక్షుడు శరత్ కౌన్సిలర్‌లు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నియమావళి పైన డి.ఎస్.పి.అవగాహన సదస్సు



**తెర్లాం, మార్చి 27, మేజర్‌న్యూస్:** సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు ఎన్నికల నియమావళి పాటించి శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతీ ఒక్కరూ సహకరించాలని బొబ్బిలి డి.ఎస్.పి. శ్రీనివాస రావు పిలుపు నిచ్చారు. బుధవారం నంద బలగ గ్రామములో ఎన్నికల నియమావళి పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే నెలల్లో జరుగు సార్వత్రిక ఎన్నికలు ముగిసేవరకు ఎలాంటి తగాదాలకు పార్టీ ప్రలోభాలు తలొగ్గి సమస్యలు సృష్టించ కుండా శాంతి భద్రతల కోసం జన జీవనం సాగించా లని కోరారు. మీ ఓటు స్వేచ్ఛగా నిర్భయంగా వేసేందుకు రంగం సిద్ధం చేస్తున్నామన్నారు. అందుకు ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు సీఆర్పీఎఫ్ పోలీసులు బలగాలను కూడా మోహరించామన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన తో పాటు బొబ్బిలి రూరల్ సి. ఐ. తిరుమల రావు ఎస్. ఐ. ఆర్ రమేష్ పోలీసు అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం నియోజకవర్గ బేబీ నాయనాకు మద్దతు తెలిపిన బొబ్బిలి కలాసీలు

**బొబ్బిలి, మార్చి 27, మేజర్‌న్యూస్:** బొబ్బిలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఉమ్మడి అభ్యర్థి బేబినాయన కు బుధవారం పట్టణ కలాసీలు మద్దతు తెలియజేసారు.ఈ మేరకు బొబ్బిలి పట్టణ కళాసీ సంఘం యూనియన్ అధ్యక్షులు మరియు ఆ సంఘంలో ఉన్న 13 జట్లు సభ్యులు అందరూ కలిసి సంఘం పెద్దలయినటువంటి పైల.రామకృష్ణ ,పిరిడి.అప్పారావు, ఎరబాల అప్పారావు ఆద్వర్యంలో సుమారుగా 250 మంది కళాసీలు బొబ్బిలి కోటలోకి వచ్చి రాబోయే సార్వత్రిక ఎన్నికలలో బేబినాయన కి మద్దతుగా ఉంటామని తెలిపారు. ఈ సందర్భంగా బేబీ నాయనా మాట్లాడుతూ వారికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలుపుతూ కలాసీలు కు పూల మాలతో వేసి సత్కరించారు. ఈ యొక్క బొబ్బిలి పట్టణ సంఘం కళాసి సభ్యులందరికీ బేబినాయన వారి



యొక్క అభిమానానికి కృతజ్ఞతలు తెలుపుతూ,వారికి ఎల్లవేళలా అండగా ఉంటూ వారి కష్టసుఖాలలో పాలుపంచుకుంటానని తెలపడం జరిగింది.

# పెరు మాలిలో దేశం పార్టీ వీడి వైసిపిలో చేరికలు



**తెర్లాం, మార్చి 27, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని పెరు మాలి గ్రామంలో దేశం పార్టీ నుంచి 15 కుటుంబాలు వైసిపి తీర్థం పుచ్చు కున్నారు. బొబ్బిలి ఎమ్మెల్యే ఎస్ వి చిన అప్పల నాయుడు వారిని వైసిపి కండువా వేసి పార్టీలో కి ఆహ్వానించారు. ఈ చేరికలో మాజీ సర్పంచ్ వెల గాడ కృష్ణ ముదునూరి సత్య నారాయణ కుప్ప శ్రీనివాస రావు వెలగాడ శివ లతో పాటు మరి కొంతమంది దేశం పార్టీ వీడి వైసిపి లో కి చేరారు. ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో కి చేరినట్టు వారు ప్రకటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎస్ వి చిన అప్పల నాయుడు మాట్లాడుతూ వచ్చే నెల లో జరుగు నున్న సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి ఘన విజయం సాధించ దానికి మీరంతా సైనికుల్లా పనిచేసి విజయం సాధించాలని ఆకాంక్షించారు. ముఖ్యంగా బొబ్బిలి నియోజకవర్గం వైసిపి విజయం సాధించేందుకు రంగం సిద్ధం చేసుకోవాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయన తో పాటు జెడ్ పి టి సి ప్రతినిధి జి రామారావు ఎ. ఎం.సి.చైర్మన్ బో మ్మీ శ్రీని వాస రావు వైస్ ఎం.పి.పి ప్రతినిధి పి. అప్పల రాజు మాజీ సర్పంచ్ కొరగంజి వెంకట అప్పారావు ముదునూరి బుజ్జి రాజు పలువురు వైసిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఎచ్చెర్ల అసెంబ్లీ స్థానంపై ఎట్టకేలకు వీడిన చిక్కుముడి

**- పొత్తుల్లో భాగంగా బిజెపికి దక్కిన ఎచ్చెర్ల టికెట్**
**- నడుకుడదిటి ఈశ్వరరావు (ఎన్ఈఆర్) పేరు ఖరారు**



**రణస్థలం, మార్చి 27, మేజర్‌న్యూస్:** ఎచ్చెర్ల అసెంబ్లీ నియోజకవర్గం స్థానంపై ఇంతవరకు ఉత్కంఠ భరితమైన వాతావరణం నడిచింది. ఎట్టకేలకు టిడిపి జనసేన బిజెపి పొత్తులో భాగంగా ఎచ్చెర్ అసెంబ్లీ సీటు బిజెపికి కేటాయిస్తూ విజయనగరం బిజెపి పార్టీ అధ్యక్షులు నడుకుదుటి ఈశ్వరరావు( ఎన్ఈఆర్) పేరు ఖరారు చేశారు. రణస్థలం మండలం బొంటుపల్లి పంచా యతీ నడుకుదుటి పాలెం కు చెందినటువంటి ఈశ్వరరావు (ఎన్.ఇ.ఆర్ ) అప్పలకొండ మహాలక్ష్మి దంపతులకు 1970 వ సంవత్సరంలో జన్మించారు. ఈయన పోస్ట్ గ్రాడ్యుయేషన్ చదువుకున్నారు. గ్రామానికి పూర్తిగా విచ్చేసి పంచాయతీ పరిధిలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు..ఇదే సమయ ములో ఎన్ఈఆర్ ని టీడీపీ పార్టీ వారు ఆహ్వానించడం 2014 లో ఎమ్మెల్యే గా కళావెంకటరావు విజయములో ముఖ్య పాత్ర వహించడం జరిగింది.. ఆ తరువాత ఆంధ్రప్రదేశ్ హౌసింగ్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ గా నియమింప బడ్డారు... అప్పటి నుండి మండల.. జిల్లా.. రాష్ట్ర స్థాయి నాయకునిగా గుర్తింపబడి మారిన రాజకీయ సమీకారణాల వలన 2019 లో బీజేపీ లో చేరి బంటు పల్లి లో తన సతీమణి రజనమ్మ ను , తిరుపతిపాలెం లో ఆకుల రవి కుమార్ అనే తన అనుచరణ్ణి సర్పంచ్ గా గెలిపించుకున్నారు. ఎన్ ఈ ఆర్ బిజెపి పార్టీని తక్కువ సమయములోనే ప్రజల్లోకి తీసుకువెళ్ళడముతో అధిష్టానం ఆయన సేవలను గుర్తించి ఎచ్చెర్ల అసెంబ్లీ కన్వీనర్ గా.. విజయ నగరం పార్లమెంట్ అధ్యక్షులు గా నియమించడం జరిగింది.. ముఖ్యంగా గ్రామీణ ప్రాంత విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు విదేశీ ప్ర మాణాలతో కోట్లాది రూపాయలు వెచ్చించి ఎన్ ఏ ఆర్ స్కూల్ ఆఫ్ ఎక్సెలెన్స్ ను తన స్వగ్రాములోనే ఏర్పాటుచేసారు.. ప్రస్తుతం ఎన్డీఏలో టీడీపీ జనసేన కూటమిగా చేరడం ఎన్నికల్లో పొత్తుల నేపథ్యములో ఎచ్చెర్ల అసెంబ్లీ సీట్ ను ఎన్ఈఆర్ కి కేటాయించడం జరిగింది. తనను నమ్మి టికెట్ కేటాయించిన పార్టీ అధిష్టానానికి. టీడీపీ, జనసేన పార్టీ నాయకత్వానికి ఎచ్చెర్ల అసెంబ్లీ నియోజకవర్గ ప్రజలకు అభిమానులకు కృతజ్ఞతలు తెలుపుతూ రానున్న ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. నియోజకవర్గం లో అందరికీ అందుబాటు లో ఉంటానని అభివృద్ధి చేసే అవకాశం కల్పించాలని కోరారు.

# వికలాంగుల క్రీడా కారులకు ఆర్థిక సహాయం అందచేసిన సిరిసహస్ర



**విజయనగరం టౌన్, మార్చి 27, మేజర్‌న్యూస్:** మార్చి 29, 30 తేదీల లో జైపూర్ (రాజస్థాన్) లో విభిన్న ప్రతిభావంతులకు 12వ పార వాలీబాల్ జాతీయస్థాయి పోటీలు నిర్వహించడం జరుగుతుంది. ఈ పారా వాలీబాల్ పోటీలలో పాల్గొనడం కోసం మన విజయనగరం జిల్లా నుండి విభిన్న ప్రతి భావంతులు అయిన యనమల రామయమ్మ, మీసాల ఆదిలక్ష్మి, చుక్క కన్న తల్లి, పట్నాల రాధా, మురళి, శ్రీను వెళుచున్నారు. వీరికి రవాణా భత్యము ఇతర ఖర్చుల నిమిత్తం చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరి సహస్ర (సిరమ్మ) రూ.. 15000/- ఆర్థిక సహాయం చేస్తూ, విజయనగరం జిల్లా నుంచి ఈ పోటీలలో పాల్గొనడం నాకు ఎంతో ఆనందంగా వుందని, పాల్గొంటున్న క్రీడాకారులకు అభినందనలు తెలియజేసారు.

# పైలట్ ప్రాజెక్ట్ ను సద్వినియోగం చేసుకోవాలి

## రైతు సాధికార సంస్థ సీనియర్ ట్లైంట్ డిపారినాయుడు

**గరుగుబిల్లి, మార్చి 27, మేజర్‌న్యూస్:** తోటపల్లి జట్టు సంస్థ ప్రాంగణంలో జట్టు వ్యవస్థాపక అధ్యక్షులు, ముఖ్య సలహాదారు డాక్టర్ డి పారినాయుడు అద్యక్ష తన గుమ్మలక్ష్మి పురం మండలానికి చెందిన గొరడ, రాయగడజమ్ము, పెంగవ, వల్లాడ గ్రామాల నుంచి జీవ ప్రాజెక్టు చెందిన రైతులకు మరియు సి ఆర్ పి లకు రెండురోజులు పాటు శిక్షణా కార్యక్రమం రబీ పంటలు - వైవిధ్యత, వివిధ నేలల్లో వివిధ రకాల పంటల ప్రయోగాత్మక సాగు మరియు ప్రకృతి వ్యవసాయ విధానాలుపై నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమ ముగింపు సమావేశంలో మాట్లాడుతూ నాబార్డు ఆర్థిక సహకారంతో, జట్టు సంస్థ పర్యవేక్షణ లో 40 మంది రైతులు ప్రత్యక్షంగా, మరో 60మంది రైతులుతో పరోక్షంగా జీవ పైలట్ ప్రాజెక్ట్ అమలు చేస్తున్నామని, నేలను నిరంతరం పంటలతో కప్పి ఉంచటం ద్వారా నేలకు పోషకా లను సంపూర్ణంగా అందిం చవచ్చని తెలిపారు. ప్రతి ఒక్కరూ తను పండించిన పంటలను విలువ హెచ్చింపు



కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు,ఆనంతరం "జీవ" నిరంతర ఆహారం, ఆరోగ్యం, ఆదాయం, విజయగాద పోస్టర్ ను విడుదల చేశారు. ఈకా ర్యక్రమంలో జట్టుట్రస్ట్ ఎగ్జిక్యూ టివ్ డైరెక్టర్ ఎస్ ప్రహరాజ్, కో డైరెక్టర్ మార్కొండ నూకం నాయుడు, జీవ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ జి ప్రభు, గొళ్ళు మురళీమోహన్, రైతులు తాడంగి బంగార్రాజు, కిల్లక జానకి, తాడూగి అమరావతి తదితరులు పాల్గొన్నారు.